సత్యమేవ జయతే

# సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+16 వెల: ₹ 5.00

సంపుటి: 12
సంచిక: 191

మంగళవారం 1-10-2019

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL




'సంక్షేమ పథకాల అమలే సర్కారు పనితీరుకు కొలమానం'



## సై సైరా... భయ్యా!

సైరా నరసింహారెడ్డి సినిమా రేపు ప్రపంచ వ్యాప్తంగా విడుదలవుతున్న సందర్భంగా మెగాస్టార్‌తో సాక్షి ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూ

- ఫ్యామిలీలో

## దాగుడుమూతలుండవ్!



"ఇకపై దాగుడుమూతల ఆటలు ఉండబోవు. భారత్ తలుచుకుంటే సైన్యం, వైమానిక దళం ఏదైనా కావచ్చు లేదా ఈ రెండింటికీ సరిహద్దులు దాటి వెళ్లి దాడి చేసే సామర్థ్యముంది. దీన్ని 2016లో సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా చూపించాం

– పాకిస్తాన్‌ను ఉద్దేశించి ఆర్మీ చీఫ్ బిపిన్ రావత్

5 లో

## ప్రపంచం చూస్తోంది



"ప్రపంచమంతా వినూత్న అవకాశాల దేశంగా భారత్ వైపు చూస్తున్న తరుణంలో మీరు ఈ కాలేజీ నుంచి డిగ్రీతో వెళ్తున్నారు. మీ ముందు ఎన్నో అవకాశాలున్నాయి. వాటిని ఉపయోగించుకోండి. కానీ ఎక్కడున్నా మాతృదేశ అవసరాలను గమనించండి.

– ఐఐటీ మద్రాస్ స్నాతకోత్సవంలో ప్రధాని మోదీ

# ఉద్యోగులకు దసరా కానుక?



## నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన కేబినెట్ కీలక సమావేశం

### పీఆర్సీ, రిటైర్మెంట్ వయసు పెంపుపై నిర్ణయం?

- కొత్త రెవెన్యూ చట్టం, ఎక్సైజ్ పాలసీ ఆమోదించే చాన్స్
- ఆర్టీసీ సమ్మె యోచన విరమణకు చర్యలు.. కార్మికుల సంక్షేమ కార్యక్రమాలపై నిర్ణయం!
- శ్రీశైలానికి గోదారి జలాల తరలింపు ప్రతిపాదనలపై చర్చకు అవకాశం

సాక్షి, హైదరాబాద్

ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం మంగళవారం సాయంత్రం 4 గంటలకు ప్రగతి భవన్‌లో సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకోనుంది. రానున్న దసరా పండుగ కానుకగా పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తీపి కబురు వినిపించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కేబినెట్ సమావేశం తలపెట్టినట్లు చర్చ జరుగుతోంది.

**పీఆర్సీ కోసం నిరీక్షణ...**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు దీర్ఘకాలికంగా ఎదురు చూస్తున్న కొత్త పీఆర్సీ అమలు, ఉద్యోగ విరమణ వయోపరిమితి పెంపు వంటి అంశాలపై మంత్రివర్గ సమావేశంలో ప్రధానంగా చర్చించి కీలక ప్రకటన చేసే అవకాశాలున్నాయి. పీఆర్సీ అమలులో జరుగుతున్న జాప్యం కారణంగా ఉద్యోగ సంఘాలు చాలాకాలంగా అసంతృప్తి తెలియజేస్తూ వస్తున్నాయి. పీఆర్సీ విషయంలో ఇంకా ఆలస్యం చేయవద్దనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చినట్లు తెలుస్తోంది. ఉద్యోగులకు కొత్త పీఆర్సీ అమలుచేయాలా? ఎంత శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ ప్రకటించాలి? అనే అంశంపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకోవచ్చని చర్చ జరుగుతోంది. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం

మిగతా 2వ పేజీలో ▶

## దైవదర్శనానంతరం మృత్యుకౌగిలికి..

### ప్రైవేటు బస్సు బోల్తా 21 మంది దుర్మరణం

- గుజరాత్‌లో ఘోర రోడ్డు ప్రమాదం
- 53 మందికి గాయాలు, 35 మంది పరిస్థితి విషమం

5 లో



## హుజూర్‌నగర్ అభివృద్ధి మా హయాంలోనే

### సీఎం కేసీఆర్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు: టీపీసీసీ చీఫ్ ఉత్తమ్

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే హుజూర్‌నగర్‌లో అభివృద్ధి జరిగిందని టీపీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పబ్లిక్ క్లబ్‌లో నిర్వహించిన కాంగ్రెస్ సభలో ఆయన ప్రసంగించారు. హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన తాను రూ. 2వేల కోట్లతో అభివృద్ధి పనులు చేయించానని చెప్పారు.

- వివరాలు 4లో

## క్లినికల్ ట్రయల్స్‌పై నూతన విధానం

- నిలోఫర్ సంఘటన నేపథ్యంలో సర్కార్ కసరత్తు
- కేంద్ర చట్టానికి మరింత పదును పెట్టేలా తేవాలని యోచన
- రాష్ట్రవ్యాప్తంగా ఔషధ ప్రయోగాలపై నిఘా..
- 'నిలోఫర్ క్లినికల్ ట్రయల్స్'పై కమిటీ సుదీర్ఘ విచారణ
- నిబంధనలకు విరుద్ధంగా జరిగినట్లు ప్రాథమిక అంచనా!

- వివరాలు 2లో




సాక్షి సెలబ్రేషన్ ఆఫర్
చదవండి ... గెలవండి

52
కూపన్



NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | సూచించిన నేటి గుడ్డు & చికెన్ హైదరాబాద్ జోన్ ధరలు

| గుడ్డ రిటైల్ ధర | | | | |
|---|---|---|---|---|
| ₹ 54 డజన్ | ఫారం దగ్గర లైవ్ బర్డ్ | 79 కిలో | డ్రెస్డ్ స్కిన్‌తో | 146 కిలో |
| | రిటైల్ లైవ్ బర్డ్ | 101 కిలో | స్కిన్‌లెస్ | 167 కిలో |

Conditions Apply

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది


### ఇదండీ సంగతి



అదేం లేదు! ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ ఎలాగుందో తెలంగాణలో కూడా అలాగే ఉంది!!

# మహాకూటమి ముక్కలైంది..!

## పురుడు పోసుకున్న ఏడాదిలోపే కుదేలు

- అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేసిన కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ, టీజేఎస్
- హుజూర్‌నగర్ ఉప ఎన్నికలో తలోదారి
- కాంగ్రెస్‌కు ప్రత్యర్థిగా బరిలో టీడీపీ.... కూటమి నుంచి జారుకుంటున్న సీపీఐ
- టీజేఎస్ మౌనం... ఒంటరైన కాంగ్రెస్



సాక్షి, హైదరాబాద్: మహాకూటమి ముచ్చట ముక్కలైంది. అప్పుడు ఢీ అంటే ఢీ అని, ఇప్పుడు ఢీలా పడిపోయింది. ఏలికలు అవుదామనుకొని చీలికలు, పేలికలయ్యాయి. ఉపఎన్నిక దెబ్బకు విచ్ఛిన్నమైంది. కాంగ్రెస్ పెద్దన్న పాత్రలో సీపీఐ, టీజేఎస్, టీడీపీ, తెలంగాణ ఇంటి పార్టీల కలయికగా పురుడుపోసుకుని ఏడాది గడవకముందే బతికి బట్టకట్టలేకపోయింది. ఈ నెల 21న జరగనున్న హుజూర్‌నగర్ అసెంబ్లీ స్థానానికి జరిగే ఉప ఎన్నికలో 'ఎవరికి వారే యమునా తీరే'అనే రీతిలో వ్యవహరించబోతున్నాయి. అధికార టీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా రాజకీయ శక్తులను ఏకం చేయాలనే ఎజెండాతో రూపొందించిన ఈ కూటమి ప్రస్థానం హుజూర్‌నగర్ ఉపఎన్నికల వేళ ప్రశ్నార్థకంగా మిగిలింది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాలను కొత్త మలుపు తిప్పిందనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

**తలోదారిన..**

గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో సహకరించుకున్న కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ, ఇంటి పార్టీలు తలోదారి పట్టాయి. కాంగ్రెస్, టీడీపీలు తమ

మిగతా 2వ పేజీలో ▶






epaper.sakshi.com



# రాజ్‌భవన్‌లో ఘనంగా బతుకమ్మ

బతుకమ్మ సంబురాలను రాజభవన్ ప్రాంగణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. రంగు రంగుల పూలతో బతుకమ్మలను తీర్చిదిద్దిన మహిళలు పాటలు పాడుతూ ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తెలుగులో మహిళలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు బంగారం, దుస్తులతోపాటు పూలను బాగా ఇష్టపడతారని, శరత్ రుతువు ఆగమనాన్ని తెలియజేసే చక్కని పూల పండుగ బతుకమ్మ పండుగ అని ఆమె అభివర్ణించారు. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. కలవారి కోడలు ఉయ్యాలో.. కలికి కామాక్షి ఉయ్యాలో'అని రాగతాళ యుక్తంగా తెలుగులో చక్కగా ఆమె ఆలపించారు. కార్యక్రమంలో పలువురు సాహితీ అభిమానులు, రచయిత్రులు ఐనంపూడి శ్రీలక్ష్మి, ఆవుల మంజులత, దీపికారెడ్డి, ఆమె శిష్య బృందం, 200 మంది మహిళలు పాల్గొన్నారు. రాజ్‌భవన్ ప్రాంగణంలో అక్టోబరు 5 వరకు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి ఓ గంటపాటు బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తున్నట్లు గవర్నర్ కార్యదర్శి సురేంద్ర మోహన్ తెలిపారు. ముఖ్యంగా అక్టోబరు 1న మహిళా జర్నలిస్టులు, న్యాయవాదులు, అక్టోబరు 4న విద్యార్థులు పాల్గొంటున్నారని చెప్పారు. అక్టోబరు 5న రాజ్‌భవన్ మహిళా ఉద్యోగినులు, రాజభవన్ పరివారం పాల్గొంటారని వెల్లడించారు.

– సాక్షి, హైదరాబాద్

## నిరుద్యోగుల్లో నైపుణ్యాల పెంపునకు చర్యలు: మల్లారెడ్డి

**సాక్షి, న్యూఢిల్లీ:** నిరుద్యోగుల్లో నైపుణ్యాల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి మల్లారెడ్డి తెలిపారు. సోమవారం ఢిల్లీలో కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే అధ్యక్షతన జరిగిన సమావేశంలో మల్లారెడ్డి పాల్గొన్నారు. ఎంబీబీఎస్ పూర్తికాగానే మెడికల్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ ఇచ్చినట్టే అన్ని రాష్ట్రాల్లో నిరుద్యోగులకు అప్రెంటిస్‌షిప్ ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. వచ్చే 15 రోజుల్లో దేశవ్యాప్తంగా 'అప్రెంటిస్‌షిప్ పక్వాడా' పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. తెలంగాణలో ఐటీఐ పూర్తి చేసిన 9 వేల మందికి అప్రెంటిస్‌షిప్ ఇచ్చేందుకు కేంద్రంతో రాష్ట్రం ఒప్పందం కుదుర్చు కుంది.

## 'ఓవరాల్ బెస్ట్ డిస్ట్రిక్ట్' పెద్దపల్లి

**సాక్షి, హైదరాబాద్:** స్వచ్ఛ సర్వేక్షణ్ జాతీయ స్థాయిలో పెద్దపల్లి జిల్లా 'ఓవరాల్ బెస్ట్ డిస్ట్రిక్ట్'గా నిలిచింది. కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ పరిధిలోని తాగునీరు–పారిశుధ్య విభాగం, తాగునీరు–పారిశుధ్య శాఖ నిర్వహించిన సర్వే లో అత్యధిక స్కోర్‌ను సాధించిన పెద్దపల్లి ఈ అవార్డును గెలుచుకుంది. అక్టోబర్ 2న అహ్మదాబాద్‌లో నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్ దివస్ కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొంటారు. దేశం బహిరంగ విసర్జన రహితంగా మారిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవార్డును స్వీకరించాల్సిందిగా కేంద్ర తాగు నీరు, పారిశుధ్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ బోరా ఆహ్వానం పంపించారు.

# శ్రీవారికి పట్టువస్త్రాలను సమర్పించిన వైఎస్ జగన్





తులాభారం మొక్కు సమర్పణ

**తిరుమల:** తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ప్రభుత్వం తరఫున ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీవారికి సంప్రదాయబద్ధంగా పట్టువస్త్రాలను సమర్పించారు. ప్రతిఏటా బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా సోమవారం సా.6.32గంటలకు తిరుమల పద్మావతి అతిథి గృహానికి ముఖ్యమంత్రి చేరుకున్నారు. అనంతరం బేడీ ఆంజనేయస్వామి వారిని వైఎస్ జగన్ దర్శించుకున్నారు. ఇక్కడ ఆలయ అర్చకులు ముఖ్యమంత్రికి స్వామివారి వస్త్రాన్ని తలపాగా కట్టారు. తన వెంట తీసుకొచ్చిన పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని రాత్రి 7.11 గంటలకు మంగళ వాయిద్యాల నడుమ బయలుదేరి శ్రీవారి ఆలయ మహాద్వారం వద్దకు 7.21గంటలకు చేరుకున్నారు. ధ్వజస్తంభానికి మొక్కుకున్న అనంతరం స్వామి వారి సన్నిధికి చేరుకుని ఆలయ అర్చకులకు పట్టువస్త్రాలను అందించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలోని వకుళామాత, ఆనంద నిలయంపై ఉన్న విమాన వేంకటేశ్వరస్వామి, భాష్యకారుల సన్నిధి, యోగనరసింహ స్వామివార్లను దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు ముఖ్యమంత్రికి శ్రీవారి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటాన్ని బహూకరించి ఆశీర్వచనాలు పలికారు. అక్కడే బియ్యంతో తులాభారం మొక్కు సమర్పించారు. ఆ తర్వాత వాహన మండపానికి చేరుకుని పెద్దశేష వాహనంపై కొలువుదీరిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీమలయప్పస్వామి వారిని దర్శించుకుని తిరుగు ప్రయాణమయ్యారు.

## క్లుప్తంగా...

### పాఠశాల విద్యా ప్రమాణాలకు నీతి ఆయోగ్ ర్యాంకులు

**ఏపీకి 4, తెలంగాణకు 14వ స్థానం..**

**సాక్షి, న్యూఢిల్లీ:** పాఠశాల విద్యా ప్రమాణాల విషయంలో దేశవ్యాప్తంగా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు అనుసరిస్తున్న విధానాలకు నీతి ఆయోగ్ ర్యాంకులు ఇచ్చింది. పెద్ద రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను విభజించి 2016–17 గణాంకాల ప్రకారం ర్యాంకులు ప్రకటించింది. 30 అంశాలను ప్రాతిపదికగా తీసుకొని విడుదల చేసిన ర్యాంకుల జాబితాలో కేరళ తొలి స్థానం దక్కించుకోగా రాజస్తాన్ రెండు, కర్ణాటక మూడు, ఏపీ 4వ స్థానంలో నిలిచాయి. తెలంగాణ 14వ స్థానంలో నిలిచింది. పాఠశాల విద్యా ప్రమాణాల్లో రాష్ట్రాల బలాలు, బలహీనతలు తెలపడం, లోటుపాట్లు సరిదిద్దుకొనేలా రాష్ట్రాలు నిర్ణయాలు తీసుకోవాలన్న ఉద్దేశంతో నివేదిక విడుదల చేసినట్టు తెలిపింది.

### విలీనం చేసే వరకు సమ్మె

**ఆర్టీసీ జేఏసీ కన్వీనర్ అశ్వద్ధామరెడ్డి**

**కవాడిగూడ:** ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేసే వరకు టీఎస్‌ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె కొనసాగుతుందని జేఏసీ కన్వీనర్ అశ్వాద్ధామరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో సంస్థ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. అనంతరం అశ్వద్ధామరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం వల్లే ఆర్టీసీ నష్టాల్లోకి వచ్చిందని తెలిపారు. బస్ రాయితీల రూపంలో ఆర్టీసీకి ప్రభుత్వం రూ.కోట్లల్లో బకాయి పడిందని, తక్షణమే వాటిని చెల్లించాలని డిమాండ్ చేశారు. వేతన సవరణ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 5 నుంచి జరిగే ఆర్టీసీ సమ్మెకు ప్రతి కార్మికుడు మానసికంగా సిద్ధం కావాలని పేర్కొన్నారు. యూనియన్లకు అతీతంగా హక్కుల కోసం కార్మికులు ఏకం కావాలన్నారు. న్యాయమైన డిమాండ్ల సాధనకు సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు, యూనియన్లు మద్దతు తెలిపాలని కోరారు.

### జేఈఈ మెయిన్ దరఖాస్తు గడువు పెంపు

**10 వరకు అవకాశమిచ్చిన ఎన్టీఏ**

**సాక్షి, హైదరాబాద్:** జేఈఈ మెయిన్ దరఖాస్తుల గడువును నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) పొడిగించింది. గత నెల 3వ తేదీన ప్రారంభమైన దరఖాస్తుల గడువు సోమవారంతో (30వ తేదీ) ముగిసిన నేపథ్యంలో అక్టోబర్ 10వ తేదీ రాత్రి 11:50 గంటల వరకు పొడిగిస్తున్నట్లు ఎన్టీఏ డైరెక్టర్ వెల్లడించారు. దరఖాస్తు ఫీజు చెల్లింపులో సమస్యలు ఉంటే 0120–6895200లో సంప్రదించాలన్నారు.

**తాజా షెడ్యూలు..**

**దరఖాస్తు గడువు:** 10–10–2019

**ఫీజు చెల్లింపు:** 11–10–2019

**దరఖాస్తుల వివరాల్లో పొరపాట్ల సవరణ:** 14–10–2019 నుంచి 20–10–2019.

### విద్యాశాఖలో ఏడుగురు అధికారులకు పదోన్నతులు

**సాక్షి, హైదరాబాద్:** విద్యాశాఖలో ఏడుగురు అసిస్టెంట్ డైరెక్టర్లు, డిప్యూటీ డీఈవోలు, లెక్చరర్లకు ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. ఖాళీగా ఉన్న డిప్యూటీ డైరెక్టర్, డీఈవో స్థానాల్లో పోస్టింగ్‌లు ఇచ్చింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ బి.జనార్దన్‌రెడ్డి సోమవారం జీవో జారీ చేశారు. ఎన్వీ దుర్గాప్రసాద్‌ను కరీంనగర్ డీఈవోగా, ఎస్. వెంకటేశ్వర్లును మంచిర్యాల డీఈవోగా, బి.సువర్ణలతను టీచర్ ఎలిజిబిలిటీ టెస్టు డిప్యూటీ డైరెక్టర్‌గా నియమించారు. జగన్నాథ్‌ను భద్రాద్రి కొత్తగూడెం డీఈవోగా, పి.రేవతి రెడ్డిని వరంగల్ అర్బన్ డీఈవోగా, ఆర్.రోహిణిని కమిషనర్ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్‌గా, భద్రాద్రి కొత్తగూడెం డీఈవో డి.వాసంతిని వరంగల్ రూరల్ డీఈవోగా నియమించారు.

# క్లినికల్ ట్రయల్స్‌పై నూతన విధానం

- నిలోఫర్ సంఘటన నేపథ్యంలో సర్కార్ కసరత్తు
- 'నిలోఫర్ క్లినికల్ ట్రయల్స్'పై కమిటీ సుదీర్ఘ విచారణ

**సాక్షి, హైదరాబాద్:** ఔషధ ప్రయోగాలపై నూతన విధానాన్ని తేవాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. కేంద్రం ఈ ఏడాది తీసుకొచ్చిన క్లినికల్ ట్రయల్స్–2019 మార్గదర్శకాలకు అనుగుణంగా మరింత పకడ్బందీగా రాష్ట్రంలోనూ తీసుకురావాలని భావిస్తోంది. రెండేళ్ల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ఒక న్యాయమూర్తి నేతృత్వంలో క్లినికల్ ట్రయల్స్‌పై కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ నివేదిక కూడా ఇచ్చినట్లు సమాచారం. అయితే ఆ నివేదికను బయటకు తీసి కేంద్ర నూతన మార్గదర్శకాలకు అనుగుణంగా కొత్త విధానాన్ని తీసుకురావాలనేది సర్కారు ఆలోచన అని వైద్య విద్యా వర్గాలు తెలిపాయి. నీలోఫర్ ఆసుపత్రిలో పసిపిల్ల



లపై జరుగుతున్న క్లినికల్ ట్రయల్స్ వివాదాస్పదం కావడంతో సర్కారు నూతన విధానంపై దృష్టిసారించింది. ఇక నీలోఫర్ సంఘటనపై సీఎం కేసీఆర్ ఆరా తీసినట్లు తెలిసింది. ఉల్లంఘన జరిగితే ఉపేక్షించొద్దని వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులను సీఎం ఆదేశించినట్లు సమాచారం.

**విచారణ షురూ**

నీలోఫర్ క్లినికల్ ట్రయల్స్ వ్యవహారాన్ని తేల్చేందుకు నియమించిన త్రిసభ్య కమిటీ సోమవారం సుదీర్ఘ విచారణ జరిపింది. ప్రొఫెసర్ రాజారావు, ప్రొఫెసర్ విమలాథామస్, ప్రొఫెసర్ లక్ష్మీ కామేశ్వరి నేతృత్వంలోని కమిటీ 5 గంటల పాటు నీలోఫర్‌లో విచారించింది. సుమారు 260 మందిపై 5 రకాల ట్రయల్స్ నిర్వహించినట్టు కమిటీ తేల్చినట్లు సమాచారం. వీళ్లలో ర్యాండమ్‌గా కొందరితో కమిటీ సభ్యులు ఫోన్‌లో మాట్లాడి ట్రయల్స్ జరిగినట్టు తెలుసా లేదా అని ప్రశ్నించి సమాధానాలు రికార్డు చేశారు. సాయం త్రం వైద్య విద్యా సంచాలకులు రమేశ్‌రెడ్డికి కమిటీ ప్రాథమిక నివేదిక ఇచ్చినట్లు సమాచారం.

**నిబంధనలకు విరుద్ధంగానే..!**

విశ్వసనీయ సమాచారం ప్రకారం ఎథిక్స్ కమిటీ అనుమతులున్నా ట్రయల్స్ మాత్రం నిబంధనల ప్రకారం జరగలేదని ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిసింది. అధికారులపై కొన్ని ఫార్మా కంపెనీల ప్రతినిధులు ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం జరుగుతున్న ట్రయల్స్ వివరాలను అందజేయాలని రమేశ్‌రెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఎథికల్ కమిటీలను ఆదేశించారు.

# తెలంగాణలో క్షయ విజృంభణ

- కొత్తగా 7,495 కేసులు
- దేశంలోని కేసుల్లో రాష్ట్రానిది 14వ స్థానం
- 2019 క్షయ నివేదికను విడుదల చేసిన కేంద్రం

**సాక్షి, హైదరాబాద్:** రాష్ట్రంలో క్షయ వ్యాధి రోజురోజుకూ విజృంభిస్తోంది. గతంలో కొంతమేర తగ్గిందనుకున్న ఈ వ్యాధి మళ్లీ పంజా విసురుతోంది. దేశంలోనే ఇది ప్రబలంగా పెరుగుతుండటంపై ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. మందులకు లొంగకపోవడం, దీనిపై ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ కనబర్చకపోవడం తదితర కారణాలతో ఈ వ్యాధి మరింత విస్తరిస్తోందని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దేశంలో క్షయ వ్యాధిపై కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ 'ఇండియన్ టీబీ రిపోర్టు–2019'ను తాజాగా విడుదల చేసింది. దీని ప్రకారం తెలంగాణలో 2017లో 44,644 టీబీ కేసులను గుర్తిస్తే, 2018లో ఆ సంఖ్య ఏకంగా 52,139కి చేరింది. ఏడాది కాలంలోనే రాష్ట్రంలో ఏకంగా 7,495 కేసులు పెరిగాయి. దేశవ్యాప్తంగా 27 లక్షల టీబీ కేసులున్నట్లు నివేదిక తెలిపింది. కేసుల్లో మూడింట రెండొంతుల మంది పురుషులే ఉండటం గమనార్హం. అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో 4.2 లక్షల మంది క్షయ వ్యాధితో బాధపడుతున్నారు. దేశంలో ఆ రాష్ట్రం టీబీలో టాప్‌లో ఉండగా, తెలంగాణ 14వ స్థానంలో నిలిచింది. 2017తో పోలిస్తే 2018లో దేశంలో 16 శాతం కేసులు పెరిగాయని నివేదిక తెలిపింది.



## 106 మంది టీచర్లకు తొలగింపు నోటీసులు!

**సాక్షి, హైదరాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరు అవుతున్న 106 మంది టీచర్లను తొలగించేందుకు విద్యాశాఖ కసరత్తు ప్రారంభించింది. ముందుగా వారికి నోటీసులు జారీ చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం జిల్లాకు ఒక విచారణ అధికారిని నియమించనుంది. ఆ అధికారి నేతృత్వంలో ఆయా జిల్లాల్లో విధులకు గైర్హాజరు అయిన టీచర్లకు నోటీసులు జారీ చేయనుంది. ఒక వేళ వారు అందుబాటులో లేకపోతే, వారి ఇంటికి నోటీసులను అతికించాలని నిర్ణయించింది. ఇలా అన్ని జిల్లాల్లో విధులకు గైర్హాజరు అవుతున్న టీచర్లకు విధుల నుంచి తొలగింపు నోటీసులను త్వరలోనే ఇవ్వనుంది. ఆ నోటీసులపై వారి నుంచి సమాధానం తీసుకొని సదరు అధికారి విద్యాశాఖ కమిషనర్‌కు నివేదిక పంపిస్తారని, ఆ నివేదికపై తరువాత తుది నిర్ణయం తీసుకుంటామని ఓ ఉన్నతాధికారి వెల్లడించారు.

**30 నుంచి ఓపెన్ స్కూల్ పరీక్షలు..**

అక్టోబర్ 30 నుంచి ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పరీక్షలు నవంబర్ 11 వరకు నిర్వహిస్తామని పేర్కొంది.

# గనిపై 'రెయిన్ గన్'!

సాక్షి, హైదరాబాద్

- 1.8 లక్షల టన్నుల నుంచి 1.4 లక్షల టన్నులకు తగ్గిన బొగ్గు ఉత్పత్తి
- జూలై, ఆగస్టుతో పోల్చితే సెప్టెంబర్‌లో మరింత నష్టం
- ఏపీకి అదనపు బొగ్గు సరఫరాకు సింగరేణి చర్యలు

ఎడతెరిపి లేని వర్షాలకు సింగరేణి బొగ్గుగనుల్లో ఉత్పత్తి తగ్గిపోయింది. మొత్తం 45 గనుల నుంచి సగటున రోజుకు 1.80 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరగాల్సి ఉండగా, వర్షాల ప్రభావంతో రోజుకు సగటున 1.40 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతోంది. 30 శాతం వరకు రోజువారీ ఉత్పత్తి తగ్గిందని సింగరేణి సంస్థ అధికారవర్గాలు తెలిపాయి. 45 గనులకుగాను 18 ఓపెన్ కాస్ట్ గనుల్లో వర్షాల కారణంగా తరుచూ ఉత్పత్తికి అంతరాయం కలుగుతోంది. గత జూలై, ఆగస్టు నెలలతో పోలిస్తే, ఈ సెప్టెంబర్‌లోనే ఉత్పత్తికి అధికనష్టం జరిగింది. దీంతో ప్రస్తుతం థర్మల్ విద్యుత్ ప్లాంట్లకు మాత్రమే బొగ్గు సరఫరా చేస్తున్నారు. తెలంగాణ, ఏపీ జెన్‌కోల థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరాలో ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకుంటున్నామని సింగరేణి అధికారవర్గాలు తెలిపాయి.

**ఏపీకి రెట్టింపు బొగ్గు..**

భారీవర్షాలతో ఒడిషాలోని మహానది బొగ్గు గనుల్లో ఉత్పత్తి నిలిచిపోవడంతో ఏపీలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫోన్ చేసి విజ్ఞప్తి చేయడంతో ఆ రాష్ట్రానికి అవసరమైన బొగ్గును అదనంగా పంపించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఏపీ అవసరాలు తీరేందుకు అవసరమైన అదనపు బొగ్గును ఆ రాష్ట్రానికి సరఫరా చేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సీఎం కేసీఆర్ సింగరేణి యాజమాన్యానికి ఆదేశించారు. ఇప్పటివరకు రోజుకు 4 రేక్‌ల బొగ్గు సరఫరా అవుతుంగా, ఇక నుంచి కనీసం 8 రేక్‌ల బొగ్గును సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని సింగరేణి అధికారవర్గాలు తెలిపాయి.

**రైల్వేతో ఒప్పందం:** బొగ్గు లోడింగ్, సత్వర రవాణా కోసం సింగరేణి సంస్థ, దక్షిణ మధ్య రైల్వే విభాగాల మధ్య సోమవారం ఒప్పందం కుదిరింది. మంచిర్యాల జిల్లా శ్రీ రాంపూర్ ఏరియా, మందమర్రి సైడింగ్‌లకు సంబంధించి ఈ ఒప్పందం జరిగింది. దీని ప్రకారం సింగరేణి సంస్థ తన సైడింగ్‌కు (సి.హెచ్.పి.)కి వచ్చిన ర్యేకు (58 వ్యాగన్లు గల రైలు బండి)ను 3 గంటల సమయంలోపే బొగ్గు లోడింగ్ జరిపి బయటకు పంపించాలి. 3 గంటల సమయం దాటితే వసూలు చేస్తారు. దీంతో వినియోగదారుడు కూడా నిర్ణీత సమయానికి బొగ్గును పొందగలుగుతాడు. ఈ విధంగా అందరికీ ఎంతో మేలు చేసే 'ఇంజన్ ఆన్ లోడ్'ఒప్పందం ఇప్పటికే సింగరేణిలోని 5 సైడింగ్సులో విజయవంతంగా అమలవుతోంది. తాజాగా శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాలకు కూడా దీన్ని వర్తింపచేస్తూ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒప్పంద పత్రాలపైన రైల్వేశాఖ నుండి చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఎస్.క్రిష్టఫర్, సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ జె.ఆల్విన్ సంతకాలు చేశారు. ఈ ఒప్పందం అక్టోబర్ 10వ తేదీ నుండి అమలులోకి రానుంది.

## కౌంటర్ దాఖలు చేయండి

**శారదా పీఠానికి భూమి కేసులో ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు**

**సాక్షి, హైదరాబాద్:** విశాఖ శారదా పీఠానికి హైదరాబాద్ నగర శివారులో ఎకరం ధర రూపాయి చొప్పున.. రెండు ఎకరాల భూమిని కేటాయించడాన్ని సవాల్ చేసిన ప్రజాహిత వ్యాజ్యంలో తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా కోకాపేట సర్వే నెంబర్ 240లో శారదా పీఠానికి భూమి కేటాయించడాన్ని సవాల్ చేస్తూ సికింద్రాబాద్‌కు చెందిన వీరాచారి దాఖలు చేసిన పిల్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్ర సింగ్ చౌహాన్, న్యాయమూర్తి జస్టిస్ ఎ.అభిషేక్‌రెడ్డిలతో కూడిన ధర్మాసనం సోమవారం విచారించింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, హెచ్‌ఎండీఏ ఎండీ, శారదా పీఠం ధర్మాధికారి జి.కామేశ్వరశర్మలకు నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వ భూములకు ధర్మకర్తగా వ్యవహరించాల్సిన ప్రభుత్వం ఇలా భూములివ్వడం చెల్లదని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. రూ.50 కోట్ల విలువైన భూమిని రెండు రూపాయలకు ఎందుకు ఇస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. విచారణ 4 వారాలకు వాయిదా పడింది.

# ఉద్యోగులకు దసరా కానుక?

▶ మొదటి పేజీ తరువాయి

అక్కడి ఉద్యోగులకు 27 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని నిర్ణయించింది. అయితే రాష్ట్రంలో మధ్యంతర భృతి ప్రకటించబోమని, నేరుగా పీఆర్సీ వర్తింపజేస్తామని ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు అసెంబ్లీలో ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నేరుగా పీఆర్సీ విషయంలో ఏదైనా ప్రకటన చేయవచ్చని ఉద్యోగ వర్గాలు ఆశతో ఎదురుచూస్తున్నాయి. శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పదవీ విరమణ వయసును 61 ఏళ్లకు పెంచే అంశంపైన ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. పదవీ విరమణకు దగ్గర్లో ఉన్న ఉద్యోగులు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. దీనిపై త్వరలో ఓ నిర్ణయం తీసుకుంటామని స్వయంగా సీఎం కేసీఆర్ ఇటీవల అసెంబ్లీలో ప్రకటించారు. ఈ విషయంలో సైతం మంత్రివర్గం ఓ నిర్ణయం తీసుకునే అవకాశముంది. వచ్చే నెల 5 నుంచి సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్టీసీ కార్మిక సంఘాలు నోటిసులు జారీ చేసిన నేపథ్యంలో సమ్మె యోచన విరమణకు తీసుకోవాల్సిన చర్యలు, ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి అమలు చేయాల్సిన కార్యక్రమాలపై మంత్రివర్గం నిర్ణయించనుందని తెలిసింది.

**నదుల అనుసంధానం ప్రతిపాదనలపై చర్చ**

కృష్ణా–గోదావరి నదుల అనుసంధానంలో భాగంగా గోదావరి జలాలను శ్రీశైలం జలాశయానికి తరలించి ఏపీ, తెలంగాణ రాష్ట్రాల రైతాంగానికి సాగునీటిని సరఫరా చేయాలన్న ప్రతిపాదనలపై మంత్రివర్గంలో సుదీర్ఘంగా చర్చించే అవకాశాలున్నాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య వివాదాల పరిష్కారం దిశగా సాగుతున్న చర్చల పురోగతిని సైతం మంత్రివర్గ భేటీలో సమీక్షించనున్నారని తెలిసింది. అలాగే కొత్త సచివాలయ భవన సముదాయ నిర్మాణం అంశంపై మంత్రివర్గ ఉపసంఘం సమర్పించిన నివేదికపై చర్చించి ఈ సమావేశంలో ఆమోదించనున్నారని సమాచారం. అనంతరం సచివాలయ భవనాల కూల్చివేత, కొత్త సచివాలయ భవన సముదాయం నిర్మాణానికి సంబంధించిన పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. కొత్త సచివాలయం డిజైన్‌ను సైతం ఈ సమావేశంలో ఆమోదించనుంది. కొత్త రెవెన్యూ చట్టం, కొత్త ఎక్సైజ్ పాలసీలను మంత్రివర్గం ఆమోదించనుందని తెలిసింది.

# మహాకూటమి... ముక్కలైంది!

▶ మొదటి పేజీ తరువాయి

అభ్యర్థులను బరిలోకి దించుతున్నాయి. తెలంగాణ ఇంటి పార్టీ స్వతంత్ర అభ్యర్థికి మద్దతు ప్రకటించింది. సీపీఐ కూడా కూటమి నుంచి జారుకునే ప్రయత్నాల్లో ఉంది. మొన్నటివరకు కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలనే ఆలోచనతో ఉన్న సీపీఐ నేతల స్వరంలో ఉన్నట్టుండి మార్పు కనిపించింది. తమకు మద్దతివ్వాలని కోరుతూ టీఆర్‌ఎస్ నేతలు సీపీఐ కార్యాలయానికి వెళ్లి చర్చలు జరిపే వరకు సీన్ వెళ్లింది. అప్పటికే టీపీసీసీ చీఫ్ ఉత్తమ్ సీపీఐ కార్యాలయానికి వెళ్లి మద్దతు అభ్యర్థించారు కూడా. కానీ, సీపీఐ మాత్రం టీఆర్‌ఎస్ నేతలకు కూడా చర్చలకు అవకాశమివ్వడం, మరోసారి కాంగ్రెస్ నేతలు కలిసినా కచ్చితమైన నిర్ణయం చెప్పకపోవడం బట్టి చూస్తే ఆ పార్టీ కాంగ్రెస్‌కు మద్దతిచ్చే యోచనలో లేదని అర్థమవుతోంది. తాము పోటీ చేయకూడదని ఇప్పటికే నిర్ణయించుకున్న ఆ పార్టీ టీఆర్‌ఎస్ అభ్యర్థన మేరకు అధికార పక్షాన్ని అక్కున చేర్చుకుంటుందని తెలుస్తోంది. కూటమిలో మరో భాగస్వామ్యపక్షమైన టీజేఎస్ కూడా కాంగ్రెస్‌పట్ల స్పష్టమైన వైఖరిని ప్రకటించలేకపోతోంది. టీజేఎస్ నేతలు హుజూర్‌నగర్ ఉప ఎన్నికల్లో పోటీ చేయడం లేదని చెబుతూనే ఎన్నికల్లో క్రియాశీలకంగా పనిచేస్తామంటున్నారు. కాంగ్రెస్‌కు మద్దతిస్తారా అంటే పార్టీలో చర్చించాల్సి ఉందని అంటున్నారు. ఏతావాతా మహాకూటమిలో టీజేఎస్ మాత్రమే కాంగ్రెస్ వైపు మొగ్గు చూపే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

**కాంగ్రెస్‌కు నష్టం జరుగుతుందా?**

కూటమిలో చీలిక హుజూర్‌నగర్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే అంశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. అన్ని పార్టీల సహకారంతో గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 7,500 పైచిలుకు మెజార్టీతో గట్టెక్కారు. ఇప్పుడు ఒంటరిగా మిగిలిపోయిన నేపథ్యంలో దాని ప్రభావం ఎలా ఉంటుందనేది హాట్‌టాపిక్‌గా మారింది. ముఖ్యంగా తెలుగుదేశం, సీపీఐల ఓటు బ్యాంకు పకడ్బందీగా ఉందా? ఉంటే ఈ ఎన్నికల్లో ఎటు వైపు మొగ్గుచూపేది? ఒకవేళ ఈ పార్టీలు కలిసి ఉన్నా ఆ ఓట్లన్నీ కాంగ్రెస్ అభ్యర్థికి పడేవా? నియోజకవర్గంలో పరిస్థితి ఏంటన్న దానిపై రాజకీయ విశ్లేషకులు ఆరా తీస్తున్నారు. దీనిపై ఓ అంచనాకు రావడం అప్పుడే సాధ్యం కాకపోయినా టీడీపీ, తెలంగాణ ఇంటి పార్టీ మద్దతుతో బరిలో ఉన్న స్వతంత్ర అభ్యర్థికి ఎన్ని ఓట్లు వచ్చినా అవి ప్రభుత్వ వ్యతిరేక ఓట్లే కనుక కాంగ్రెస్‌కు ఆ మేరకు నష్టం జరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ పార్టీలు కలిసి ఉన్న కారణంగా గత ఎన్నికల్లో ఉత్తమ్‌కు పడాల్సిన ఓట్లు కూడా పడలేదని, టీడీపీ కలయికతో తెలంగాణవాదులు దూరమయ్యారని, ఇప్పుడు ఆ ఓట్లు కలిసివస్తాయని అంటున్నారు. కూటమి చీలిక కాంగ్రెస్‌ను కష్టాల పాలు చేస్తుందా..? మారిన రాజకీయ పరిస్థితుల్లో టీఆర్‌ఎస్‌కు ఏమైనా నష్టం చేస్తుందా అన్నది డిసెంబర్ 24న వెలువడే ఫలితం తేల్చనుంది.

ముందస్తు ఎన్నికల్లో ఘోర పరాజయం తో అప్పుడే కూటమి కుదేలయిపోయింది. తాము ఆశించిన దానికి పూర్తి భిన్నంగా ప్రజ లు తీర్పు ఇవ్వడంతో ఆ పరాజయం నుంచి కోలుకునేందుకే కూటమి నేతలకు చాలా కాలం పట్టింది. కోలుకున్న తర్వాత కూడా అడపాదడపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే ఆందోళన కార్యక్రమాల్లో వేదికలు పంచుకోవడం తప్ప ఆ పార్టీలు పెద్దగా కలిసిన సందర్భాలు లేవు. కనీసం ఎన్నికల్లో పరాజయాన్ని కూటమిగా సమీక్షించుకున్న దాఖలాలు కూడా లేవు. కాంగ్రెస్ నేతృత్వంలో ఏర్పాటైన ఈ కూటమికి సిద్ధాంతమేమీ లేదని, కేవలం టీఆర్‌ఎస్‌ను ఓడించి గద్దెనెక్కాలనే ఆలోచనతోనే జట్టు కట్టారనే విమర్శలు అప్పటి నుంచే ప్రారంభమయ్యాయి. కూటమిలో పెద్దన్న పాత్ర పోషించిన కాంగ్రెస్ కూడా ఆ తర్వాత ఇతర పక్షాలను పట్టించుకోలేదు. ఎన్నికలకు ముందు కూడా కాంగ్రెస్ వ్యవహరించిన తీరు పట్ల భాగస్వామ్యపక్షాలు గుర్రుగానే ఉండేవి. ఆ తర్వాత జరిగిన పార్లమెంటు ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీలు మొక్కుబడిగా మద్దతు ఇచ్చి పుచ్చుకున్నాయి. దీంతో ఇప్పటివరకు పేరుకు మాత్రమే కూటమిగా ఉన్న ఆ పార్టీల అనైక్యత హుజూర్‌నగర్ ఉప ఎన్నికలతో తేటతెల్లమైంది. 4 పార్టీలు నాలుగు దారులు వెతుక్కుని తలో గూటికి చేరుకోవడం గమనార్హం.

**కారణాలేంటి?**


అన్నపూర్ణాదేవిగా భద్రకాళి అమ్మవారు


బ్రహ్మచారిణిగా జోగులాంబాదేవి


బ్రహ్మచారిణి అవతారంలో బాసర అమ్మవారు


సంతానలక్ష్మి అవతారంలో భద్రాద్రి అమ్మవారు

## సింగరేణి కార్మికుల ఇన్‌కంట్యాక్స్ చెల్లిస్తాం

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హామీ

**గోదావరిఖని:** రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే సింగరేణి కార్మికుల ఇన్‌కం ట్యాక్స్ తామే చెల్లిస్తామని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి కిషన్‌రెడ్డి హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లా రామగుండంలో సోమవారం బీఎంఎస్ కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రూ.2.50 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు ఇన్‌కంటాక్స్ మాఫీ చేసినట్లు గుర్తు చేశారు. గోదావరిఖని, మంచిర్యాల, కొత్తగూడెంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేస్తామన్నారు.




# గ్రానైట్ యజమానుల భారీ ర్యాలీ

**కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ఆందోళన**

**ఎంపీ సంజయ్ వ్యాఖ్యలపై నిరసన**

**సాక్షి ప్రతినిధి, కరీంనగర్:** లక్షలాది కుటుంబాలకు జీవనోపాధిని కల్పిస్తున్న గ్రానైట్ పరిశ్రమను ఎంపీ బండి సంజయ్ మాఫియాతో పోల్చడాన్ని నిరసిస్తూ వ్యాపారులు, కార్మికులు సోమవారం నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. జేసీ శ్యాం ప్రసాద్‌లాల్‌కు వినతిపత్రం సమర్పించారు. కాగా గ్రానైట్ క్వారీ యజమానులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన రూ.749 కోట్ల బకాయిలు ఎగవేశారని, వాటిని రాబట్టాలని కోరుతూ ఇటీవల ఎంపీ సంజయ్ గవర్నర్ తమిళిసైని కలసిన విషయం తెలిసిందే. సంజయ్ చర్యలకు నిరసనగా శనివారం నుంచి గ్రానైట్ వ్యాపారులు బంద్ పాటిస్తున్నారు. ఎంపీ నివాసాన్ని ముట్టడిస్తారనే ముందస్తు సమాచారంతో పోలీసులు ఆయన ఇంటి ముందు భారీగా బలగాలను మోహరించారు.


కలెక్టరేట్‌కు భారీ ర్యాలీగా వెళ్తున్న గ్రానైట్ పరిశ్రమల యజమానులు, కార్మికులు

**గంటపాటు ధర్నా**

భారీ ర్యాలీతో తరలివచ్చిన కార్మికులు కలెక్టరేట్ ముందు గంట సేపు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా గ్రానైట్ ఇండ్రస్టీస్ అసోసియేషన్, గ్రానైట్ క్వారీ అసోసియేషన్, లారీ ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్, క్వారీ వర్కర్స్ యూనియన్లకు చెందిన ముఖ్య నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వివిధ అసోసియేషన్ల నాయకులు శంకర్, రాచకొండ తిరుపతిగౌడ్, శ్రీధర్, రెడ్డవేని మధు, తోట శ్రీపతిరావు, గంగుల ప్రదీప్, భాస్కర్, సతీశ్ తదితరులు మాట్లాడుతూ.. నెల రోజులుగా గ్రానైట్, క్వారీ వ్యాపారంపై ఎంపీ బండి సంజయ్ అసత్యపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. మాఫియాతో పోలుస్తూ వ్యాపారుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు నిరసనగా 3 రోజులు గ్రానైట్, క్వారీ పరిశ్రమలు మూసివేసి నిరసన తెలిపినట్లు వివరించారు. 2 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న ఈ పరిశ్రమను కాపాడేందుకు రాజకీయాలకు అతీతంగా అండగా నిలవాలని కోరారు. ఇప్పటికే 200కు పైగా క్వారీలు మూతపడ్డాయని, సంక్షోభంలో ఉన్న పరిశ్రమను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా గ్రానైట్ వ్యాపారులపై అసత్య ప్రచారం మానుకోవాలని, వేధింపులు ఆపని పక్షంలో గ్రానైట్ పరిశ్రమనే మూసివేయడం తప్ప మరో దారి లేదని స్పష్టం చేశారు. ఖమ్మం, వరంగల్, హైదరాబాద్ జిల్లాలకు చెందిన గ్రానైట్ పరిశ్రమలు కూడా కరీంనగర్ వ్యాపారులకు మద్దతుగా బంద్‌లో పాల్గొన్నట్లు ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు శ్రీపతిరావు తెలిపారు.

# భూ మాఫియా నుంచి కాపాడండి

**హుజూర్‌నగర్‌లో నామినేషన్ వేసిన 85 ఏళ్ల వృద్ధురాలు**

- భూమి కోసం మాఫియా బెదిరిస్తోందని ఆవేదన
- సమస్యను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లడానికేనని వెల్లడి

**చింతలపాలెం/హుజూర్‌నగర్‌రూరల్:** తన భర్త ద్వారా వారసత్వంగా వచ్చిన భూమి తన కుమారులకు దక్కకుండా స్థానిక భూ మాఫియా అడ్డుపడుతోందని సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌కు చెందిన ఓ వృద్ధురాలు ఆవేదన వ్యక్తం చేస్తోంది. దీంతో ఆమె మాఫియా దౌర్జన్యాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు హుజూర్‌నగర్ ఉపఎన్నికను అస్త్రంగా చేసుకుంది. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ తన సమస్యను పరిష్కరిస్తారన్న ఆశతో పండుటాకులా ఉన్న 85 ఏళ్ల అమరవాది లక్ష్మీనర్సమ్మ ఏకంగా ఎన్నికల్లో పోటీ కోసం సోమవారం నామినేషన్ దాఖలు చేసింది. ప్రస్తుతం హుజూర్‌నగర్‌లో ఉంటున్న లక్ష్మీనర్సమ్మ స్వస్థలం చింతలపాలెం మండలం శోభనాద్రిగూడెం. ఆమె భర్త అచ్యుతరామశాస్త్రి పేరు మీద మండలంలోని వెల్లటూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని 488 సర్వే నంబర్‌లో 179 ఎకరాల భూమి ఉంది. 1975 ప్రాంతంలో ఆయన స్వచ్ఛందంగా 79 ఎకరాల భూమిని సీలింగ్‌లో ప్రభుత్వానికి అప్పగించారు. మిగిలిన 100 ఎకరాల భూమిని తనకున్న 13 మంది సంతానానికి పంచారు. 30 ఏళ్ల క్రితం అచ్యుతరామశాస్త్రి మరణించారు. అయితే కొంత కాలంగా పులిచింతల ప్రాజెక్టు పరిసర ప్రాంత భూములకు డిమాండ్ పెరగడంతో భూ మాఫియా కన్ను తమ భూమిపై పడిందని నర్సమ్మ మీడియాకు చెప్పారు. అయితే తన కుమారులు ఆ భూమిని ప్రభుత్వం ప్రవేశ పెట్టిన దళిత, గిరిజనులకు మూడెకరాల భూమి పథకానికి విక్రయించేందుకు ముందుకొచ్చారన్నారు. కానీ భూ మాఫియా దళితుల కోసం భూమిని విక్రయించడానికి వీల్లేదని, తమకే విక్రయించాలని బెదిరిస్తోందని తెలిపారు. భూ మాఫియాతో స్థానిక అధికారులు లాలూచీ పడ్డారని ఆరోపించారు. ఈ విషయాన్ని డీజీపీ, కలెక్టర్, ఎస్పీ, తహసీల్దార్, ఎస్‌ఐల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లామన్నారు. అయినా ఫలితం లేకుండా పోయిందన్నారు. సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలనుకుంటున్నట్లు ఆమె చెప్పారు.


హుజూర్‌నగర్‌లో నామినేషన్ వేస్తున్న వృద్ధురాలు అమరవాది లక్ష్మీనర్సమ్మ

## సజీవ సమాధికి యత్నం

**పాసు పుస్తకం ఇవ్వడం లేదని రైతు నిరసన**


రైతు సుధాకర్‌రెడ్డి

**నర్సింహులపేట:** పట్టా పాసు పుస్తకం ఇవ్వడం లేదని మానసిక వేదనకు గురైన ఓ రైతు తన పొలంలో గొయ్యి తీసుకుని సజీవ సమాధికి యత్నించాడు. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం రామన్నగూడెంకు చెందిన మేక బక్కిరెడ్డి, సుశీల దంపతుల కుమారుడు సుధాకర్‌రెడ్డికి తల్లిదండ్రుల నుంచి సంక్రమించిన భూమిని పంచుకోగా 5.26 ఎకరాల భూమి వచ్చింది. పట్టా కూడా అయింది. అయితే.. తహసీల్దార్ పట్టా పాసు పుస్తకం ఇవ్వడం లేదని సుధాకర్‌రెడ్డి వాపోయాడు. కలెక్టర్, ఆర్డీఓకు గతంలోనే ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని వాపోయాడు. తన వ్యవసాయ భూమిలో గొయ్యి తవ్వి అందులో నిలబడి మట్టి పోసుకుని మూడు గంటల పాటు అందులోనే ఉండటంతో విషయం తెలుసుకున్న పోలీసులు బాధిత రైతును తహసీల్దార్ మాధవితో మాట్లాడించారు. పాసుబుక్కు ఇస్తానని ఆమె హామీ ఇవ్వడంతో తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లాడు. అయితే గతంలో ఉన్న దానికంటే 1–బీలో భూమి తక్కువగా ఉన్నట్లు తెలియడంతో అక్కడే సొమ్మసిల్లి పడిపోయాడు.

## కాపాడబోయి కానరాని లోకాలకు..

**నీటి గుంతలోపడి అన్నా చెల్లెలు మృతి**

**తూప్రాన్:** నీటిగుంత అన్న, చెల్లెలిని మింగేసింది. రెండు కుటుంబాల్లో పెను విషాదం చోటు చేసుకుంది. మునిగిపోతున్న వారిని కాపాడి అన్న, చెల్లెలు విగత జీవులైన ఘటన సోమవారం మెదక్ జిల్లా తూప్రాన్ మండలం ఘనపూర్‌లో జరిగింది. ఘనపూర్‌కు చెందిన బిట్ల నర్సింహులు దేవుని మొక్కు తీర్చుకునేందుకు గ్రామ సమీపంలోని నరసింహస్వామి గుట్ట వద్దకు కుటుంబ సభ్యులతో కలసి వెళ్లాడు. తన ఇద్దరు చెల్లెళ్లయిన శివ్వంపేట మండలంలోని గుండ్లపల్లికి చెందిన సునీత, నరేందర్ దంపతులు, కొంతాన్‌పల్లికి చెందిన లలిత, వారి కుటుంబ సభ్యులను ఆహ్వానించాడు. దేవుని వద్ద మొక్కులు తీర్చుకొని భోజనాలు చేశారు. అనంతరం పిల్లలు ఆడుకుంటున్నారు. ఈ క్రమంలోనే వినోద్‌కు మార్‌డితో పాటు మరో బాలిక గుట్ట కింద ఉన్న నీటి గుంతలో పడిపోయారు. తోటి పిల్లలు కేకలు వేయడంతో పక్కనే ఉన్న లలిత కుమారుడు ప్రశాంత్ (22) వెంటనే గుంతలో పడి ఉన్న ఇద్దరు చిన్నారులను పైకి లాగేసి ఒడ్డున పడేశాడు. కానీ తరువాత అతడు ఆ గుంతలో మునిగిపోయాడు. దీన్ని గమనించిన అతని చిన్నమ్మ కూతురు పావని (17) అన్నను కాపాడేందుకు గుంతలోకి దిగి మునిగి చనిపోయింది.

## సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడి అరెస్ట్

**నిర్మల్‌టౌన్:** సచివాలయంలో ఉద్యోగాలిప్పిస్తానని పలువురిని మోసగించిన కేసులో సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సొదాని భూమన్నయాదవ్‌ను అరెస్టు చేసినట్లు నిర్మల్ ఎస్పీ శశిధర్‌రాజు తెలిపారు. నిర్మల్ జిల్లా కడెంకు చెందిన భూమన్నయాదవ్, అతని కుమారుడు వెంకటరమణ ఉద్యోగం ఇప్పిస్తామని మోసం చేశారని మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట్ మండలం పాతకొమ్ముగూడెంకు చెందిన సుధాకర్ గత నెల 27న కడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. తన కుమారుడికి సచివాలయంలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి తన నుంచి రూ.5 లక్షలు తీసుకున్నారని ఆరోపించాడు. కేసు నమోదు చేసిన పోలీసులు సూర్యాపేట జిల్లా కొత్తపల్లి టోల్‌ప్లాజా వద్ద భూమన్నయాదవ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నిర్మల్ కోర్టులో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎదుట హాజరు పరిచారు. జడ్జి ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించారు. నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండలానికి చెందిన శ్రీనివాస్ వద్ద రూ.2 లక్షలు వసూలు చేసి, తప్పించుకు తిరుగుతున్నాడని గత నెల 28న నిర్మల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడని ఎస్పీ తెలిపారు.







| Models | Hexa | Nexon | Tiago | Tiago NRG | Tigor | Harrier |
|---|---|---|---|---|---|---|
| క్యాష్ ఆఫర్ | ₹50,000 | ₹25,000 | ₹25,000 | ₹20,000 | ₹30,000 | |
| ఎక్స్ఛేంజ్ బోనస్ | ₹35,000 | ₹25,000 | ₹15,000 | ₹15,000 | ₹25,000 | ₹35,000 |
| కార్పొరేట్ డిస్కౌంట్ | ₹15,000 | ₹7,500 | ₹5,000 | ₹5,000 | ₹12,000 | |
| సెలెక్ట్ ఛాసిస్‌పై ఆఫర్ | ₹50,000 | ₹30,000 | ₹25,000 | ₹25,000 | ₹50,000 | |
| అత్యధిక లాభాలు (వరకు)* | ₹1,50,000 | ₹87,500 | ₹70,000 | ₹65,000 | ₹1,17,000 | ₹35,000 |

*Exchange Bonus mentioned is inclusive of National Exchange offers. Specifications/ features subject to change without prior information. Please consult an authorized Tata Motors dealer for latest information on features/ specifications before deciding to place an order. Local taxes and Octroi extra. Terms and Conditions apply. Avail Tata Motors Finance and get funding benefits on Extended Warranty. The offer is at Sole discretion of TATA Motors and can be changed by TATA Motors without any prior notice. Offer available till Stocks last. Express Finance scheme from TATA Motors Finance/ Low DP scheme from select Financers. Benefits include cash discount, exchange bonus, corporate discount, special offers on vintage models and any other applicable offer. Offers valid for deliveries before 31st Oct 2019.

## క్లుప్తంగా...

### టీఆర్‌ఎస్‌కు సీపీఐ మద్దతు లాంఛనమే..

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో కొత్త రాజకీయ సమీకరణాలకు తెర లేవనుంది. టీఆర్‌ఎస్–సీపీఐల మధ్య దోస్తీ కుదరనుంది. ఇంతకాలం టీఆర్‌ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, సీఎం కేసీఆర్ వ్యవహారశైలిపై విమర్శలు గుప్పిస్తున్న తీరుకు భిన్నంగా టీఆర్‌ఎస్‌కు సీపీఐ మద్దతు ప్రకటించనుంది. విశ్వసనీయ సమాచారం మేరకు హుజుర్‌నగర్ ఉప ఎన్నికలో టీఆర్‌ఎస్ అభ్యర్థికి మద్దతు ప్రకటించాలన్న నిర్ణయానికి సీపీఐ వచ్చినట్టు తెలుస్తోంది. మంగళవారం దీనిపై నిర్ణయం ప్రకటించడానికి ఏర్పాటు చేస్తున్న రాష్ట్ర కార్యవర్గ భేటీకి జాతీయపార్టీ దూతగా అతుల్ కుమార్ అంజన్ హైదరాబాద్‌కు వస్తున్నారు. ఆదివారం జరిగిన సమావేశంలో టీఆర్‌ఎస్‌కు మద్దతుపై చర్చించినపుడు కేవలం ఒక్కరే ఆ ప్రతిపాదనను వ్యతిరేకించినట్టు సమాచారం.

### ఉపఎన్నికలో కాంగ్రెస్‌కు మద్దతివ్వండి: వీహెచ్

సాక్షి, న్యూఢిల్లీ: హుజూర్‌నగర్ ఉపఎన్నికలో తమ పార్టీకి సీపీఐ మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు కోరారు. సోమవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ నిరంకుశపాలనకు వ్యతిరేకంగా సీపీఐ ఉద్యమాలు చేసిందని, ఉపఎన్నికలో టీఆర్‌ఎస్‌కు మద్దతిచ్చి తప్పు చేయవద్దని సూచించారు. ఉపఎన్నికలోనూ మద్దతు ఇవ్వాల్సిందిగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజాతో మాట్లాడినట్టు చెప్పారు. దీనిపై రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డితో మాట్లాడతానని ఆయన హామీ ఇచ్చారన్నారు.

### ఎన్నికల అధికారికి టీజేఎస్ ఫిర్యాదు

సాక్షి, హైదరాబాద్: హు జూర్‌నగర్ ఉపఎన్నిక సందర్భంగా ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేస్తోందని ప్రధాన ఎన్నికల అధికారికి తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం ఫిర్యాదు చేశారు. సర్పంచుల ఫోరం అధ్యక్షుడు భూమన్న యాదవ్‌ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా పాలిటెక్నిక్ లెక్చరర్ల సంఘం నాయకుడు మురళీధర్ గుప్తా సోమవారం టీజేఎస్‌లో చేరారు. పార్టీ కార్యాలయంలో కోదండరాం ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

### టీడీపీకి వీరేందర్‌గౌడ్ రాజీనామా



సాక్షి, హైదరాబాద్: టీడీపీ సీనియర్ నేత టి.దేవేందర్‌గౌడ్ తనయుడు, రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు వీరేందర్‌గౌడ్ ఆ పార్టీకి గుడ్‌బై చెప్పారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు తెలుగు యువత పదవికి రాజీనామా చేస్తూ సోమవారం ఆయన పార్టీ అధ్యక్షుడు చంద్రబాబుకు లేఖ రాశారు. ఉన్నత ఆదర్శాలు, సిద్ధాంతాలతో ఎన్టీఆర్ పార్టీని స్థాపించారని, కొంతకాలంగా వివిధ రాజకీయ అవస రాల కోసం సిద్ధాంతాలకు భిన్నంగా పార్టీ రాజీపడిందని, ఇది తనను ఎంతో బాధించిందని ఆ లేఖలో తెలిపారు.ఆయన ఈనెల 3వతేదీన బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ జె.పి.నడ్డా సమక్షంలో బీజేపీలో చేరనున్నారు. లేదంటే 5వ తేదీన కాషాయ కండువా కప్పుకుంటారని సమాచారం. కాగా, ఒకప్పుడు రంగారెడ్డి జిల్లాలో మంచి పట్టున్న తెలుగుదేశం నుంచి నేతలు ఒక్కొక్కరుగా వెళ్లిపోగా చివరి వరకు ఎలాగోలా నెట్టుకొచ్చిన వీరేం దర్ కూడా వెళ్లిపోవడంతో ఆ పార్టీ రంగారెడ్డి జిల్లాలో కూడా ఉనికి కోల్పోయినట్లయింది.

### అధికంగా వర్షాలు..

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో నైరుతి రుతుపవనా ల వల్ల అధికంగా వర్షాలు కురిశాయి. అనేక మండలాల్లో సాధారణ, అధిక వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలో మొత్తం 589 మండలాలుంటే, ఈ సీజన్‌లో 359 మండలాల్లో సాధారణ వర్షపాతం, 122 మండలాల్లో అధిక వర్షపాతం నమోదైంది. ఈ సీజన్‌లో 6 శాతం అధిక వర్షపాతం నమోదైంది. జూన్ నుంచి సెప్టెంబర్ చివరికి 759.6 మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 805.6 మి.మీ నమోదైంది. నైరుతి రుతుపవనాలు అక్టోబర్‌లో నూ కొనసాగే అవకాశం ఉంది. కొమురం భీం, నిజామాబాద్, వరంగల్ అర్బన్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, మహబూబ్‌నగర్, ములుగు, నారాయణపేట్ జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదైంది.

# మనోళ్లు అదుర్స్

**మొదటి రెండు స్థానాల్లో ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర**

**మూడో స్థానంలో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు**



**2.64 కోట్ల మంది** దేశవ్యాప్తంగా ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారు

**అందులో 24.17 లక్షల మంది** తెలుగు రాష్ట్రాల్లో విద్యార్థులు

**ఏపీలో 82 శాతం.. తెలంగాణలో 80 శాతం** ప్రైవేటు కాలేజీలు

ఉన్నతవిద్యపై దేశవ్యాప్త సర్వేలో వెల్లడి

సాక్షి, హైదరాబాద్: దేశవ్యాప్తంగా ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల్లో ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర తరువాత తెలుగు రాష్ట్రాల విద్యార్థులే ఎక్కువగా ఉన్నారు. విద్యార్థులే కాదు ప్రైవేటు కాలేజీలు కూడా తెలుగు రాష్ట్రాల్లో అధికంగానే ఉన్నట్లు ఆల్ ఇండియా సర్వే ఆన్ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఏఐఎస్‌హెచ్‌ఈ) తేల్చింది. 2018–19 సంవత్సరానికి సంబంధించిన సర్వే వివరాలను ఇటీవల ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఉన్నత విద్యను 2,64,65,449 మంది విద్యార్థులు చదువుతుండగా వారిలో ఉత్తరప్రదేశ్‌లోనే 47,91,749 మంది (18.10 శాతం) చదువుతున్నారు. అలాగే మహారాష్ట్రలో 29,57,491 మంది (11.17 శాతం) చదువుతుండగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల నుంచి 24,17,378 మంది (9.13 శాతం) ఉన్నట్లు సర్వే వివరించింది. ఇందులో డిగ్రీ నుంచి మొదలుకొని పీహెచ్‌డీ వరకు విద్యార్థులు ఉన్నట్లు వెల్లడించింది.

**కాలేజీల సంఖ్యలో ఉత్తరప్రదేశ్ టాప్..**

దేశవ్యాప్తంగా ఉన్నతవిద్యను అందించే కాలేజీల్లో ఉత్తరప్రదేశ్ టాప్‌లో నిలిచింది. అక్కడ అత్యధికంగా 6,447 కాలేజీలు ఉన్నట్లు సర్వే పేర్కొంది. ఆ తరువాత స్థానంలో తెలుగు రాష్ట్రాలే నిలిచాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి 4,497 కాలేజీలు ఉండగా అందులో ఆంధ్రప్రదేశ్‌లో 2,521 కాలేజీలు, తెలంగాణలో 1,976 కాలేజీలు ఉన్నాయి. మూడో స్థానంలో మహారాష్ట్ర (4,340 కాలేజీలు) నిలిచింది.

**ప్రైవేటు కాలేజీల్లో ద్వితీయ స్థానం...**

దేశవ్యాప్తంగా ప్రైవేటు కాలేజీలు అత్యధికంగా ఉన్న రాష్ట్రాల్లో తెలుగు రాష్ట్రాలు ద్వితీయ స్థానంలో ఉన్నాయి. ప్రైవేటు కాలేజీల సంఖ్యలోనూ మొదటి స్థానంలో ఉత్తరప్రదేశ్ నిలిచింది. అక్కడ 5,659 ప్రైవేటు కాలేజీలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 4,497 కాలేజీలు ఉండగా అందులో 3,923 ప్రైవేటు కాలేజీలే ఉన్నాయి. తెలంగాణలో 1,700 ప్రైవేటు కాలేజీలు ఉండగా (80 శాతం), ఆంధ్రప్రదేశ్‌లో 2,223 (82 శాతం) ప్రైవేటు కాలేజీలు ఉన్నట్లు సర్వే వివరించింది. ఆ తరువాత స్థానంలో మహారాష్ట్ర (3,589 ప్రైవేటు కాలేజీలు) ఉన్నట్లు పేర్కొంది.



హుజూర్‌నగర్ సభలో మాట్లాడుతున్న ఉత్తమ్ కుమార్‌రెడ్డి. చిత్రంలో పద్మావతిరెడ్డి తదితరులు

# అభివృద్ధి చేసిందే కాంగ్రెస్

- టీఆర్‌ఎస్ తరఫున ఎందరు ప్రచారం చేసినా గెలుపు మాదే
- సీఎం కేసీఆర్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు: టీపీసీసీ చీఫ్ ఉత్తమ్

హుజూర్‌నగర్ రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే హుజూర్‌నగర్‌లో అభివృద్ధి జరిగిందని టీపీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పబ్లిక్ క్లబ్‌లో నిర్వహించిన కాంగ్రెస్ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా మూడు సార్లు గెలిచిన తాను రూ.2వేల కోట్లతో అభివృద్ధి పనులు చేయించానని చెప్పారు. మట్టపల్లిలో హై లెవెల్ వంతెనను రూ.50 కోట్లతో కట్టిస్తే టీఆర్‌ఎస్ ప్రభుత్వం మాత్రం రూ.50 లక్షలతో అప్రోచ్ రోడ్డు వేయకుండా, బ్రిడ్జిని ప్రారంభించకుండా పట్టించుకోవడం లేదని విమర్శించారు. అలాంటి వారు మేమే అభివృద్ధి పనులు చేశామంటూ ప్రజల్లోకి వెళితే ఛీ కొడుతున్నారని చెప్పారు. హుజూర్‌నగర్‌లో రూ.200 కోట్లతో 4వేల ఇళ్లు 80 శాతం పూర్తి చేస్తే, టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చి ఆరేళ్లయినా 20 శాతం పనులు పూర్తి చేయలేదని, నిరుపేదలకు ఇళ్లు పంపిణీ చేయలేదన్నారు.

**కాంగ్రెస్‌దే గెలుపు..**

మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు 700 మంది వచ్చి టీఆర్‌ఎస్ తరఫున ప్రచారం చేసినా గెలుపు కాంగ్రెస్‌దేనని ఉత్తమ్ అన్నారు. అభివృద్ధి చేసిన కాంగ్రెస్ పార్టీనే ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారన్నారు. అధికార పార్టీ వారు పోలీసులను అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. రుణమాఫీ చేస్తానని చెప్పి పది నెలలు దాటినా ఇంత వరకు అతీగతి లేదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులను కుక్క తోకతో పోల్చిన కేసీఆర్‌కు ప్రజలు, కార్యకర్తలు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

**అప్పులతో తాకట్టు..: కోమటిరెడ్డి**

టీఆర్‌ఎస్ ప్రభుత్వం భారీగా అప్పులు చేసి 4 కోట్ల తెలంగాణ ప్రజలను తాకట్టు పెట్టే దుస్థితి తెచ్చిందని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో వైరల్ ఫీవర్‌తో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే తన కుక్క చనిపోయిందని డాక్టర్ రంజిత్‌కుమార్‌పై కేసు పెట్టి ఇబ్బందులకు గురి చేసిన కేసీఆర్‌కు హుజూర్‌నగర్ ఉప ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తామిద్దరం ఎంపీలం కలిసి హుజూర్‌నగర్‌కు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. హుజూర్‌నగర్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌ని గెలిపిస్తే నిజమైన ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం అసెంబ్లీలో కేసీఆర్‌ను నిలదీస్తామన్నారు. 52 ఏళ్ల క్రితమే 50 లక్షల ఎకరాలకు సాగునీరందించిన ఘనత కాంగ్రెస్‌దేనని సీఎల్పీ మాజీ నేత జానారెడ్డి అన్నారు. ఆరోగ్యశ్రీ, జాతీయ ఉపాధి హామీ పథకం లాంటివి కాంగ్రెస్ హయాంలోనే జరిగాయన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంటు మల్లు భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శి, కర్ణాటక ఎమ్మెల్సీ సలీం అహ్మద్, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే కొండా సురేఖ, ఎమ్మెల్యే సీతక్క, హుజూర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్‌ఎస్ నేతలు భయంతో వణికిపోతున్నారు

సాక్షి, హైదరాబాద్: టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన ఆరేళ్లలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో చేసిన ఒక్క అభివృద్ధి పనిని చూపించినా పోటీ నుంచి కాంగ్రెస్ తప్పుకుంటుందని ఉత్తమ్ చెప్పారు. హుజూర్‌నగర్ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులపై తాము బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. సోమవారం ఆయన ఫేస్‌బుక్‌లో కాంగ్రెస్ కేడర్‌నుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2009లో తాను తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత నియోజకవర్గంలో విద్యుత్ సమస్య నుంచి బయటపడేశామని, నియోజకవర్గ వ్యాప్తంగా 130 కేవీ, 13/11 కేవీ ఉప సబ్‌స్టేషన్లు 12 ఏర్పాటు చేయించామన్నారు. తన హయాంలోనే నియోజకవర్గానికి డిగ్రీ కళాశాల వచ్చిందని, 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేశామని చెప్పారు. నేరేడుచర్ల–కోదాడ–ఖమ్మం రోడ్డును ఫోర్‌లైన్‌గా విస్తరించామన్నారు. టీఆర్‌ఎస్ హయాంలో నియోజకవర్గంలో చెప్పుకోదగిన ఒక్క అభివృద్ధి పని జరగలేదని, అందుకే ఓటమి భయంతో టీఆర్‌ఎస్ నేతలు వణికిపోతున్నారని వ్యాఖ్యానించారు. శాంతియుత ప్రాంతంగా పేరొందిన నియోజకవర్గంలో టీఆర్‌ఎస్ నేతలు భయోత్పాతం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలు ఆత్మగౌరవం కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాపాడేందుకు సీపీఐ తమకు మద్దతు ఇస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సీపీఎం, టీడీపీలు కూడా పోటీ నుంచి వైదొలగి కాంగ్రెస్‌కు మద్దతివ్వాలని ఉత్తమ్ కోరారు.

## బ్యాలెట్ యూనిట్లు ఎన్ని?

సాక్షి ప్రతినిధి, సూర్యాపేట: హుజూర్‌నగర్ ఉప ఎన్నికల బరిలో మూడు బ్యాలెట్ యూనిట్లు పెట్టాలా.. లేక ఆపైన పెట్టాల్సి వస్తుందా? అన్న అంశాన్ని ఎన్నికల అధికారులు పరిశీలిస్తున్నారు. ఈనెల 3వ తేదీన నామినేషన్ల ఉప సంహరణలతో దీనిపై స్పష్టత వస్తుందని అంటున్నారు. మొత్తం 76 మంది అభ్యర్థులు 119 నామినేషన్లు వేశారు. అయితే అభ్యర్థుల పరంగా ఎంత మంది నామినేషన్లు ఉపసంహరించుకుంటారన్న దాన్ని అనుసరించి ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఎన్ని బ్యాలెట్ యూనిట్లు పెట్టాలన్న లెక్క తేలుతుంది. ఒక్కో బ్యాలెట్ యూనిట్‌పై 16 మంది అభ్యర్థుల పేర్లు, గుర్తులు పెడతారు. 40 మంది అభ్యర్థులు ఉంటే మూడు బ్యాలెట్ యూనిట్లు, 50 మంది ఉంటే నాలుగు బ్యాలెట్ యూనిట్లు, 64 మంది నుంచి 80 మంది వరకు అభ్యర్థులు ఉంటే ఐదు బ్యాలెట్ యూనిట్లు ఒక్కో పోలింగ్ కేంద్రంలో పెట్టాలి. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 302 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా... అభ్యర్థులు భారీగా నామినేషన్లు వేస్తారన్న ఉద్దేశంతో ఎన్నికల అధికారులు ముందుగానే సుమారు 2 వేలకు పైగా బ్యాలెట్ యూనిట్లు తెప్పించారు.

# హుజూర్ బరిలో భారీగా నామినేషన్లు

- మొత్తం 76 మంది అభ్యర్థులు.. 119 నామినేషన్లు దాఖలు
- చివరి రోజు 106 నామినేషన్లు

సాక్షిప్రతినిధి, సూర్యాపేట: హుజూర్‌నగర్ అసెంబ్లీ ఉప ఎన్నికలకు భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు మొత్తం 76 మంది అభ్యర్థులు 119 నామినేషన్లు వేశారు. చివరి రోజైన సోమవారం ఒక్క రోజే 67 మంది అభ్యర్థులు 106 నామినేషన్లు వేశారు. ఈ నెల 3న నామినేషన్ల ఉప సంహరణలతో ఎంత మంది బరిలో ఉంటారో తేలనుంది. టీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ, సీపీఎం, టీడీపీ, బీఎల్‌ఎఫ్ అభ్యర్థులతోపాటు పలువురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఉప సర్పంచ్‌లకు చెక్ పవర్ ఇవ్వడాన్ని నిరసిస్తూ సర్పంచ్‌ల ఫోరం నుంచి కొందరు నామినేషన్లు వేశారు. ఇద్దరు సర్పంచ్‌ల నామినేషన్లు మాత్రమే తీసుకున్నారని, తమను నామినేషన్ వేయనివ్వలేదని కొందరు సర్పంచ్‌లు మీడియాకు తెలిపారు. నామినేషన్ల ప్రక్రియను ఎన్నికల పరిశీలకుడు సచింద్ర ప్రతాప్‌సింగ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అమయ్‌కుమార్ పరిశీలించారు. ఉదయం 11 గంటల నుంచే హుజూర్‌నగర్‌లోని నామినేషన్ కేంద్రం వద్ద కోలాహలం కనిపించింది. ప్రధాన పార్టీల అభ్యర్థులు మధ్యాహ్నానికే నామినేషన్లు వేయడం పూర్తి అయింది. తొలుత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పద్మావతిరెడ్డి స్థానిక నాయకులతో కలసి వెళ్లి నామినేషన్ వేశారు. అలాగే టీఆర్‌ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్య యాదవ్, చిరుమర్తి లింగయ్య, భాస్కర్‌రావుతో కలసి వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. బీజేపీ అభ్యర్థి డాక్టర్ కోటా రామారావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌తో వెళ్లి నామినేషన్ వేశారు. సీపీఎం నుంచి పారేపల్లి శేఖర్‌రావు, టీడీపీ అభ్యర్థిగా చావా కిరణ్మయి నామినేషన్ వేశారు. బీఎల్‌ఎఫ్ అభ్యర్థిగా మేడి రమణ, తెలంగాణ ఇంటి పార్టీ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా తీన్మార్ మల్లన్నలు నామినేషన్ వేసిన వారిలో ఉన్నారు.



నామినేషన్ వేస్తున్న సైదిరెడ్డి

**నామినేషన్ వేయనివ్వలేదు..**

సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఝూలూరి ధనలక్ష్మి ఆధ్వర్యంలో 30 మంది సర్పంచ్‌లు నామినేషన్ కేంద్రానికి వెళ్లారు. అయితే తమకు టోకెన్లు ఇచ్చినా నామినేషన్లు వేయనివ్వలేదని వారు మీడియా ముందు అధికారుల తీరుపై అసహనం వ్యక్తంచేశారు. ఆరుగురు నామినేషన్లు వేస్తే అందులో నలుగురివి తిరస్కరించి, ఇద్దరివి తీసుకున్నారని సంఘం నేత ధనలక్ష్మి 'సాక్షి'కి తెలిపారు. అధికారుల తీరుపై సర్పంచ్‌ల సంఘం నేతలు నామినేషన్ కేంద్రం బయట నిరసన వ్యక్తం చేశారు. ఆ తర్వాత అక్కడే ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి వెళ్లిపోయారు.

## సమర్థవంతంగా అసెంబ్లీ సమావేశాలు

సాక్షి, హైదరాబాద్: శాసనసభ సమావేశాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సీఎం కేసీఆర్ చేస్తున్న ప్రయత్నం ఫలితాలను ఇస్తోందని శాసనసభలో ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఇటీవల ప్రభుత్వ చీఫ్ విప్‌గా నియమితులైన వినయ్ భాస్కర్‌తో పాటు, విప్ రేగా కాంతారావు సోమవారం అసెంబ్లీ ఆవరణలో తమకు కేటాయించిన కార్యాలయాల్లో బాధ్యతలు స్వీకరించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల చట్టసభలకు తెలంగాణ అసెంబ్లీ ఆదర్శంగా నిలుస్తోందని వినయ్ అన్నారు. రాష్ట్ర అసెంబ్లీకి మరిన్ని పేరు ప్రఖ్యాతులు సాధించేలా సీఎం అప్పగించిన బాధ్యతను నెరవేరుస్తానని చెప్పారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వినయ్, రేగాలను శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్ అభినందించారు. వినయ్‌కు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఎంపీలు పసునూరి దయాకర్, బండ ప్రకాశ్ తదితరులు అభినందనలు తెలిపారు.

## 10 నుంచి లాసెట్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్

సాక్షి, హైదరాబాద్

ఎల్‌ఎల్‌బీలో ప్రవేశాల కోసం ఈనెల 10వ తేదీ నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్, వెబ్ ఆప్షన్ల నిర్వహణకు ప్రవేశాల కమిటీ చర్యలు చేపట్టింది. ఈ మేరకు సోమవారం ప్రవేశాల షెడ్యూలును జారీ చేసింది. అక్టోబరు 10, 11, 12 తేదీల్లో మూడేళ్ల ఎల్‌ఎల్‌బీలో ప్రవేశాల కోసం సర్టిఫికెట్ల వెరిఫికేషన్, వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవవచ్చని, 13న ఐదేళ్ల ఎల్‌ఎల్‌బీ, ఎల్‌ఎల్‌ఎంలో ప్రవేశాల కోసం విద్యార్థులు సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హాజరై, వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చని వెల్లడించింది. విద్యార్థులు 14న వెబ్ ఆప్షన్లు మార్చుకోవచ్చని తెలిపింది. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం హైదరాబాద్ కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూ, బషీర్‌బాగ్‌లోని నిజాం కాలేజీ, నారాయణగూడలోని కేశవ మెమోరియల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టరేట్‌లో హెల్ప్‌లైన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించింది. కౌన్సెలింగ్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను తమ వెబ్‌సైట్ (http://lawcetadm.tsche.ac.in)లో పొందవచ్చని తెలిపింది. కాగా, ప్రస్తుతం రాష్ట్రంలోని లా కాలేజీల్లో ప్రవేశాల కోసం బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుంచి ఇంకా అనుమతులు రాలేదు. అయితే ఇప్పటికే అనుమతులకు సంబంధించిన ప్రక్రియ పూర్తి కావచ్చినందున, అక్టోబరు 10వ తేదీలోగా అనుమతులు వస్తాయని ప్రవేశాల కమిటీ భావించింది. అందుకే సర్టిఫికెట్ల వెరిఫికేషన్, వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పిస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలోని 22 లా కాలేజీల్లో 4,132 సీట్లు ఉండగా.. అందులో మూడేళ్ల ఎల్‌ఎల్‌బీలో 2,830, ఐదేళ్ల ఎల్‌ఎల్‌బీలో 789, ఎల్‌ఎల్‌ఎంలో 513 సీట్లు ఉన్నాయి. కరీంనగర్‌లో ఈసారి ఒక కొత్త కాలేజీలో ప్రవేశాలకు అనుమతి ఇచ్చే అవకాశం ఉంది.

# ఐఎంఎస్ స్కాంలో మరొకరు అరెస్టు

**బెదిరింపుల కేసులో సురేంద్రనాథ్‌ని అరెస్టు చేసిన ఏసీబీ**



సురేంద్రనాథ్

సాక్షి, హైదరాబాద్: ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ (ఐఎంఎస్)లో అరెస్టులు కొనసాగుతున్నాయి. ఈ కేసులో ఇప్పటికే ఏడుగురు కీలక వ్యక్తులను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు అరెస్టు చేశారు. సోమవారం ముదిమెల సురేంద్రనాథ్ బాబును అరెస్టు చేశారు. తొలి నుంచి ఈ కేసులో డైరెక్టర్ దేవికారాణి, జాయింట్ డైరెక్టర్ పద్మల తర్వాత వెలుగులోకి వచ్చిన పేరు సీనియర్ అసిస్టెంట్ సురేంద్రనాథ్‌దే. సురేంద్రనాథ్‌ని అరెస్టు చేస్తామని ఆదివారం ఉదయమే ఏసీబీ అధికారులు ప్రకటించారు. గతంలో పటాన్‌చెరుకు చెందిన ఇన్‌చార్జ్ మెడికల్ ఆఫీసర్‌కు ఫోన్ చేసి ఖాళీ బిల్లులపై సంతకాలు చేయాలని బెదిరించిన కేసులో పోలీసులు వీరిపై ఐపీసీ 120–బీ, 109 ఆర్/డబ్ల్యూ, 34, 12, 13లలో పలు ఉప సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ బెదిరింపుల ఘటనకు సంబంధించి ఆడియో టేపులు మీడియాకు లీకైన విషయం తెలిసిందే.

**నిబంధనలకు విరుద్ధంగా..**

ఈ కేసులో ఏ–1గా ఉన్న ఐఎంఎస్ డైరెక్టర్ దేవికారాణి, జాయింట్ డైరెక్టర్ పద్మలకు రామచంద్రాపురం డిస్పెన్సరీలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న సురేంద్రనాథ్ బాబే ఈ స్కాంలో కీలకంగా వ్యవహరించాడు. వీరి వ్యవహారాలన్నీ అతడే చక్కబెడుతుండేవాడు. నకిలీ ఇండెంట్లు, వాటిపై ఫార్మాసిస్టులు, వైద్యుల సంతకాలు పెట్టించడంలో చురుగ్గా వ్యవహరించేవాడు. దీంతో సురేంద్రని నిబంధనలకు విరుద్ధంగా కేంద్ర కార్యాలయంలో విధుల్లోకి ఐఎంఎస్ డైరెక్టర్ దేవికారాణి తీసుకొచ్చారు. వాస్తవానికి అలా చేయాలంటే డిప్యుటేషన్, బదిలీ అయినా జరగాలి. రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా.. ఏకంగా డైరెక్టర్ అతన్ని ఇక్కడికి రప్పించడంతో ఈ వ్యవహారం తెలిసినా ఎవరూ కిమ్మనలేదు. ఇటు సురేంద్రనాథ్ ఐఎంఎస్ కార్యాలయానికి వచ్చాక నకిలీ, ఖాళీ, ముందు తేదీలతో వేసిన బిల్లులపై సంతకాలు చేయాలని పలు డిస్పెన్సరీలకు చెందిన వైద్యులు, ఫార్మాసిస్టులను బెదిరించాడు. ఇటీవల ఆ ఆడియో టేపులు బయటికొచ్చాయి. ఈఎస్‌ఐలో వెలుగుచూసిన భారీ కుంభకోణంలో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం హైదరాబాద్ నగర కమిటీ డిమాండ్ చేసింది. ఈ కుంభకోణంలో లోతుగా దర్యాప్తు చేయాలని ప్రభుత్వాన్ని కోరింది.

**Infrastructure Corporation of Andhra Pradesh Ltd.**
Under the Control of Department of Industries, Infrastructure, Investment & Commerce)
**GOVERNMENT OF ANDHRA PRADESH**

**Expression of Interest for Selection of Agency to determine salvage value for existing assets of M/s BIL at Kadapa**

Infrastructure Corporation of Andhra Pradesh (INCAP) under the control of Department of Industries, Investment, Infrastructure & Commerce, Government of Andhra Pradesh invites bids from interested agencies/Firms to provide services for Selection of Agency to determine salvage value for existing assets of existing industry/process equipment of M/s BIL at Kadapa. This EoI document can be downloaded from the website - www.incap.co.in. Interested Agencies are required to submit their proposals as per the schedule indicated below. Applicants may please note that all other details including any date extensions, clarifications, amendments, corrigendum etc., will be uploaded only on the above website and will not be published in News Papers.

**Schedule:**

| | |
|---|---|
| Availability of EoI document on website | 10:00 AM, 01.10.2019 (Tuesday) |
| Last date and time for submission of bids | 3:00 PM, 15.10.2019 (Tuesday) |
| Date & time for opening of bids | 4:00 PM, 15.10.2019 (Tuesday) |

**Contact:**
1. K.Krishnamoorthy, General Manager (Technical), INCAP
2. M.Ram Nagesh, Dy. General Manager (Technical), INCAP

O/o the Infrastructure Corporation of Andhra Pradesh, A Block, 1st floor, Sri Anjaneya Towers, Ibrahimpatnam- 521456, Email: incaphyd@incap.co.in; mobile : 9440358973/9121295901.

**Sd/- Sri Siddharth Jain, IAS.,**
**Chairman & Managing Director, INCAP**

DIPR Ro.No.162PP/CL/Advt/1/1/2019-20, Dt:30-09-2019

## ఆ ఆస్పత్రి రిజిస్ట్రేషన్ రద్దు

**హైకోర్టుకు తెలిపిన ప్రభుత్వం**

సాక్షి, హైదరాబాద్: కరీంనగర్‌లో అనుమతి లేకుండా నిర్మించిన భవనంలో నిర్వహిస్తున్న శ్రీవేంకటేశ్వర కిడ్నీ సెంటర్ విషయంలో చర్యలు తీసుకున్నట్లు ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. భవనంలోని ఐదో అంతస్తును సీజ్ చేసినట్లు, ఆస్పత్రి రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసినట్లు పేర్కొంది. కోర్టు ఆదేశాల్ని అమలు చేసేందుకు గడువు కావాలని ఆస్పత్రి యాజమాన్యం కోరిందని వివరించింది. దీంతో విచారణను దసరా సెలవుల తర్వాత విచారిస్తామని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్రసింగ్ చౌహాన్, న్యాయమూర్తి జస్టిస్ ఎ.అభిషేక్‌రెడ్డిలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. అనుమతి లేకుండా నిర్మించిన బహుళ అంతస్తుల భవనంలో శ్రీవేంకటేశ్వర కిడ్నీ సెంటర్‌ను నిర్వహిస్తున్నారని, ఏదైనా ప్రమాదం జరిగితే రోగుల పరిస్థితి ఏం కావాలంటూ సీహెచ్ లక్ష్మీ నర్సింహారావు, మరొకరు రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గతంలో సింగిల్ జడ్జి విచారించారు. చట్ట ప్రకారం భవనం చుట్టూ స్థలాన్ని వదలాలని, ఫైర్ సేఫ్టీ చర్యలు తీసుకోవాలని ఆదేశించిన కోర్టు కేసును మూసివేసింది. అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో పిటిషనర్ ధర్మాసనాన్ని ఆశ్రయించారు. ఐదో ఫ్లోర్ సీజ్ చేసినట్లు, ఆస్పత్రి రిజిస్ట్రేషన్ రద్దు చేసినట్లు ప్రభుత్వ న్యాయవాది చెప్పారు. హైకోర్టు ఆదేశాల్ని అమలు చేసేందుకు గడువు కోరడంతో విచారణ వాయిదా పడింది.

## పారిశుధ్యంలో తెలంగాణ టాప్

**100 శాతం ఓడీఎఫ్ సాధించిన రాష్ట్రంగా గుర్తింపు!**

సాక్షి, హైదరాబాద్: మహాత్మాగాంధీ 150వ జయంతి సందర్భంగా పారిశుధ్యం అంశంలో ముందు వరుసలో నిలిచేందుకు తెలంగాణ సిద్ధమైంది. గత ఐదేళ్ల కాలంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా 30.75 లక్షల మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తిచేసింది. గ్రామీణ ప్రాంతాల్లో బహిరంగ మల విసర్జనకు చెల్లుచీటీ పలికేలా పల్లెసీమల్లో ఇంటింటికీ మరుగుదొడ్ల నిర్మాణాలు ఊపందుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చొరవ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్లు, పీఆర్ అధికారులు, సిబ్బంది కృషి ఫలితంగా కేంద్ర ప్రభుత్వ జాబితాలో 100 శాతం ఓడీఎఫ్ సాధించిన రాష్ట్రంగా గుర్తింపు పొందనుంది. ఆక్టోబర్ 2 కల్లా బహిరంగ విసర్జన లేని రాష్ట్ర సాధన లక్ష్యాన్ని సాధించింది. 2011 జనాభా లెక్కల ప్రకారం వ్యక్తిగత మరుగు దొడ్లు లేని ఇళ్లను గుర్తించి తదనుగుణంగా నిధులు మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టేలా నిర్ణయం తీసుకున్నారు. ఫలితంగా రాష్ట్రం వంద శాతం ఓడీఎఫ్ సాధించిన రాష్ట్రంగా కేంద్ర ప్రభుత్వ జాబితాలో చోటు సంపాదించింది.

**లక్ష్యసాధన ఇలా...**

గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత పెంపొందించేందుకు ప్రస్తుతం చేపడుతున్న 30 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 51,699 మరుగుదొడ్లను నిర్మించారు. తెలంగాణ ఏర్పడే నాటికి మరుగుదొడ్ల వినియోగంలో 28.42 శాతంగా ఉన్న మన రాష్ట్రం, 2017–18లో 83.93 శాతం వృద్ధిని సాధించింది. ఈ ఏడాది ఆగస్టు నాటికి కేంద్రస్థాయిలో 94.59 శాతంలో ఉన్న తెలంగాణ, స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా అక్టోబర్ 2 వరకు 100 శాతం సాధించిన జాబితాలో చోటు సంపాదించింది.

# ‘మహా’ పొత్తు కుదిరింది

**మహారాష్ట్ర ఎన్నికల్లో కలసి పోటీ చేయనున్న బీజేపీ, శివసేన**

**ముంబై:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, శివసేన కలిసి పోటీ చేయనున్నాయి. సీట్ల సర్దుబాటుపై అవగాహనకు వచ్చామని, ఏ పార్టీ ఎన్ని స్థానాల్లో పోటీ చేస్తుందనేది ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, శివసేన అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే ప్రకటిస్తారని బీజేపీ నేత చంద్రకాంత్ పాటిల్ సోమవారం ప్రకటించారు. తమ కూటమిలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా, రాష్ట్రీయ సమాజ్ పక్ష్, శివ సంగ్రామ్ సంఘటన్, రైతు క్రాంతి సేన కూడా ఉన్నాయని శివసేన నేత సుభాష్ దేశాయ్ చెప్పారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని శివసేన నేత, ఉద్ధవ్ ఠాక్రే పెద్ద కుమారుడు ఆదిత్య ఠాక్రే ప్రకటించారు. ఠాక్రే కుటుంబం నుంచి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్న తొలి వ్యక్తి ఆదిత్య ఠాక్రేనే కావడం విశేషం. ముంబైలోని వర్లి స్థానం నుంచి పోటీ చేయనున్నట్లు ఆదిత్య వెల్లడించారు. వర్లి సేన బలంగా ఉన్న స్థానాల్లో ఒకటి. 1966లో బాల్ ఠాక్రే శివసేనను స్థాపించినప్పటి నుంచి ఆ కుటుంబసభ్యులెవరూ ఎన్నికల్లో పోటీ చేయలేదు. రాజ్యాంగ పదవులు పొందలేదు. మహారాష్ట్ర నవ నిర్మాణ సేన చీఫ్ రాజ్ ఠాక్రే (బాల్ ఠాక్రే సోదరుడి కుమారుడు) 2014 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్నారు కానీ తరువాత మనసు మార్చుకున్నారు. ఎక్కువ స్థానాల్లో శివసేన గెలిస్తే ఆదిత్య ఠాక్రే సీఎం అవుతారని సేన వర్గాలు చెబుతున్నాయి. ఒక శివసైనికుడిని సీఎం చేస్తానని తన తండ్రి దివంగత బాల్ ఠాక్రేకు హామీ ఇచ్చానని శనివారం ఉద్ధవ్ ఠాక్రే ప్రకటించడం గమనార్హం. 2014 ఎన్నికల్లో బీజేపీ, శివసేన వేర్వేరుగా పోటీ చేశాయి. ఫలితాల అనంతరం అదే సంవత్సరం డిసెంబర్‌లో బీజేపీ ప్రభుత్వంలో శివసేన చేరింది.


ఉద్ధవ్ ఠాక్రే ఫడ్నవీస్ రాజ్ ఠాక్రే

### ఎంఎన్ఎస్ పోటీ

ఈ ఎన్నికల్లో మహారాష్ట్ర నవ నిర్మాణ సేన పోటీ చేస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు రాజ్‌ఠాక్రే ప్రకటించారు. ‘ఈ ఎన్నికల్లో పోటీ చేస్తాం. గెలుస్తాం’ అని ఆయన సోమవారం ప్రకటించారు. ఎన్ని స్థానాల్లో పోటీ చేయనున్నది ఆయన ప్రకటించలేదు. కానీ సుమారు 125 సీట్లలో ఎంఎన్ఎస్ పోటీ చేయొచ్చని ఆ పార్టీ నేత ఒకరు తెలిపారు. ముంబై, పుణె, నాసిక్, థానె, పాల్ఘార్.. తదితర పట్టణ ప్రాంతాల్లోనే ఆ పార్టీ బరిలో నిలిచే అవకాశముంది. అయితే, ఆదిత్య ఠాక్రే పోటీ చేస్తున్న ముంబైలోని వర్లి స్థానంలో ఎంఎన్ఎస్ అభ్యర్థిని నిలుపుతుందా? అనేది ఆసక్తికరంగా మారింది.

# హరియాణా బరిలో కుస్తీ వీరులు

**78 మంది పేర్లతో బీజేపీ జాబితా**

**న్యూఢిల్లీ:** హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ సోమవారం ప్రకటించింది. ముఖ్యమంత్రి ఖట్టర్ సహా 78 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. వారిలో ఇటీవలే పార్టీలో చేరిన రెజ్లర్ బబిత ఫొగాట్, భారత హాకీ జట్టు మాజీ కెప్టెన్ సందీప్ సింగ్, ఒలింపిక్స్‌లో పతకం గెలిచిన రెజ్లర్ యోగేశ్వర్ దత్ ఉన్నారు. వీరిలో బబిత దాద్రి నుంచి, సందీప్ సింగ్ పెహోవా నుంచి, యోగేశ్వర్ బరోడా నుంచి పోటీ చేస్తారు. సీఎం ఖట్టర్ మళ్లీ కర్నాల్ స్థానాన్నే ఎంచుకున్నారు. ఇద్దరు మంత్రులు విపుల్ గోయల్, నర్బీర్ సింగ్ సహా ఏడుగురు ఎమ్మెల్యేలను పక్కనబెట్టారు. ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ నుంచి ఈ మధ్యే బీజేపీలోకి వచ్చిన పలువురు నేతలకు స్థానం దక్కింది. వారిలో ఎక్కువమంది సిట్టింగ్ ఎమ్మెల్యేలే కావడం విశేషం. బీజేపీ ప్రకటించిన 78 మంది అభ్యర్థుల్లో 9 మంది మహిళలు, ఇద్దరు ముస్లింలు ఉన్నారు. రాష్ట్ర బీజేపీ చీఫ్ సుభాష్ బరాల తొహాన నుంచి బరిలో నిలవనున్నారు. జాట్ నేత దేవీలాల్ మనవడు ఆదిత్య దేవీలాల్ దబ్వాల్ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ అక్టోబర్ 4. లోక్‌సభ ఎన్నికల్లో ఘోర పరాజయంతో బలహీన పడిన కాంగ్రెస్ గట్టి పోటీ ఇవ్వలేని పరిస్థితుల్లో మళ్లీ గెలుపు సులభమేనని బీజేపీ భావిస్తోంది.


బబిత ఫొగాట్ యోగేశ్వర్ దత్

### శునకాల సర్ఫింగ్


అమెరికా కాలిఫోర్నియాలోని హంటింగ్టన్ బీచ్‌లో సర్ఫ్ డాగ్ పోటీలో గెలుపొందిన శునకాలు ఫెయిత్, రస్టీ వాల్

# ప్రపంచం భారత్ వైపు చూస్తోంది!

- శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఐఐటీ విద్యార్థుల కృషి అమోఘం
- ఐఐటీ మద్రాస్‌లో ప్రధాని మోదీ

**చెన్నై:** భారత్ వైపు ప్రపంచం ఒక ఆశావహ దృక్పథంతో చూస్తోందని, భారతీయ యువత శక్తి సామర్థ్యాలపై ప్రగాఢ విశ్వాసం చూపుతోందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. ‘అమెరికా పర్యటన నుంచి రెండు రోజుల క్రితమే తిరిగొచ్చాను. అక్కడ పలు దేశాల అధినేతలతో, బిజినెస్ లీడర్లతో, పెట్టుబడిదారులతో భేటీ అయ్యాను. ప్రతీ భేటీలోనూ ఒకటి ప్రత్యేకంగా నాకు కనిపించింది. అది భారత్ పట్ల సానుకూల ధోరణి.. భారతీయ యువత సామర్థ్యంపై నమ్మకం’ అని వివరించారు. చెన్నైలో ఆదివారం జరిగిన ఐఐటీ మద్రాసు 56వ స్నాతకోత్సవంలో ప్రధాని ప్రసంగించారు. ‘ప్రపంచమంతా వినూత్న అవకాశాల దేశంగా భారత్ వైపు చూస్తున్న తరుణంలో మీరు ఈ కాలేజ్ నుంచి డిగ్రీతో బయటకు వెళ్తున్నారు. ఇప్పుడు మీ ముందు ఎన్నో అవకాశాలున్నాయి. వాటిని ఉపయోగించుకోండి. కానీ మీకు నాదో విన్నపం. ఎక్కడ ఉన్నా, ఏ వృత్తిలో ఉన్నా.. మీ మాతృదేశ అవసరాలను గమనించండి. మీ పని, మీ ఆవిష్కరణ, మీ పరిశోధన మీ సోదర భారతీయుడికి ఎలా ఉపయోగపడుతుందని ఆలోచిస్తూ ఉండండి’ అని విద్యార్థులను కోరారు. సైన్స్, టెక్నాలజీ, నూతన ఆవిష్కరణల్లో భారతీయులు ప్రపంచవ్యాప్తంగా తమదైన ముద్ర వేశారన్నారు. వారిలో మీ సీనియర్ల పాత్ర చాలా కీలకమని ఐఐటీ విద్యార్థులకు గుర్తు చేశారు. సివిల్ సర్వీసెస్ పరీక్షల్లోనూ ఐఐటీ విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్తీర్ణులవుతున్నారని, ఈ విషయం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని, ఈ విధంగా కూడా దేశాభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ‘కార్పొరేట్ ప్రపంచంలోనూ మీరున్నారు. దేశాభివృద్ధిలో మీ పాత్ర కీలక’మన్నారు. ‘కాలేజ్ లైఫ్‌ను ఇకపై మీరు కోల్పోతున్నారు. ఇక ఖరీదైన పాదరక్షలను మీరు కొనుక్కోవచ్చు’ అని చమత్కరించారు. ఐఐటీ మద్రాసు క్యాంపస్‌లోకి వచ్చి ఖరీదైన దుస్తులు, పాదరక్షలు, వస్తువులు ఎత్తుకుపోతున్న కోతుల బెడదను ఉద్దేశించి మోదీ అలా వ్యాఖ్యానించారని కాలేజీ వర్గాలు తెలిపాయి. గృహావసరాలకు వాడుతున్న నీటిని పునర్వినియోగించడంపై, ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్‌కు పర్యావరణ హిత ప్రత్యామ్నాయాన్ని కనుగొనడంపై పరిశోధనలు చేయాలని విద్యార్థులకు మోదీ సూచించారు. అలాగే, విద్యార్థులు ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయొద్దని, ఫిట్‌నెస్ పైన దృష్టిపెట్టాలని కోరారు. అంతకుముందు ‘సింగపూర్, ఇండియా హ్యాకథాన్ 2019’ విజేతలకు మోదీ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రపంచ అవసరాలను తీర్చగల సాంకేతిక ఆవిష్కరణలను భారత్ రూపొందించగలదన్నారు. పాఠశాలల నుంచి కళాశాలల వరకు అన్ని చోట్ల.. ఆవిష్కరణలను ప్రోత్సహించే వ్యవస్థ మన దగ్గర ఉందన్నారు.


ఐఐటీ మద్రాస్ స్నాతకోత్సవంలో ప్రధాని మోదీకి జ్ఞాపికను అందజేస్తున్న ఐఐటీ డైరెక్టర్ రామమూర్తి

### అమెరికాలో తమిళం ప్రతిధ్వనిస్తోంది

**చెన్నై:** చెన్నై పర్యటనలో భాగంగా అక్కడి ప్రజలను వణక్కం(నమస్కారం) అంటూ తమిళంలో పలకరించారు. బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని అక్కడ తమిళంలో ఓ వాక్యం పలికారు. ‘చెన్నై ప్రజలను కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉంది’ అని తమిళంలో అని కార్యకర్తలను ఉత్తేజపరిచారు. ఆ కార్యక్రమంలోనూ, తర్వాత ఐఐటీ మద్రాసు స్నాతకోత్సవంలోనూ తమిళంపై మోదీ ప్రశంసలు కురిపించారు. అమెరికా అంతా తమిళం ప్రతిధ్వనిస్తోందని ఇటీవలి అమెరికా పర్యటనలో తనకు స్పష్టమైందన్నారు. చెన్నై ఇచ్చిన ఆతిథ్యం అద్భుతంగా ఉందన్నారు. ముఖ్యంగా ఇడ్లీ, సాంబారు, వడ, దోస చాలా బావున్నాయన్నారు. న్యూయార్క్‌లో ఐరాస వేదికపై నుంచి ప్రసంగించిన సమయంలోనూ తమిళ భాషను ప్రధాని ప్రస్తావించారు. ప్రపంచంలోనే అత్యంత పురాతన భాష తమిళమని పేర్కొన్నారు. ప్రసిద్ధ తమిళ కవి కనియన్ పూంగుండ్రనర్ కవితా పంక్తిని కూడా ఉటంకించారు. దేశానికి ఒక జాతీయ భాషగా హిందీ ఉండాలన్న అమిత్‌షా వ్యాఖ్యలకు నష్టపరిహారంగా మోదీ తమిళబాట పట్టారని విశ్లేషకుల అంచనా.

### ఇస్లామోఫోబియా పోగొట్టేందుకు టీవీ చానల్

**ఇస్లామాబాద్:** పశ్చిమదేశాల్లో ముస్లింలకు సంబంధించిన అంశాలతోపాటు ఇస్లాం అంటే ఉన్న భయాన్ని పోగొట్టేందుకు పాకిస్తాన్, మలేసియా, టర్కీ కలిసి బీబీసీ తరహా ప్రత్యేక టీవీ చానల్‌ను ప్రారంభించనున్నాయి. ఇటీవలి ఐరాస సమావేశాల్లో ప్రసంగించిన పాక్ ప్రధాని ఇమ్రాన్ ఈ విషయం ప్రకటించడం తెల్సిందే. ఇంగ్లిష్‌లో ప్రసారమయ్యే టీవీ చానెల్‌తోపాటు సంయుక్తంగా సినిమాలు, వెబ్ సిరీస్‌లను నిర్మిస్తారు. ఈ ప్రాజెక్టుపై చర్చలు జరుగుతున్నా.. చానల్‌ను ఎప్పుడు ప్రారంభించేదీ ఇంకా నిర్ణయించలేదు.

### జస్టిస్ తహిల్ రమణిపై సీబీఐ విచారణ

**సాక్షి ప్రతినిధి, చెన్నై:** ఇటీవలే మద్రాసు హైకోర్టు చీఫ్ జస్టిస్ పదవికి రాజీనామా చేసిన జస్టిస్ తహిల్ రమణిపై సుప్రీంకోర్టు సీబీఐ విచారణకు అనుమతించింది. ఆమెపై వచ్చిన అవినీతి ఆరోపణలకు ఈ నిర్ణయం తీసుకుంది. చెన్నైలోని సెమ్మంజేరి, తిరువిడందైలలో ఆమె జూన్, జూలైలో రూ.3.18 కోట్లతో రెండు అపార్టుమెంట్లు కొనుగోలు చేశారు. ఈ కొనుగోలు వెనుక అవినీతి జరిగినట్లు ఆరోపిస్తూ ఇటీవల ఇంటెలిజెన్స్ బ్యూరో, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి నివేదికను సమర్పించింది. నివేదిక ఆధారంగా విచారణ జరపాల్సిందిగా సీబీఐకి కోర్టు అనుమతులు మంజూరు చేసింది.

### 1994 తర్వాత ఇదే అత్యధిక వర్షపాతం

**న్యూఢిల్లీ:** దేశంలో పలుచోట్ల భారీవర్షాలు కురుస్తున్నాయి. సోమవారంతో రుతుపవనాల సీజన్ ముగిసినప్పటికీ వర్షాలు మాత్రం ఆగడంలేదని భారత వాతావరణ శాఖ తెలిపింది. 1994 నుంచి ఇప్పటి వరకు కురిసిన వర్షాల్లో ఇదే అత్యధికమని తెలిపింది. రుతుపవనాలు వెనక్కు వెళ్లిపోవడంలో ఎక్కువ ఆలస్యం జరిగిన సీజన్ ఇదే కావొచ్చని అభిప్రాయపడింది. వాతావరణ శాఖకు మొత్తం 36 సబ్ డివిజన్లు ఉండగా అందులో పశ్చిమ మధ్యప్రదేశ్, సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసినట్లు వెల్లడించింది. రావాల్సిన సమయం కంటే రుతుపవనాలు లేటుగా వచ్చి జూన్‌లో 33 శాతం లోటు వర్షపాతం నమోదు చేశాయి. అయితే జూలైలో 33 శాతం అధిక వర్షపాతం, ఆగస్టులో 15 శాతం అధిక వర్షపాతంతో తిరిగి పుంజుకున్నాయి. దీర్ఘకాల సగటు (ఎల్‌పీఏ) ప్రకారం ఈ సీజన్‌లో 110 శాతం వర్షం కురిసింది. 1961 నుంచి 2010 వరకు ఉన్న ఎల్‌పీఏ ప్రకారం ఇది 88 సెంటీమీటర్లుగా ఉంది. ఆగస్టులో 115 శాతం ఎల్పీఏ నమోదైంది. జూన్‌లో లోటు వర్షపాతం నమోదైనప్పటికీ అత్యధిక శాతం వర్షం కురవడం 1931 తర్వాత ఇదే ప్రథమం.

# ఇక దాగుడుమూతలుండవ్!

**ఆర్మీ చీఫ్ బిపిన్ రావత్ వ్యాఖ్య**

**న్యూఢిల్లీ:** పాకిస్తాన్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడనంత కాలమే నియంత్రణ రేఖ(ఎల్‌వోసీ)కు కట్టుబడి ఉంటామని, దానిని దాటి వెళ్లడం భారత్‌కు ఏమాత్రం కష్టం కాదనే విషయాన్ని పాక్‌కు సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా హెచ్చరికలు పంపామని ఆర్మీచీఫ్ జనరల్ బిపిన్ రావత్ వ్యాఖ్యానించారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన.. ‘ఇకపై దాగుడుమూతల ఆటలు ఉండబోవు. భారత్ తలుచుకుంటే సైన్యం, వైమానిక దళం ఏదైనా కావచ్చు లేదా ఈ రెండింటికీ సరిహద్దులు దాటి వెళ్లి దాడి చేసే సామర్థ్యముంది. ఈ విషయాన్ని 2016లో సర్జికల్ స్ట్రైక్స్ రూపంలో చూపించాం’అని తెలిపారు. ఉగ్రవాదానికి మద్దతునిస్తున్న పాక్ భారత్‌పై జిహాద్‌కు పిలుపునిచ్చిందని ఆరోపించారు. సీమాంతర ఉగ్రవాదానికి ప్రోత్సాహం ఇవ్వడం పాక్ విధానంగా మారిందన్నారు. యుద్ధం మొదలైతే అది అణు యుద్ధానికి దారి తీస్తుందంటూ పాక్ ప్రధాని ఇమ్రాన్ చేస్తున్న హెచ్చరికలపై ఆయన స్పందిస్తూ.. యుద్ధాలను నివారించడానికే అణ్వాయుధాలు తప్ప పోరాటం కోసం కాదని తెలుసుకోవాలన్నారు. ‘అణ్వాయుధాలు ప్రయోగిస్తామంటూ చేసే ప్రకటనలను అర్థం చేసుకోవడం కష్టం. ఇలాంటి సందర్భాల్లో అణ్వస్త్రాలను ప్రయోగించడానికి అంతర్జాతీయ సమాజం అంగీకరిస్తుందా? వ్యూహాత్మకమైన అణ్వాయుధాలను ఎప్పుడు, ఎందుకు ఉపయోగించాలో అవగాహన లేని వారే ఇలాంటి ప్రకటనలు చేస్తుంటారు’అని జనరల్ రావత్ పేర్కొన్నారు. కశ్మీర్ వాతావరణాన్ని చెడగొట్టేందుకు పాక్ పాల్పడే కుయుక్తులను సాగనీయమన్నారు. కశ్మీరీ యువతను నిర్బంధించినట్లు పాక్ చేస్తున్న ఆరోపణలపై ఆయన .. హింసాత్మక చర్యలకు పాల్పడే వారు, రాళ్లు రువ్వే వారినే అదుపులోకి తీసుకున్నాం. వారిలో చాలామందిని ఇప్పటికే విడిచిపెట్టాం’అని తెలిపారు. కశ్మీర్‌పై కేంద్రం తీసుకున్న నిర్ణయం తమ మంచికేనని చాలా మంది భావిస్తున్నారన్నారు.



### మరో ‘బాలాకోట్’కు రెడీ

**వాయుసేన నూతన చీఫ్**



**న్యూఢిల్లీ:** భారత్–పాక్ సరిహద్దుల్లోని పరిస్థితులపై భారత వాయు సేన(ఐఏఎఫ్) ఎప్పటికప్పుడు సమీక్షిస్తోందని, అవసరమైతే బాలాకోట్ తరహాలో మరో వైమానిక దాడికి దిగేందుకు సైతం సిద్ధంగా ఉన్నామని ఐఏఎఫ్ నూతన ఎయిర్ చీఫ్ మార్షల్ రాకేశ్ కుమార్ సింగ్ భదౌరియా వెల్లడించారు. ప్రభుత్వం ఆదేశిస్తే ఎలాంటి ఆపరేషన్లు అయినా చేపడతామని తెలిపారు. అంతకుముందు భారత వాయుసేనలో 26వ ఎయిర్ చీఫ్ మార్షల్‌గా సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. సెప్టెంబర్ 30న పదవీ విరమణ పొందిన చీఫ్ బీఎస్ ధనోవా స్థానంలో రాకేశ్ బాధ్యతలు స్వీకరించారు.



### బ్రహ్మోస్ పరీక్ష సక్సెస్

**బాలాసోర్:** సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్‌ను భారత్ విజయవంతంగా పరీక్షించింది. ఒడిశాలోని బాలాసోర్ జిల్లా చాందీపూర్ బేస్ వద్ద సోమవారం ఉదయం 10:20 గంటలకు ఈ క్షిపణి ప్రయోగం జరిగింది. భూఉపరితలంపై 290 కిలోమీటర్ల పరిధిలో ఉన్న లక్ష్యాలను ఛేదించగలగడం దీని ప్రత్యేకత. ఈ క్షిపణిని రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ), బ్రహ్మోస్ ఏరోస్పేస్ కలిసి సంయుక్తంగా స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించాయి. దీన్ని భూమి మీద నుంచి, సముద్రతలంపై నుంచి ప్రయోగించవచ్చు. క్షిపణి ప్రయోగం విజయవంతం కావడంతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆ రెండు సంస్థలకు అభినందనలు తెలిపారు. డీఆర్‌డీఓ చైర్మన్ సతీష్ రెడ్డి అభినందనలు తెలిపారు.

### నేటి నుంచి ‘370 రద్దు’ వ్యాజ్యాల విచారణ

**న్యూఢిల్లీ:** కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దును సవాలు చేస్తూ దాఖలైన అన్ని వ్యాజ్యాలను సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీ చేసింది. ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం మంగళవారం నుంచి ఈ కేసుల విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. జస్టిస్ ఎన్.వి.రమణ నేతృత్వంలోని జస్టిస్ ఎస్‌కే కౌల్, జస్టిస్ ఆర్. సుభాష్ రెడ్డి, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్‌ల రాజ్యాంగ ధర్మాసనం ఈ కేసులను విచారిస్తుంది. ఆర్టికల్ 370 రద్దుతోపాటు, కేంద్రపాలిత ప్రాంతంగా లడాఖ్‌ను ప్రకటించడంపై కూడా నేషనల్ కాంగ్రెస్‌తోపాటు పలు ఇతర సంస్థలు సవాలు చేసిన విషయం తెలిసిందే.

# మోదీని కాదని మన్మోహన్‌కు..

**కర్తార్‌పూర్ కారిడార్ ప్రారంభోత్సవ ఆహ్వానంపై పాక్**

**ఇస్లామాబాద్:** భారత్, పాకిస్తాన్ మధ్య ఒక మైలురాయిగా భావించే కర్తార్‌పూర్ కారిడార్ ప్రారంభోత్సవానికి భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను ఆహ్వానించాలని పాక్ నిర్ణయించింది. ఈ విషయాన్ని పాక్ విదేశాంగ మంత్రి ఖురేషి ఒక వీడియో సందేశంలో చెప్పారు. పాకిస్తాన్‌లోని కర్తార్‌పూర్‌లో దర్బార్ సాహిబ్, పంజాబ్ జిల్లా గురుదాస్‌పూర్‌లో డేరాబాబా నానక్‌ను కలిపే ఈ కారిడార్‌తో భారత్‌లో సిక్కు యాత్రికులు వీసా అనుమతులు లేకుండా కర్తార్‌పూర్ సందర్శించవచ్చును. ఈ సందర్శన కర్తార్‌పూర్ గురుద్వారాకు మాత్రమే పరిమితం. సిక్కు మత వ్యవస్థాపకుడు బాబా గురునానక్ 550వ జయంతి నవంబర్12న ఉన్న నేపథ్యంలో నవంబర్ 9న ఈ కారిడార్‌ను ప్రారంభించాలని పాక్ నిర్ణయించింది. భారత ప్రధాని మోదీకే ఈ ఆహ్వానం అందాల్సి ఉన్నా కశ్మీర్‌పై ఆర్టికల్ 370 రద్దు కారణంగా మోదీపై ఇమ్రాన్ గుర్రుగా ఉన్నారు. దీంతో మోదీని కాదని మన్మోహన్‌ను ఆహ్వానించాలని పాక్ నిర్ణయించింది. ‘మన్మోహన్ మతపరమైన విశ్వాసాలు ఉన్నవారు. పాకిస్తాన్‌లో ఆయనకు ఎంతో గౌరవం ఉంది. సిక్కు మతానికి చెందిన ఆయనను ఆహ్వానించడమే అన్ని విధాల సముచితం’ అని ఖురేషి తమ నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. అయితే మన్మోహన్ సింగ్ ఈ కార్యక్రమానికి వెళతారా అన్నది సందేహమే. ఎందుకంటే పదేళ్లు ప్రధానిగా ఉన్నప్పుడు కూడా ఆయన ఎప్పుడూ పాక్‌లో అడుగుపెట్టలేదు. ఆహ్వానం అందితే మన్మోహన్ దానిని తిరస్కరించే అవకాశాలే ఎక్కువని కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.



# దైవదర్శనానంతరం మృత్యుకౌగిలికి..

**గుజరాత్‌లో రోడ్డు ప్రమాదంలో 21 మంది మృతి**

**అహ్మదాబాద్:** దేవున్ని దర్శించుకొని, ఇంటికి తిరుగు ప్రయాణమైన వారిని మృత్యువు కాటేసింది. వర్షం కారణంగా గుజరాత్‌లోని బనస్కాంత జిల్లాలో ప్రైవేటు సూపర్ లగ్జరీ బస్సు అదుపు తప్పి ప్రమాదం చోటు చేసుకుంది. సోమవారం సాయంత్రం జరిగిన ఈ దుర్ఘటనలో 21 మంది మృతి చెందగా, 53 మంది గాయాలపాలయ్యారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ సందీప్ సగాలే, ఎస్పీ రజియన్‌లు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్రేన్ సహాయంతో బస్సును వెలికి తీసి బాధితులను పాలంపూర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన 53 మందిలో 35 మంది పరిస్థితి విషమంగా ఉందని కలెక్టర్ తెలిపారు. బాధితులకు చికిత్స అందించడానికి, పోస్ట్‌మార్టం కోసం వేరే చోట్ల నుంచి వైద్యులను రప్పించినట్లు తెలిపారు. బాధితులంతా ఆనంద్ తాలూకాలోని అంక్లావ్ గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. అంబాజీ దేవాలయాన్ని సందర్శించి తిరిగి వస్తున్న సమయంలో ఈ దుర్ఘటన జరిగినట్లు ఆయన స్పష్టం చేశారు. గత జూలైలో ఇదే స్థలంలో ఓ వాహనం బోల్తాపడి తొమ్మిది మంది మరణించారు.



### ప్రాణహాని ఉందన్న ఉగ్ర సయీద్

**లాహోర్:** అంతర్జాతీయ ఉగ్రవాది, ముంబై దాడుల సూత్రధారి హఫీజ్ సయీద్ కేసును గుజ్రాన్‌వాలా కోర్టు నుంచి లాహోర్ కోర్టుకు బదిలీ చేశారు. ఉగ్ర నిధులు సేకరించారన్న ఆరోపణతో హఫీజ్‌ను పాక్ ప్రభుత్వం అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన్ను గుజ్రాన్‌వాలాకు 80 కిలోమీటర్ల దూరంలోని కోట్ లఖ్‌పట్ జైల్లో ఉంచుతున్నారు. విచారణ ఎదుర్కోవాల్సిన ప్రతిసారి ఆయన గుజ్రాన్‌వాలాకు ప్రయాణించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో హఫీజ్‌కు ప్రాణహాని ఉందంటూ ఆయన తరఫు న్యాయవాది ఏకే డోగర్ కోర్టుకు నివేదించారు. దీనిపై ప్రభుత్వం తరఫు న్యాయవాది అభ్యంతరాలు లేవనెత్తకపోవడంతో, కేసును లాహోర్ కోర్టుకు బదిలీ చేస్తున్నట్లు జడ్జి తెలిపారు.



డిప్యూటీ సీఎం సుశీల్ మోదీ(కుడివైపు చివర) కుటుంబసభ్యుల్ని రబ్బర్ బోట్‌లో తరలిస్తున్న దృశ్యం

# డిప్యూటీ సీఎం నివాసం జలదిగ్బంధం

- బిహార్‌లో రబ్బరు బోట్లలో సురక్షిత ప్రాంతాలకు తరలింపు
- వర్షాల ధాటికి దేశంలో157 మంది మృతి

**న్యూఢిల్లీ:** ఎడతెగకుండా కురుస్తున్న వర్షాలతో బిహార్, ఉత్తరప్రదేశ్‌లోని చాలా ప్రాంతాలు ఇంకా జలదిగ్బంధంలోనే ఉన్నాయి. దేశవ్యాప్తంగా వర్షాల కారణంగా మృతి చెందిన వారి సంఖ్య సోమవారానికి 157కు చేరుకుంది. గత వారం రోజుల్లో అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో 111 మంది, బిహార్‌లో 27 మంది చనిపోగా.. గుజరాత్, జార్ఖండ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, రాజస్తాన్‌లలో కలిపి 19 మంది మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. బిహార్ రాజధాని పట్నాలో కుండపోత వానలతో డిప్యూటీ సీఎం సుశీల్ మోదీ అధికార నివాసం సోమవారం జల దిగ్బంధంలో చిక్కుకుంది. దీంతో ఆయనతోపాటు కుటుంబసభ్యులను పోలీసులు రబ్బర్‌బోట్‌లో సురక్షిత ప్రాంతానికి తరలించారు. పట్నాలోని చాలా ప్రాంతాలు మూడు రోజులుగా నీటిలోనే నానుతున్నాయి. వానల తీవ్రత దృష్ట్యా యూపీ ప్రభుత్వం అధికారుల సెలవులు రద్దు చేసింది. బలియా జిల్లా జైలులోకి వరద ప్రవేశించడంతో 900 మంది ఖైదీలను వేరే జైళ్లకు తరలించారు.

### చిదంబరానికి హైకోర్టు బెయిల్ నో



**న్యూఢిల్లీ:** ఐఎన్ఎక్స్ మీడియా అవినీతి కేసులో నిందితుడిగా ఉన్న మాజీ ఆర్థిక మంత్రి చిదంబరంకు ఢిల్లీ హైకోర్టు బెయిల్ నిరాకరించింది. బెయిల్‌పై బయటకు వస్తే కేసుకు సంబంధించిన సాక్ష్యాలను ప్రభావితం చేసే అవకాశం లేదని రూఢీకా లేదని హైకోర్టు జడ్జి జస్టిస్ సురేశ్ కైత్ అభిప్రాయపడ్డారు. సీబీఐ దర్యాప్తు ముమ్మరంగా ఉన్న సమయంలో చిదంబరం బెయిల్‌కి దరఖాస్తు చేసుకున్నారని కోర్టు గుర్తుచేసింది. చిదంబరం సాక్ష్యాధారాలను ప్రభావితం చేయగలరన్న సీబీఐ అభిప్రాయంతో కోర్టు ఏకీభవించింది. సాక్ష్యాధారాలను ధ్వంసం చేసే ప్రమాదం ఉన్నదనీ, సాక్షులను ప్రభావితం చేస్తారనీ, విదేశాలకు వెళ్లిపోయే ప్రమాదం ఉన్నదన్న అంశాలపై ఆధారపడి చిదంబరంకు హైకోర్టు బెయిల్ నిరాకరించింది.

సాక్షి
మంగళవారం, అక్టోబర్, 1

# మోదీ మేల్కొలుపు

ప్రపంచ దేశాల అత్యున్నత వేదిక ఐక్యరాజ్యసమితిలో శుక్రవారంనాడు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రసంగం, ఆ తర్వాత పాకిస్తాన్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ చేసిన ఉపన్యాసం గమనించాక ఉపఖండంలో ఉద్రిక్తతలు ఎందుకున్నాయో, ఈ స్థితికి కారకులెవరో అన్ని దేశాలకూ అర్థమై ఉంటుంది. మోదీ 20 నిమిషాలు చేసిన ప్రసంగంలో అభివృద్ధి దిశగా మన దేశం చేస్తున్న కృషి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మొదలుకొని భూగోళంపై వాతావరణ మార్పులు కలగ జేస్తున్న ప్రభావం వరకూ ఎన్నో అంశాలను స్పృశించారు. ఉగ్రవాదం వల్ల ప్రపంచానికి కలగబోయే ముప్పేమిటో హెచ్చరించారు. దాన్ని కూకటివేళ్లతో పెకిలించటానికి అన్ని దేశాలూ సమష్టిగా కదలవలసిన అవసరం గురించి నొక్కిచెప్పారు. అందుకు భిన్నంగా ఇమ్రాన్‌ఖాన్ ప్రసంగంలో నెత్తురుటేర్లు, అణుయుద్ధం తదితరాలన్నీ ఉన్నాయి. ఇలా ఆద్యంతమూ బెదిరింపులతో కాలక్షేపం చేశాక ప్రపంచవ్యాప్తంగా 'ఇస్లామోఫోబియా' వ్యాపించిందని వాపోయారు. ఉగ్రవాదులు, వారికి మద్దతుగా నిలుస్తున్నవారు తమ విధ్వంసకార్యకలాపాలకూ, విచ్ఛిన్నకర చర్యలకూ మతం ముసుగేసుకునే ప్రయత్నం చేయడం వల్లనే ఈ స్థితి తలెత్తింది. అయితే ఇస్లాం ధర్మాన్ని, సకల మానవాళి శ్రేయస్సు కోసం అది ప్రబోధిస్తున్న విలువలను చాటి చెబుతున్న అనేకమంది మతాచార్యులు అలాంటి దురభిప్రాయాలను చాలావరకూ చెరిపేయగలిగారు. ఇప్పుడు ఉగ్రవాదులనూ, వారికి మద్దతుపలుకుతున్నవారిని ఉన్మాదులుగానే అందరూ పరిగణిస్తున్నారు.

పాకిస్తాన్ మన దేశంతో ఉన్న విభేదాలను పరిష్కరించుకోవడానికి చిత్తశుద్ధితో కృషి చేయాల్సిందిపోయి మొదటినుంచీ బెదిరింపులకూ, దుస్సాహసాలకూ దిగుతోంది. సామరస్యపూర్వక వాతావరణంలో చర్చలకు సిద్ధపడటానికి బదులుగా మిలిటెంట్లకు పాక్ భూభాగంలో ఆయుధ శిక్షణనిచ్చి సరిహద్దులు దాటించి కశ్మీర్‌లో అలజడులు సృష్టించడానికి ప్రయత్నిస్తోంది. సుశిక్షితమైన సైన్యం, పటిష్టమైన నిఘా వ్యవస్థ ఉన్న భారత్ ఇలాంటి చేష్టలకు బెదిరి, తమ దారికొస్తుందని ఆ దేశం ఎలా అనుకుంటున్నదో ఎవరికీ బోధపడదు. అసలు భారత్‌తో ఎలా వ్యవహరించాలన్న అంశంలో పాకిస్తాన్‌కు ఒక వైఖరి ఉన్నట్టు కనబడదు. అక్కడి ప్రజా ప్రభుత్వాలు ఒకటి తలిస్తే, పాక్ సైన్యం మరో విధంగా ప్రవర్తిస్తుంది. అన్ని దేశాల తరహాలో అక్కడ కూడా ప్రభుత్వం చెప్పుచేతల్లో సైన్యం ఉంటే ఈ స్థితి తలెత్తదు. కానీ ఇందుకు భిన్నంగా పాక్ సైన్యం పాలకుల్ని నియంత్రిస్తుంది. చర్చలు జరపాలని ఇరు దేశాలూ నిర్ణయించిన ప్రతిసారీ పాక్ సైన్యం కవ్వింపు చర్యలకు దిగడం, సరిహద్దు ప్రాంత గ్రామాల్లోని పౌరులపై గుళ్లవర్షం కురిపించడం రివాజుగా మారింది. కొన్నిసార్లు ఉగ్రవాద చర్యలకు ఉసిగొల్పడం కూడా కనబడుతుంటుంది. ఇలాంటి చేష్టలవల్ల పలుమార్లు ఇరు దేశాల మధ్యా జరగవలసిన చర్చలు చివరి నిమిషంలో రద్దయ్యాయి. కొన్ని నెలలు గడిచాక తిరిగి ప్రభుత్వాలు రెండూ చర్చల తేదీలు ఖరారు చేసుకుంటే తిరిగి అదే పునరావృతమయ్యేది. గతంలో పనిచేసిన భుట్టో, నవాజ్ షరీఫ్, బేనజీర్ వంటివారు తమ వ్యక్తిత్వాలను నిలుపుకొనేందుకూ, సైన్యం అభిప్రాయాలకు భిన్నమైన నిర్ణయాలు తీసుకునేందుకు ఎంతో కొంత ప్రయత్నించేవారు. అందుకు భుట్టో, ఆయన కుమార్తె మూల్యం చెల్లించారు. నవాజ్ షరీఫ్ అర్థంతరంగా పదవి కోల్పోయి, ఆ తర్వాత ఎన్నికల్లో ఓటమిపాలై జైల్లో ఉన్నారు. ఆయన కుటుంబసభ్యులకూ కారాగారవాసం తప్పలేదు. ఇమ్రాన్‌ఖాన్ పూర్తిగా సైన్యం చెప్పినట్టు ఆడుతున్నారని, ఏ నిర్ణయం సొంతంగా తీసుకోవడంలేదని పాక్ మీడియానే తరచు ఆరోపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో తన వ్యాఖ్యలకు విశ్వసనీయత ఏముంటుందని కూడా ఇమ్రాన్ ఆలోచించలేకపోయారు. కశ్మీర్‌లో విధించిన ఆంక్షల గురించి, దాని ప్రతిపత్తి మార్చడం గురించి ఇక్కడి పార్టీలు, నాయకులు ఆందోళన చేస్తున్నారు. విమర్శిస్తున్నారు. ఒత్తిళ్లు తెస్తున్నారు. అది భారత్ ఆంతరంగిక వ్యవహారం. పాకిస్తాన్‌కు సంబంధం లేని అంశం. తమకేమి కావాలో, ఎవరిని డిమాండ్ చేయాలో, ఎలా సాధించుకోవాలో కశ్మీర్ ప్రజలు నిర్ణయించుకుంటారు. అక్కడి ఉద్రిక్తతలను సాకుగా తీసుకుని ఏదో ఒక అలజడి సృష్టించి లబ్ధిపొందుదామనుకోవడం పాక్ తెలివితక్కువతనం. కశ్మీర్ పౌరుల గురించి గుండెలు బాదుకున్న ఇమ్రాన్ తీరును ఆ తర్వాత ప్రసంగించిన అమెరికా ప్రతినిధి ఎండగట్టారు. కశ్మీర్ గురించి ఇంతగా ప్రస్తావిస్తున్న పాకిస్తాన్ చైనాలోని వీగర్‌లో లక్షలాదిమంది ముస్లిం జనాభా వేదనను ఎందుకు పట్టించుకోదని నిలదీశారు. దీనికి ఇమ్రాన్ దగ్గర జవాబేముంటుంది? అక్కడి వరకూ పోనక్కరలేదు...తన భూభాగంలోని బలూచిస్తాన్‌లో సైన్యం ఆగడాల గురించి, అక్కడ అమలవుతున్న ఆంక్షల గురించి నిలదీస్తే పాకిస్తాన్ సమాధానం ఇవ్వగలదా?

భారత్ అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రపంచాభివృద్ధిలో భాగమేనన్న సందేశం ప్రధాని మోదీ బలంగా ఇవ్వగలిగారు. అదే సమయంలో భారత్‌పై ఎక్కుపెట్టిన ఉగ్రవాద చర్యలు ప్రపంచ భద్రతకు కూడా ముప్పు తెస్తాయన్న సంకేతమిచ్చారు. ఎక్కడా పాకిస్తాన్ పేరెత్తకుండా ఆయన మాట్లాడారు. ఉగ్రవాదంపై పోరులో ప్రపంచ దేశాల మధ్య ఏకాభిప్రాయం లేదన్న మోదీ మాటల్లో నిజముంది. 'ఉగ్రవాదంపై యుద్ధం' చేస్తామన్న అమెరికా కూడా ఈ విషయంలో చొరవ ప్రదర్శించడం లేదు. ఏది ఉగ్రవాదమో, ఎవరు ఉగ్రవాదులో నిర్ధారించే నిర్వచనాలు ఖరారైతే తన ప్రయోజనాలు దెబ్బతింటాయన్న భయం ఆ దేశానికుంది. తప్పించుకు తిరిగే ఇలాంటి ధోరణి పరోక్షంగా ఉగ్రవాదానికి ఊతమిస్తుంది. ఏదేమైనా మన దేశం సాధ్యమైనంత త్వరగా కశ్మీర్‌లో శాంతిని పునరుద్ధరించి, అక్కడ అమలు చేస్తున్న ఆంక్షల్ని ఎత్తేయగలిగితే పాకిస్తాన్ తప్పుడు ప్రచారానికి తగిన జవాబిచ్చినట్టవుతుంది. ఆ దిశగా కేంద్రం అడుగులేయాలి.

## గ్రహం అనుగ్రహం

శ్రీ వికారి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు ఆశ్వయుజ మాసం, తిథి శు.తదియ సా.6.03 వరకు, తదుపరి చవితి నక్షత్రం స్వాతి రా.7.15 వరకు, తదుపరి విశాఖ, వర్జ్యం రా.12.35 నుంచి 2.11 వరకు, దుర్ముహూర్తం ఉ.8.15 నుంచి 9.04 వరకు తదుపరి రా.10.38 నుంచి 11.25 వరకు
అమృతఘడియలు... ఉ.10.50 నుంచి 12.22 వరకు.

సూర్యోదయం : 5.54
సూర్యాస్తమయం: 5.48
రాహుకాలం : ప. 3.00 నుంచి 4.30 వరకు
యమగండం : ఉ.9.00 నుంచి 10.30 వరకు

# జీవితమే ఒక వ్యూహం, ఓ ప్రయోగం

సందర్భం



కల్లూరి భాస్కరం

**'భారత్' అనే ఈ దేశం ఆంగ్లేయుల పాలనలో 'ఇండియా'గా మారుతున్న చారిత్రకదశలో ఆ రెండింటికీ ప్రాతినిధ్యం వహిస్తూ గాంధీ అవతరించాడు. సంప్రదాయాన్ని నిలుపుకుంటూనే ఆధునికతవైపు, కులమతజాతి భేదాలకు అతీతమైన ఒక విస్తృతివైపు సాగడంలో గాంధీలో మొదటినుంచీ ఉన్న ఒక జిజ్ఞాస సాయపడింది. చిన్నప్పుడు మెహతాబ్ అనే ముస్లింతో స్నేహంద్వారా గాంధీ మొదటిసారి తన కులమత సంప్రదాయ పరిధికి అవతల ఉన్న ప్రపంచంలోకి తొంగిచూడగలిగాడు. భారత్‌లో స్వాతంత్ర్య పోరాటానికి అంతవరకూ లేని ఒక విశాల జనభూమికను కల్పించడమే ఇతర సమకాలీన నాయకుల్లో ఆయనను విశిష్టంగా నిలబెట్టింది. అదే ఆయనను కొందరికి ఆరాధ్యుని చేస్తే, కొందరికి శత్రువును చేసింది. ఆ శత్రుత్వమే చివరికి ఆయన ప్రాణాలను హరించింది.**

గాంధీ గురించి రాసేటప్పుడు కేవలం వాస్తవాలు రాస్తున్నా అవి అతిశయోక్తుల్లా ధ్వనిస్తాయి. ప్రపంచచరిత్రలో కానీ, మన దేశచరిత్రలో కానీ గాంధీ లాంటి వ్యక్తి మరొకరు కనిపించకపోవడమే అందుకు కారణం. గాంధీ అభిమానులకే కాదు, వ్యతిరేకులకు కూడా ఎదురయ్యే పరిస్థితి ఇది. గాంధీ భారతదేశంలోనే కాదు, అంతకుముందు దక్షిణాఫ్రికాలో కూడా స్వాతంత్ర్యపోరాటం నిర్వహించాడు. ఈవిధంగా రెండు దేశాలలో స్వాతంత్ర్యపోరాటం నిర్వహించిన నాయకులు కనిపించరు. 21 ఏళ్లపాటు దక్షిణాఫ్రికా గడ్డ మీద నిలబడి ఆయన సాగించిన పోరాటం, భారతదేశంలో నిర్వహించిన పోరాటానికి ఏమాత్రం తక్కువది కాదు. పైగా అది తనలో యవ్వనోత్సాహం ఉరకలు వేస్తున్నప్పుడు జరిగినది. ఇంకా చెప్పాలంటే, ఆయన భారతదేశ పోరాటానికి అవసరమైన శిక్షణ పొందినదీ, వ్యూహాలను పదును పెట్టుకున్నదీ దక్షిణాఫ్రికాలోనే.

బారిస్టర్ చదవడానికి 1888లో ఇంగ్లండ్ వెళ్ళేవరకూ గాంధీలో ఎలాంటి నాయకత్వ లక్షణాలూ కనిపించవు. పైగా నలుగురి ముందూ మాట్లాడటానికి కూడా తగని బిడియం. ఇంగ్లండ్‌లో మాంసం ముట్టనని తల్లికి మాట ఇచ్చాడు కనుక, లండన్‌లో శాకాహార ఉద్యమంవైపు సహజంగానే ఆకర్షితుడై, ఆ ఉద్యమంలోనే రాజకీయ నాయకత్వానికి అవసరమైన శిక్షణ పొందాడు. ఉపన్యాసం ఇవ్వడానికీ, రచనలు చేయడానికీ శాకాహార ఉద్యమమే ఆయనకు ఊతమిచ్చింది. ది వెజిటేరియన్ అనే పత్రికకు ఆయన రాసిన వ్యాసాలలో ఉప్పుపన్ను మీద రాసినది ఒకటి. 1930లలో ఆయన నిర్వహించిన ఉప్పుసత్యాగ్రహం ఆలోచన మూలాలు ఇంత సుదూర గతంలో ఉన్నాయన్నమాట. చదువు ముగించుకుని భారత్‌కు తిరిగివచ్చిన తర్వాత కథియవార్ లోని బ్రిటిష్ రాజప్రతినిధి చార్లెస్ ఒలివంట్ రూపంలో జాతిదురహంకార రూపాన్ని నగ్నంగా దర్శించేవరకూ గాంధీలో నాయకత్వ లక్షణం వెల్లడికాలేదు. ఆ తర్వాత దాదా అబ్దుల్లా అండ్ కో అనే కంపెనీకి ఒక కేసులో సహకరించడానికి ఆయన దక్షిణాఫ్రికా వెళ్లడం, వెడుతూనే మరింత కర్కశమైన జాతి దురహంకారాన్ని ఎదుర్కోవడం, రైలులో మొదటి తరగతిలో ప్రయాణిస్తున్న తనను అర్ధరాత్రి చలిలో పీటర్ మారిట్జ్ బర్గ్ అనే స్టేషన్‌లో దింపివేయడం, ఆ క్షణంలోనే జాతివివక్షకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన సంకల్పించుకోవడం వెంటవెంటనే జరిగిపోయాయి. నిజానికి అంతకుముందు డర్బన్‌లోని ఒక కోర్టులో తలపాగా తీసివేయమన్న మేజిస్ట్రేట్ ఆదేశాన్ని ధిక్కరిస్తూ కోర్టునుంచి బయటికి రావడం ద్వారా గాంధీ అక్కడి పత్రికల్లో ఒక సంచలన వార్త అయ్యాడు. అంతే కాదు, ఒక ప్రతీకాత్మకచర్యకు గల శక్తి ఎలాంటిదో, తన పోరాటాల తొలిరోజుల్లోనే పసిగట్టగలిగాడు. అనంతరకాలంలో సత్యాగ్రహానికి ఉప్పును సాధనం చేసుకోవడంలోనూ, చితికిపోయిన భారత ఆర్థికతను పునరుద్ధరించడానికి సంకేతంగా చరఖాను చేపట్టడంలోనూ ప్రతీకలపట్ల అలాంటి స్పృహే వ్యక్తమవుతుంది.

వేషభాషలకు గల ప్రతీకాత్మకతను గుర్తించి వాటిని కూడా గాంధీ తన ఎత్తుగడలలో భాగం చేసుకున్నాడు. దక్షిణాఫ్రికాలో పోరాటం చేస్తున్న రోజుల్లో కూడా ఆయన డాబు దర్పం ఉట్టిపడే యూరోపియన్ దుస్తులనే చాలాకాలంపాటు ధరించాడు. భారతీయులను చిన్నచూపు చూసే అక్కడి యూరోపియన్ అధికారులకు, విద్యావంతులకు పాఠం చెప్పే ఒక ఎత్తుగడ దానివెనుక ఉంది. అదే గాంధీ అక్కడి ఒప్పంద కార్మికులతో మమేకమవుతూ వారి దుస్తుల్లోకి మారిపోవడమే కాదు, తన మకాన్ని చిన్న కుటీరానికి మార్చివేయడానికీ క్షణం సందేహించలేదు. ఈ దుస్తుల ఎత్తుగడ ఆయన భారత్ వచ్చిన తర్వాతా కొనసాగించాడు. 1915లో బొంబాయి రేవులో ఓడ దిగుతూనే ఒప్పంద కార్మికుల దుస్తులు విడిచేసి సంప్రదాయిక హిందూ వేషంలోకి మారిపోయాడు. గాంధీ ఆ తర్వాత అర్ధనగ్నవేషంలోకి మారడం వెనుకా పేదలతో మమేకమయ్యే ఎత్తుగడే ఉంది. దక్షిణాఫ్రికాలో మొదట్లో మొదటితరగతిలో ప్రయాణించడానికే పట్టుబట్టిన గాంధీ, భారత్‌లో మూడవ తరగతి బోగీలో ప్రయాణించడం వెనుక ఉన్నదీ ఇలాంటి ప్రతీకాత్మకతే.




లక్ష్యసాధనకు తన జీవితం మొత్తాన్నే ఒక ఎత్తుగడగా, ఒక ప్రయోగశాలగా గాంధీ మార్చుకున్నాడు. ఆ ఎత్తుగడలో, ప్రయోగంలో తన కుటుంబం మొత్తాన్ని భాగం చేశాడు. ఆయనకు బహిరంగ జీవితమే తప్ప, ప్రైవేట్ జీవితం ఉన్నట్టే కనిపించదు. క్రియకు దూరమైన క్షణం ఆయన జీవితం మొత్తంలో ఎక్కడా లేదు. ఒకవిధంగా ఆయన చేసినదంతా తపస్సే. 'భారత్' అనే ఈ దేశం ఆంగ్లేయుల పాలనలో 'ఇండియా'గా మారుతున్న చారిత్రకదశలో ఆ రెండింటికీ ప్రాతినిధ్యం వహిస్తూ గాంధీ అవతరించాడు. సంప్రదాయాన్ని నిలుపుకుంటూనే ఆధునికతవైపు, కులమతజాతి భేదాలకు అతీతమైన ఒక విస్తృతివైపు సాగడంలో గాంధీలో మొదటినుంచీ ఉన్న ఒక జిజ్ఞాస సాయపడింది. చిన్నప్పుడు మెహతాబ్ అనే ముస్లింతో స్నేహంద్వారా గాంధీ మొదటిసారి తన కులమత సంప్రదాయ పరిధికి అవతల ఉన్న ప్రపంచంలోకి తొంగిచూడగలిగాడు. అలా పడిన అడుగులు తన లండన్ జీవితంలో ఆయనను మరింత ముందుకు తీసుకెళ్ళాయి. అక్కడాయన క్రైస్తవమత బోధలకు వెళ్ళేవాడు, చర్చి సేవల్లో పాల్గొనేవాడు, దివ్యజ్ఞాన సమాజానికి వెళ్ళేవాడు, అంజుమన్-ఎ-ఇస్లాం సమావేశాల్లో పాలుపంచుకునేవాడు. ప్రసిద్ధ నాస్తికుడైన చార్లెస్ బ్రాడ్ లాఫ్‌ను ఎంత అభిమానించాడంటే, ఆయన అంత్యక్రియలకు కూడా వెళ్ళాడు. ఆయన జీవితంలో, ఉద్యమ జీవితంలో మొదటినుంచీ ఉన్న ముస్లిం భాగస్వామ్యం ఆశ్చర్యం కలిగిస్తుంది. భారత్‌లో మొదట్లో న్యాయవాదిగా రాణించలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నప్పుడు ఆయన చేత మొదటిసారి అర్జీ రాయించుకుని ఆవిధంగా ఎంతోకొంత సంపాదనకు మార్గం చూపిన వ్యక్తి ఒక పేద ముస్లిం. ఆయన దక్షిణాఫ్రికా వెళ్లడానికి కారణం కూడా ముస్లిమే. అక్కడ ఆయన నిర్వహించిన పోరాటాల్లో ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నది ముస్లింలే.

ఈ కులమతాతీత దృష్టి ఆయన పోరాటాలలో ఒక ప్రధానవ్యూహానికి రూపకల్పన చేసింది. హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, పార్శీలు, మహిళలు అనే తేడా లేకుండా దక్షిణాఫ్రికాలో భారతీయులందరూ జాతివివక్షను ఎదుర్కొంటూ ఉండడం ఆయన విశాలవ్యూహానికి ఒక కారణం. భారత్‌లో ఆయన చేసిందల్లా ఈ దక్షిణాఫ్రికా ప్రయోగాన్ని యథాతథంగా అమలు చేయడమే. ఆ విధంగా భారత్‌లో స్వాతంత్ర్య పోరాటానికి అంతవరకూ లేని ఒక విశాల భూమికను కల్పించడమే సమకాలీనుల్లో ఆయనను విశిష్టంగా నిలబెట్టింది. అదే ఆయనను కొందరికి ఆరాధ్యుని చేస్తే, కొందరికి శత్రువును చేసింది. ఆ శత్రుత్వమే చివరికి ఆయన ప్రాణాలను హరించింది.

భారత్‌కు తిరిగివస్తూనే ఇక్కడ ఏం చేయాలో ఆయన ముందే వ్యూహం రచించుకున్నాడు. పేదలతోనూ, రైతులతోనూ కనెక్ట్ కావడం అందులో భాగం. విప్లవవాద విద్యార్థుల సమావేశంలోనూ, బెనారస్ హిందూవిశ్వవిద్యాలయ స్థాపన సమావేశంలోనూ రెచ్చగొట్టేలా చేసిన రెండు ప్రసంగాలతో గాంధీ యావద్భారత దృష్టినీ ఆకర్షించాడు. కృపలానీ, పటేల్, నెహ్రూ, ఆజాద్, రాజేంద్రప్రసాద్, రాజాజీ, వినోబాభావే తదితరులను ఒక్కొక్కరినే తన ప్రభావ పరిధిలోకి ఆకర్షించాడు. చంపారన్ ఉద్యమంతో మొదలు పెట్టి, ఖేడా రైతు పోరాటం, రౌలట్ చట్టానికి వ్యతిరేకంగా దేశమంతటా నిర్వహించిన హర్తాళ్, సహాయ నిరాకరణ, నిర్మాణ కార్యక్రమం, ఉప్పుసత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం మీదుగా గాంధీ నాయకత్వంలో సాగిన పోరాటం మరో ఉజ్వలఘట్టం. కులమతభాషాప్రాంత భేదాలతో నిండిన భారత్ వైవిధ్యానికి అద్దంపట్టే నాయకుడిగానే కాదు; భిన్నభావజాలాల వారిని కలిపే కేంద్రబిందువుగా కూడా వ్యవహరించాడు. భావజాలపరంగా దగ్గరైన నెహ్రూ కన్నా గాంధీకే సోషలిస్టులు సన్నిహితంగా ఉండేవారు. అలాగే హిందూవాదులైన స్వామి శ్రద్ధానంద, లాలా లజపతిరాయ్, మాలవీయ తదితరులు కూడా. రెండు పంథాలవారికి మాత్రమే గాంధీ దగ్గర కాలేకపోయాడు. ఒకరు మహమ్మదాలి జిన్నా. ఆయనకు దగ్గర కావడానికి గాంధీ చేసిన ఏ ప్రయత్నమూ ఫలించలేదు. రెండవ వ్యక్తి సావర్కర్, ఆయన భావజాల ప్రతినిధులు. ఎవరు బతికారు మూడు యాభైలు అంటారు. చనిపోయిన తర్వాత కూడా బతకడమే నిజమైన బతుకు అనుకుంటే ఇప్పటి దేశవాతావరణంలో గాంధీ ఇంకా బతకాల్సిన అవసరం కనిపిస్తోంది. ఆయనలో బలహీనతలు, వైరుధ్యాలు లేవని కాదు. ఎవరూ పరిపూర్ణులు కారనీ, కాకపోతే పరిపూర్ణతకు గాంధీ కాస్త దగ్గరగా వెళ్లాడన్న లజపతిరాయ్ వ్యాఖ్య కొంత అర్థవంతమనిపిస్తుంది.

వ్యాసకర్త సీనియర్ పాత్రికేయులు

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!




## సోషల్ మీడియా

### కల



"ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసినప్పటి నుంచి పచ్చ దండుకు కంటి మీద కునుకు లేదు. సంస్థను దివాలా తీయించి జీతాలు చెల్లించలేని దుస్థితికి నెట్టిన వారు ఉచిత సలహాలిస్తున్నారు. 350 ఎలక్ట్రిక్ బస్సుల టెండర్లపై చంద్రబాబు గారికి కడుపు మంట స్టార్ట్ అయింది. 9 సంస్థలు ముందు కొచ్చాయని ఆర్టీసి చెప్పింది. అక్టోబరు 14న టెక్నికల్, నవంబరు 1న ఫైనాన్షియల్ బిడ్స్ వేయాల్సి ఉంది. అప్పుడే 7500 కోట్ల క్విడ్ ప్రో కో జరిగిందని కల వచ్చిందట. ఇంత ఆవేశం మంచిది కాదు బాబూ"

– విజయసాయి రెడ్డి, వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

### నోటీసులు



"భారతదేశంలోని చట్టాలను అతిక్రమించేలా నా ట్వీట్స్ ఉన్నాయని ఒక ప్రభుత్వ విభాగం చేసిన ఫిర్యాదు మేరకు ట్విట్టర్ నాకు ఈ రోజు లీగల్ నోటీసులు ఇచ్చింది. చట్టాలను అతిక్రమించి నేరాలు చేయడం కంటే ట్వీట్‌లు చేయడం పెద్ద నేరమా? మూకదాడులకు వ్యతిరేకంగా ట్వీట్‌లు చేయడం భారతీయ చట్టాల ప్రకారం నేరమా?"

– మహ్మద్ ఆసిఫ్ ఖాన్, ఆర్కిటెక్ట్

### వరదలు



"ఉత్తరప్రదేశ్, బిహార్ రాష్ట్రాల్లో భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తుతున్నాయి. వరదల్లో చిక్కుకున్నవారు క్షేమంగా ఉండాలని ప్రార్థిస్తున్నా. బిహార్‌లో 19 ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు సహాయ, పునరావాస కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. బీజేపీ కార్యకర్తలు కూడా తమకు చేతనైనంత సహాయం చేయాలని కోరుతున్నా"

– వై. సత్య కుమార్, బీజేపీ జాతీయ కార్యదర్శి

### శక్తివంతం



"134 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర గలిగిన కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షురాలైన సోనియా గాంధీ తన దురాశను నెరవేర్చుకోవడానికి చుట్టూ బానిసలను ఏర్పాటు చేసుకున్నారు. తన జీవితం మొత్తాన్ని దేశం కోసం అంకితం చేసిన సామాన్య వ్యక్తి, బీజేపీ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ 2019లో అత్యంత శక్తివంతమైన భారతీయుల జాబితాలో ఆమెను వెనక్కు నెట్టేసి 16వ స్థానం దక్కించుకున్నారు"

– మహేష్ విక్రమ్ హెగ్డే, జర్నలిస్ట్

### వాదన



"సుప్రీంకోర్టులో రామ మందిరం కేసులో వాదనల సందర్భంగా అప్పడు సార్వభౌమాధికారం కలిగిన బాబర్‌కు దేవాలయాన్ని కూల్చే సర్వహక్కులూ ఉంటాయని ముస్లింల తరఫున వాదిస్తున్న న్యాయవాది నిజామ్ పాషా వ్యాఖ్యానించారు. రాజు అంటే అల్లా ప్రతినిధి అని వారి ఉద్దేశం. ధార్మిక రాజ్యాల్లా కాకుండా లౌకిక రాజ్యాంగాలను శాసించిన క్రైస్తవ చట్టం 'ఎమినెంట్ డొమైన్' కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది"

– సంజయ్ దీక్షిత్, ఐఏఎస్

ఇన్‌బాక్స్

## ఆ నడిపించు వాడు

ఆ నడిపించు వాడెవడు? ఖ్యాతి
గడింతురె జీర్ణ దేహులున్?
"వానికి గోచి గుడ్డయును, వాని
కరమ్ముల నూత కఱ్ఱయున్
వాని కనీనికా సుధము, పాపల
వోలిక బోసి నవ్వులున్
వానిని చూడు! పోచవలె, వాడు
మహీధర మేరు ధీరుడున్!"

ఆ నినదించు కోటి జనులు, ఆ గొని
పోయెడు గమ్యమెచ్చటో?
"దీనుల స్వేచ్ఛగోరి నినదించు
గంభీర సముద్ర తీరముల్!
కానని ఉచ్ఛనీచములు, కన్నులు
గానని దండనీతియున్,
పూని మహా సముద్రమటు పొంగెడు
నేలకు జైళ్లు చాలునే?"

"ఆ నడిపించు వాడు, వెనుకంజను
వేయని ముక్త కంఠముల్
ప్రాణముపైన ప్రీతి, ఉరిత్రాతను
భీతియు, లేని జాతియున్
బానిస సంకెలల్ విడి, త్రివర్ణ
పతాకము నెత్తు రోజునన్
మౌనవ్రతమ్ము వానికి, క్షమం
ధరణిన్ విభజించు బాధచే!"

ఆ నడిపించు వానిని, మహాత్ముడ
టంచు నుతింతురేటికిన్?
"వాని అహింస, సత్యమును, వాని
ధరాతల శాంతి మంత్రమున్
వాని అఖండ త్యాగమును,
వజ్రము వంటి కఠోర దీక్షయున్
వానికభాగ్య మానవులపై గల
జాలి, దయాంతరంగమున్!"

ఆ నడిపించు తండ్రి నకటా! బలి
దానము కోరె దేశమున్?
"కానలె మానవోత్తముడొకందు
బుజంబున శిల్వ దాల్చుటన్?
పూనడె కాలకూటమును మోదముతో
నొక తత్వవేత్తయున్?
మానిత ధీర మానవుల మార్గమిదే,
బలిపీఠమెక్కుటన్!"

"వాని విశిష్ట దేహమిట వ్రాలె
జపించుచు రామనామమున్
వానిని గొన్న నేల తలవాల్పవొ
భక్తిని చిట్టి తమ్ముడా!
వాని పవిత్ర ధూళి గొని, ఫాలము
దిద్దవె ముద్దు చెల్లెలా!
మీ నయనాల ముత్తెములు, మీ పసి
బుగ్గల మౌన బాష్పముల్?"

– నివర్తి మోహన్ కుమార్

# జీవన పర్యంతం రాజీలేని పోరాటం

గాంధీకి మహాత్ముడు, జాతిపిత, బాపు అనే కితాబులు తగిలించేసి ఆయన విశ్వసించి, ఆచరించిన సమస్తాన్నీ ఉపేక్షించిన జనం మనం. అక్టోబరు 2ను సెలవు దినంగా పరిగణించి ఏవో సంస్మరణ సభలు జరుపుకోవడం మినహాయించి గాంధీ చూపిన ఆదర్శాలు మనం ఏమేరకు ఆచరిస్తున్నాం ? జాతి సమస్తానికీ సంపద, ప్రగతి సమంగా చెందాలని గాంధీ కలలుగన్న సర్వోదయ మనకింకా కనుచూపుమేరలో నైనా అగుపడుతోందా? 'నా కెలాంటి మహత్తులూ లేవు. యే మహత్తులూ నాకొద్దు కూడా...' అని నిస్సంకోచంగా చెప్పేసిన ఆచరణ శీలి, నిరంతర చలనశీలి గాంధీ. తాను ఆచరించని దేన్నీ గాంధీ మాట్లాడేవాడు కాదు. యే పడికట్టు పిడివాదం పంజరంలోనూ ఆయన బందీ అవలేదు. హింసకు తావు లేని పోరాటపథంలో ఆయన యెప్పటికప్పుడు సవరణలూ, సర్దుబాట్లూ చేసుకుంటూ చివరిదాకా గమనం సాగించాడు.

బ్రిటిష్ వాళ్ళు ఇండియాను స్వతంత్ర రాజ్యంగా ప్రకటించడానికి గాంధీ అనుసరించిన పోరాటం అసలు కారణం కాదనీ, సువిశాల భారతావనిలో తమ ప్రభుత్వం కొనసాగడానికి తగిన ఆర్థిక వనరులు సన్నగిల్లడమే కారణమనీ చెప్పుకొస్తారు కొందరు మేధావులు. 1930లో గాంధీ వ్యూహాత్మకంగా ఇచ్చిన విదేశీ వస్తు బహిష్కరణ ప్రభావం బ్రిటిష్ ప్రభుత్వం ఆదాయాన్ని కోలుకోలేనట్టుగా దెబ్బ తీయడం కాదనగలమా? భారత్‌కు ఎగుమతుల ద్వారా 1924లో ఇంగ్లండు 90.6 మిలియన్ల స్టెర్లింగ్ పౌండ్లు ఆర్జించగా 1930 కి అది 52.9 మిలియన్ పౌండ్లకు పడిపోయింది. బ్రిటిష్ పాలకులకు ఈ లోటు గాంధీ వ్యూహం తెచ్చింది కాదా?



అహింసను ఒక సైద్ధాంతిక నైరూప్యంగా కాకుండా ఆచరణీయ రాజకీయ సాధనంగా చేపట్టిన సాహసి, దార్శనికుడు గాంధీ.మోహన్ దాస్ గాంధీ అనే ఒక మామూలు మనిషి మహాత్ముడైన వైనం నమ్మశక్యం కానిది. అలాంటి ఒక మానవుడు రక్తమాంసాలతో భూమ్మీద తిరిగాడని ఊహించలేం (ఈ మాట ఐన్‌స్టీన్‌ది). గాంధీ పోరాడింది కేవలం దేశ స్వాతంత్ర్యం కోసమే కాదు. మహిళలకు హక్కులు, కుల వివక్షను రూపుమాపడం, మత విద్వేషాలకు ఎదురునిలవడం, జంతు సంక్షేమం.. ఇవన్నీ గాంధీ చివరిదాకా విస్మరించని సామాజికాంశాలు.

'ఇండియన్ ఒపీనియన్' (1903 –1914), 'యంగ్ ఇండియా' (1919 –1932), 'హరిజన్' (1933 –1948)లకు సంపాదకుడుగా ఆయన తాను నమ్మిన విలువలకు, సిద్ధాంతాలకూ విస్తృత ప్రచారమే చేశారు. రాజ్యహింస, నరమేధం అక్కడక్కడా అన్ని భౌగోళిక ప్రాంతాలలోనూ తలెత్తుతూనే ఉన్నా అహింస ఆచరణీయత ఇంకా బతికే ఉంది. నవ్య మానవ చరిత్రలో అహింసను అంతగా అపరిగ్రాహ్యం చేసిన మహనీయుడు ఖచ్చితంగా మహాత్ముడే.

వందేళ్ళ క్రితం స్వాతంత్ర్యోద్యమం తన కనుసన్నలలో నడిచినప్పుడు గాంధీ తీసుకున్న నిర్ణయాలు, వాటి ఔచిత్యం, తన పోరాటంలోని నైతిక సూత్రావళి ప్రపంచాన్ని నివ్వెరపరిచింది. నియంతృత్వానికి ప్రతిగా నిష్క్రియాపరత్వంలో ఉండిపోయే పలాయన వాదం కాదు గాంధీ నమ్మిన అహింస. అహింస అంటే గాంధీకి అంతర్గత ధీరత్వం; పిరికి వాడి ఆఖరి అస్త్రం కాదు. సంక్లిష్ట సమయాల్లో నిమ్మళంగా నిలబడడం, ఓటమి అంచుల్లోనూ నమ్మకంతో నడవడం, జాతి తన మీద పెట్టుకున్న విశ్వాసం అనుక్షణం స్పృహలో ఉంచుకోవడం గాంధీ ఎన్నడూ విస్మరించలేదు. శ్రమ లేని సంపద, వివేకాన్ని ఆవలకు నెట్టిన విలాసం, మానవత్వం లేని శాస్త్ర విజ్ఞానం, శీలం కొరవడిన ప్రతిభ, నియమావళి లోపించిన రాజకీయం, నైతికత లేని వాణిజ్యం, త్యాగం కొరవడిన పూజ... వీటన్నిటినీ గాంధీ తప్పుపట్టాడు. సత్యం అంటే అవ్యాజ ప్రేమ, అన్యాయం పట్ల ఆగ్రహం, అణగారిన జనం పట్ల సానుభూతి జీవన పర్యంతమూ ఆయన రాజీ పడకుండా అంటిపెట్టుకున్న సూత్రాలు.

రాజగోపాల్ తిరువాయపాటి,
సీనియర్ పాత్రికేయుడు, తిరుపతి,
మొబైల్ : 95731 69057

# తపమా? దానమా?

పాండవుల అరణ్యావాసం పన్నెండేళ్లలో పదకొండేళ్లు గడిచిపోయాయి. వనవాస క్లేశంలో ఉన్న మనుమలను పరామర్శించేందుకు, పరాశరపుత్రుడు వ్యాసుడు కామ్యక వనానికి వచ్చాడు. కారడవులలో కాలం గడుపుతూ కృశించి ఉన్న కుంతీ పుత్రులను చూసి హృదయం ద్రవించిపోయింది. సారమైన ధర్మబోధతో ఆయన వాళ్లకు సాంత్వన కలిగించాడు.

'ధర్మనందనా! కాలచక్ర గతిలో కష్ట సుఖాలు కలుగుతూ ఉండటం అందరికీ అనివార్యమే. వివేకవంతుడు కష్టకాలంలో విచలితుడు కాకూడదు. మీరు మరికొంత కాలం ఈ పరీక్షలను ఓపికతో ఎదుర్కోవాలి. ఈ సమయంలో నువ్వు తపస్సు చెయ్యి. సకల సౌఖ్యాలూ సమకూరుతాయి.

ఓర్పు, అహింస, సత్యమూ, సర్వ సమత్వబుద్ధి, ఇంద్రియ నిగ్రహమూ, కామక్రోధాలకు అతీతమైన శాంత చిత్తం, త్యాగబుద్ధి, ఇంద్రియ నిగ్రహమూ, కామక్రోధాలకు అతీతమైన శాంత చిత్తం, త్యాగబుద్ధి– ఇవి తపో లక్షణాలు. వీటి వల్లనే ఉత్తమ గతులనూ, ఊర్ధ్వలోకాలనూ పొందవచ్చు. కనుక మనిషి ఎలాంటి స్థితిలో ఉన్నా తనకు చేతనయిన దానధర్మాలు చేస్తూ, పరోపకారంలో ఆసక్తి కలిగి ఉండటం మంచిది' అని చెప్పాడు.




తపోనిధి అయిన తాతగారి ధర్మబోధ యుధిష్ఠిరుడికి అమృతప్రాయమే. అయినా 'దానమూ, తపమూ రెండూ గొప్ప కర్మలంటున్నారు కదా. వీటిలో ఏది గొప్పద'ని అడిగాడు.

వేదవ్యాసుడి సమాధానం నిశ్చితంగా, నిర్ద్వంద్వంగా ఉంది. 'దానం కోసం ధనం వ్యయపరచాలి. అది మనుషులకు చాలా కష్టమైన విషయం. ప్రాణాల కంటే కూడా ధనమే తీపి!' అని అనిపించటం మనుషులకు సాధారణ లక్షణం. ధనం కోసమే కదా, ప్రాణాలకు తెగించి యుద్ధాలు చేస్తారు? సప్త సముద్రాలు దాటి వెళ్లాలన్నా వెళ్తారు? ఆరుగాలాలూ, అహర్నిశలూ శ్రమించి పాడి పంటలు సమకూర్చుకొంటారు? అలా అలసి సొలసి చేసిన అర్థార్జనను అన్యులకు ధారపోయటానికి మనసును ఒప్పించటమంటే మాటలా? కనుక దానం వల్లనే విశేష ఫలం. అయితే అన్యాయార్జితాన్ని దానం చేయటంవల్ల ప్రయోజనం ఉండదు. చేసిన దానం కొంచెమే అయినా, అది న్యాయార్జితమైన ధనమైతే గొప్ప సత్ఫలాన్నిస్తుంది' అంటాడు వ్యాసభగవానుడు. – ఎం. మారుతి శాస్త్రి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 270 1083



# సై సైరా... భయ్యా!



చిరంజీవి

**'సైరా నరసింహారెడ్డి' అని అభిమానులంతా గర్జిస్తున్నారు.**
**'సై సైరా నరసింహారెడ్డి' అని ప్రేక్షకులు బుక్ మై షో యాప్‌ని తెరిచి పెట్టారు.**
**మెగాస్టార్ సినిమా అని ఒకరు... మా అన్నయ్య సినిమా అని ఒకరు...**
**మా సినీ రారాజు సినిమా అని మరొకరు...**
**మా బాస్ సినిమా అని ఇంకొకరు...చిరంజీవిని ఎన్నో పేర్లతో శ్లాఘిస్తూ**
**ఈ సినిమా వేడుకను రెట్టింపు చేయనున్నారు.**
**కానీ, ఆయనను 'భయ్యా' అని పిలిచే ఒక టీమ్ ఉంది!**
**ఆ టీమ్ సినిమా కోసం మరింత ఆత్రుతగా ఎదురు చూస్తోంది.**
**ఆ టీమ్ ఎవరు? ఎందుకు చిరును 'భయ్యా' అంటున్నారు?**
**ఇంటర్వ్యూ చదవండి...**

● **నటుడిగా శరీరానికి విపరీతమైన కష్టాన్ని ఇచ్చేశాం. కొంచెం సుఖపెట్టి ఉండుంటే బావుండేది అని ఎప్పుడైనా అనిపించిందా?**

అస్సలు అనిపించలేదు. నాకు సుఖం అంటేనే ఇష్టం ఉండదు. ఖాళీగా ఉంటే రెస్ట్‌లెస్ అయిపోతాను. ఉదాహరణకు రాజకీయాల్లో ఉన్నప్పుడు ఒక రకంగా ఉండేది. కమ్ బ్యాక్ మూవీ 'ఖైదీ నంబర్ 150'కి మార్నింగ్ 7 అంటే 7, 9 అంటే 9కి మేకప్‌తో రెడీగా ఉండేవాణ్ని. చాలా హ్యాపీగా ఉండేది. 'పని చేస్తేనే, షూటింగ్‌కి వెళ్తేనే మీరు హ్యాపీగా, హుషారుగా ఉంటారు. ఖాళీగా ఉంటే మాత్రం ఏంటోలా అయిపోతారు' అని సురేఖ అంటుంది.

● **150 సినిమాల రిలీజులు చూశారు కాబట్టి మీకు రిలీజ్‌లు కొత్త కాదు. అయినా 151వ సినిమా 'సైరా' రిలీజ్ అంటే ఏమైనా టెన్షన్‌గా ఉందా?**

**చిరంజీవి:** నిజం చెప్పాలంటే ఏ సినిమాకి ఆ సినిమా కొత్తగా అనిపిస్తుంది. ప్రేక్షకులు దీనిని ఎలా ఆదరిస్తారు? మనం అనుకున్నది కాకుండా ఊహించని విధంగా ఏదైనా స్పందిస్తారా? వంటి సంశయాలు ఎప్పుడూ ఉంటాయి. టెన్షన్ అనను కానీ ఆత్రుత, ఉద్వేగం వంటి మిక్స్‌డ్ ఫీలింగ్స్ ఎప్పుడూ ఉంటాయి. కొన్ని సినిమాలకు 'ఈ సినిమాను కచ్చితంగా ఆదరిస్తారు' అనే ప్రగాఢమైన నమ్మకం ఉంటుంది. అలా ఈ సినిమాకు అనిపిస్తోంది. ఈ సినిమా కథ చాలా నమ్మకం కలిగించింది. ఆ నమ్మకమే ధైర్యంగా ఉండేలా చేసింది.

● **గుర్రపు స్వారీలు మీకు అలవాటే. కత్తి యుద్ధాలు మొదటిసారి చేశారు కదా... ఎలా అనిపించింది?**

నేనెప్పుడూ కత్తి యుద్ధాలు చేసింది లేదు. భరతనాట్యం నేర్చుకోలేదు. కానీ చూసి, గమనించి చేసేవాణ్ణి. అలా బాగా డ్యాన్స్ చేయడం అలవాటైంది. కత్తి యుద్ధాలు, జానపద సినిమాలు చేసింది లేదు. మాస్టర్స్ చేసి, చూపించారు. అది చూసి నేర్చుకుని చేసేశాను. కొత్త విషయాలు నేర్చుకోవడం ఎప్పుడూ బాగుంటుంది.

● **ఒక్క ఫ్లాప్ కెరీర్‌ని నిర్ణయించే వృత్తి మీది. 30 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న మీరేమంటారు?**

ఈ వృత్తిలో ఎన్ని ప్లస్సులున్నాయో అన్ని మైనస్సులూ ఉన్నాయి. ఇదే కాదు ఏ ప్రొఫెషన్‌లో అయినా ప్లస్సు, మైనస్సు కచ్చితంగా ఉంటాయి. చాలెంజ్‌లను అధిగమిస్తూ విజయాలు సాధించగలిగితేనే నువ్వు ముందుకు వెళ్లగలుగుతావు. ఇక్కడ సక్సెస్ రావాలంటే మనల్ని ముందుకు నడిపించేది కథ. ఆ కథలో కూడా కీలకమైనది 'ఎమోషన్' అని అంటాను నేను. ఆ ఎమోషన్ మిస్ అవ్వకుండా తీయగలిగితే సినిమా మీద కచ్చితంగా ధైర్యంగా, నమ్మకంగా ఉండొచ్చు. నేను కథలు వినేప్పుడు కూడా కామెడీ సీన్లు ఎన్ని ఉన్నాయి? డ్యాన్స్‌లు చేయడానికి స్కోప్ ఉందా? అని ఆలోచించను. హృదయాలను కదిలించే ఉద్వేగం ఉందా? లేదా అని చూసుకుంటాను. కంట తడిపెట్టించే సీన్స్ కొన్నయినా ఉండాలి. లేకపోతే ఎందుకు చూడాలి? మీరిచ్చే హంగులు అన్ని చోట్లా దొరుకుతున్నాయి. ప్రస్తుతం అందరికీ స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయి. డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్ లభిస్తోంది. దాన్ని మించి నువ్వు మాకు ఏమి ఇస్తున్నావు? అనే ప్రేక్షకుడి ప్రశ్నకు మన దగ్గర సమాధానం ఉండాలి. ఆ సమాధానం మంచి కథ. ఇక ఎంతోమంది అభిమానులను ఇచ్చిన ఈ వృత్తికి ఎందుకు వచ్చాం అనే ఫీలింగా? నో చాన్స్. అది ఎప్పటికీ ఉండదు.

● **డిజిటల్ మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి ఆడియన్స్‌ని డైవర్ట్ చేయాలంటే మంచి కథ ఉన్న సినిమాలు ఇవ్వాలన్నారు. డిజిటల్ ముందు సినిమా స్కేల్ ఏమైనా తగ్గిందంటారా?**

ఆ స్కేల్ ఇంకా పెరిగిందంటాను. ప్రస్తుతం ఉన్న సాంకేతికతను వినియోగించుకుంటూ సినిమా కొత్త పుంతలు తొక్కుతుందని భావిస్తున్నాను. స్మార్ట్‌ఫోన్ రూపంలో మన చేతిలోనే ఇంత కంటెంట్ అందుబాటులో ఉన్నప్పుడు దాన్ని మించి మనం ఏం ఇవ్వగలం అనే ఆలోచనతో కొత్త కొత్త ఐడియాలు వస్తుంటాయి. నూతన దర్శకులు అలా ఆలోచించబట్టే కొత్త సబ్జెక్ట్‌లు వస్తున్నాయి. 'అర్జున్ రెడ్డి, పెళ్లిచూపులు, కేరాఫ్ కంచెరపాలెం' అన్నీ సక్సెస్ అయ్యాయి. డిజిటల్ ఎప్పుడూ సినిమాకు పోటీ కాదు. అయితే ది బెస్ట్ దిశగా ఆలోచింపజేస్తుంది. బెస్ట్ సినిమాలు వచ్చేందుకు స్కోప్ ఉండే అవకాశం ఉంది.

● **ఇప్పటి ఆర్టిస్ట్‌లను చూస్తే ఈర్ష్యగా ఏమైనా అనిపిస్తోందా? మీ టైమ్‌లో యాక్షన్‌లో రిస్క్ ఎక్కువ ఉండేది. ఇప్పుడు టెక్నాలజీతో కొంత మేనేజ్ చేసే అవకాశం ఉంది కదా?**

అలాంటి ఫీలింగ్ నాకు ఎప్పుడూ ఉండదు. మీరన్నట్లు ఇప్పుడు చాలా సౌకర్యాలు ఉన్నాయి. మాకున్నంత రిస్క్ ఉండకపోచ్చు. అయితే రిస్క్ ఉంది. ప్రతి ఒక్కరూ నిరూపించుకోవడానికి కష్టపడాల్సిందే. అంత కష్టపడి సినిమా పూర్తి చేసిన తర్వాత కూడా ఈ సినిమాను ఎలా ఆదరిస్తారు అని టెన్షన్ ఉంటుంది. చిన్న చిన్న కంఫర్ట్స్ ఉంటే ఉండొచ్చు కానీ ఎవరైనా సరే ఈ మానసిక టెన్షన్ అనుభవించాల్సిందే. అది నేనయినా, మా అబ్బాయి రామ్‌చరణ్ అయినా.. ఎవరైనా. కష్టం కష్టమే. ఎవ్వరూ రిలాక్స్ అవుతూ సుఖంగా మాత్రం పని చేయడానికి కుదరదు.



చిరంజీవి తనయుడు రామ్‌చరణ్, మనవరాళ్లు నివృతి, సమారా, సంహిత, మనవడు ఆర్నవ్

● **మీరు పిల్లల్ని బాగా ప్రేమిస్తారు. అసలు కన్నా కొసరు ముద్దు అన్నట్లు గ్రాండ్ చిల్డ్రన్‌ని గ్రాండ్‌గా చూసుకుంటారు కదా...**

గత నాలుగు రోజులుగా 'సైరా' ప్రమోషన్స్ చేస్తూ ఇంట్లో ఉండటం లేదు. మా చిన్నమ్మాయి శ్రీజ చిన్న కూతురికి పది నెలలు. ప్రమోషన్స్ అయి, ఇంటికి వెళ్లగానే కేకలు పెట్టేసింది. నన్ను చూసి పాప ఒకటే హుషారుగా ఆడుకోవడం మొదలుపెట్టింది. ఎత్తుకున్న తర్వాత కొనుక్కున్న కొత్త బొమ్మలను చూపించింది. అంతే.. నాలుగు రోజుల అలసట జస్ట్ అరగంటలో దూరం అయిపోయింది. పిల్లలు మన స్ట్రెస్‌ని అంతా ఇట్టే తగ్గించేస్తారు. అందుకే 'ఐ లవ్ చిల్డ్రన్'.

● **కొడుకు నిర్మాణంలో తండ్రి సినిమా చేయడం స్పెషల్‌గా ఉంటుంది. మీరు హీరోగా రామ్ చరణ్ డబ్బులు పెట్టి 'సైరా' చేయడం గురించి...**

(నవ్వుతూ) ఇందులో తన డబ్బు వేరు.. నా డబ్బు వేరు అనే ఆలోచన మాకు లేదు. మేమందరం ఒకే రూఫ్ కింద ఉంటున్నాం. కాబట్టి మాకు ఆ తేడాలు లేవు. నాకోసం ఇలాంటి సినిమా నిర్మించాలనే తన తపనను కచ్చితంగా అభినందిస్తాను. 'మగధీర' సినిమా చేస్తున్నప్పుడు 'నీకు రెండో సినిమాకే ఓ కాస్ట్యూమ్ డ్రామా చేసే అవకాశం వచ్చింది. నాకు ఆ అవకాశం రాలేదు' అన్నాను. 'డాడీకి అది తీరని కోరిక. ఇలాంటి సినిమా తీస్తే తన కోరిక నెరవేరుతుంది' అని తన మనసులో ఉండిపోయింది. అందుకే 'సైరా' నిర్మించే అవకాశం నాకు ఇవ్వండి అని అడిగాడు. తనకు తెలుసు ఆ కథ నా దగ్గరే ఉందని. పరుచూరి బ్రదర్స్‌తో మళ్లీ కూర్చొని ఆ కథను బయటకు తీసుకొచ్చాడు. ఆ విధంగా నాకు మిగిలిన కోరికను తను తీర్చాడని చెప్పగలను.

● **'మగధీర' చూసి ఇలాంటి సినిమా చేయలేకపోయానన్నందుకు చరణ్ మీతో 'సైరా' తీశారు. ఈ సినిమా చేసినందుకు మీ భార్య సురేఖ ఏమన్నారు?**

ఇవాళ (సోమవారం) ఉదయం సురేఖ ఓ మాట అంది. ఈ సినిమా కొన్ని చోట్ల మేమే సొంతంగా రిలీజ్ చేస్తున్నాం. కొన్ని చోట్ల మంచి బిజినెస్ అయింది. 'మనం డబ్బుల గురించి చూడకూడదు. డబ్బు వస్తుందో రాదో తెలియదు కానీ లైఫ్ టైమ్‌లో మీకు గొప్ప పాత్ర ఇది. ఆ తృప్తిని డబ్బుతో కొలవలేం. మీ కోరిక తీర్చాలని రామ్ చరణ్ ఈ సినిమా చేశాడు. ఆ విధంగా వాడు సంతృప్తిగా ఉంటాడు. గొప్ప పాత్ర చేశాను అనే మీ కోరిక నెరవేరింది. నేను మీతో సినిమా చేయాలనే నా కోరిక నెరవేరింది (సురేఖ సమర్పణలో 'సైరా' రూపొందింది)' అని చెప్పింది. అలా 'సైరా' విషయంలో ఇంటిల్లిపాదీ ఆనందంగా ఉన్నాం.

● **ఇప్పటి నటీనటులకు మీకన్నా రిస్క్ తక్కువ అని మాట్లాడుకున్నాం. అయినప్పటికీ రిస్క్ అయితే ఉంది. మరి.. ఓ స్టార్ కొడుకుకి ఇంత కష్టం అవసరమా? అని చరణ్‌ని సినిమాల్లోకి పంపించేటప్పుడు అనుకోలేదా?**

చరణ్ సినిమాల్లోకి రావాలనే విషయాన్ని వాళ్ల అమ్మ ద్వారా నాకు తెలియజేశాడు. నన్ను ఆర్టిస్ట్‌గా ఎంతగా గమనిస్తున్నాడు, ఎంతగా ఇష్టపడుతున్నాడో నాకు అప్పటివరకు తెలియదు. డాడీలా నేనూ సినిమాలు చేయాలనుకుంటున్నాను అని చెప్పినప్పుడు నన్ను గమనించిన విషయం గ్రహించాను. తను వస్తాను అన్నప్పుడు నేను ఒక్కటే చెప్పాను.. 'నా కొడుకుగా నీకు అన్నీ కేక్ వాక్ అనుకుంటే కుదరదు. చాలా కష్టపడి పని చేయాలి. నీ కష్టాన్ని గుర్తిస్తారు. అంత ప్రేమను పొందాలంటే కష్టపడాలి. కష్టపడే విషయంలో చరణ్‌కి చెప్పేది లేదు. ఎంత కష్టపడతాడనే దానికి ఒక ఉదాహరణ చెప్పాలంటే 'మగధీర' సినిమా చేస్తున్నప్పుడు కాలికి గాయం అయింది. అది జరిగిందనే విషయం వారం వరకూ నాకూ, వాళ్ల అమ్మకు తెలియదు. ఇంట్లో కుంటుతూ నడుస్తుంటే, 'ఏమైంది రా కాలికి... చూపించు' అంటే చూపించాడు. మానుతున్నట్టుగా ఉంది గాయం. 'మందులు వేసుకుంటున్నాను. ఫర్వాలేదులే' అన్నాడు. కష్టపడే విషయంలో ఒళ్లు దాచుకోడు చరణ్. ఒక స్టార్ కొడుకుని, గోల్డెన్‌స్పూన్‌తో పుట్టాను అనే ఫీలింగ్ ఎక్కడా ఉండదు తనలో. ఎవరైనా బాధల్లో ఉంటే సహాయం చేయడం, హాస్పిటల్‌లో చూపించడం చేస్తుంటాడు. ఇవన్నీ చెప్పుకోవడం తనకు ఇష్టం ఉండదు. దానికి ప్రాచుర్యం కూడా కోరుకోడు. ఈ సినిమాలో పని చేసిన ప్రతి ఒక్కరూ 'ఇంత బాగా చూసుకున్న నిర్మాత ఎవ్వరూ లేరు' అంటున్నారు. సినిమాలో పని చేసిన ఎవరినైనా అడగండి ఇదే చెబుతారు. 'ఎంతో సంతోషంగా కుటుంబ సభ్యులందరూ సంక్రాంతి చేసుకున్నాం' అని కృష్ణానగర్‌లో ఆనందంతో కన్నీళ్లు పెట్టుకున్నారని మా మేకప్ మేన్ చెప్పాడు. అది 'సైరా' వల్లే. సినిమా షూటింగ్‌లో ప్రతి రోజూ సెట్లో కొన్ని వేలమంది ఉండేవాళ్లు. చాలా మందికి పని దొరికింది. వాళ్లందరి ఆశీస్సులు ఈ సినిమాకు కచ్చితంగా ఉంటాయి.

● **దాదాపు 300 కోట్లతో చరణ్ ఈ సినిమా నిర్మించారు. తన వెనకాల తండ్రి ఉన్నారనే ధైర్యమేనా?**

ఆ ధైర్యమే (నవ్వుతూ). ఇప్పుడు చరణ్‌కి ఉన్నంత రిస్కీ నేచర్ నాకు ఉండదు. ఎందుకంటే మా నాన్న మధ్యతరగతి వ్యక్తి. నేను సాధారణ కుటుంబం నుంచి వచ్చాను. ప్రతీ అడుగు ఆచితూచి జాగ్రత్తగా ఆలోచించి వేస్తాను. అయితే చరణ్‌కి నచ్చితే వెనకాడడు. దూకేస్తాడు. ఎందుకంటే వాళ్ల నాన్న మెగాస్టార్ అనే భరోసా ఉండి ఉండొచ్చు. 300 కోట్లు పెట్టి సినిమా చేసి, పెట్టిన డబ్బులు తిరిగొస్తాయా లేదా? అని ఆలోచించలేదు. మంచి ప్రయత్నం చేశాం అని అనుకుంటున్నాడు. నాకేంటి అనే ధీమా. నేనంత ధీమాగా, ధైర్యంగా ఆలోచించలేను.

● **చరణ్ 'ధైర్యం' మీరు. మరి మీ 'ధైర్యం' ఏంటి? మీరు యాక్టర్‌గా ఎదుగుతున్న క్రమంలో మీ మానసిక స్థితి ఎలా ఉండేది?**

నా ధైర్యం నేనే. ఎంత రెమ్యునరేషన్ తీసుకుంటున్నాను? ఎంత సంపాదిస్తున్నాను? ఎంత బ్యాంక్ బాలెన్స్ ఉంది అని కాకుండా ఎంత సేపటికీ బెస్ట్ సినిమాలు ఏం వస్తున్నాయి అని ఆలోచించేవాణ్ణి. ఇక్కడ నిలదొక్కుకోవాలి, మనం 'ద బెస్ట్' అనిపించుకోవాలి అనే తాపత్రయం ఎప్పుడూ

(మిగతా సినిమా పేజీలో)

– డి.జి. భవాని

## దుర్గమ్మకు దసరా అలంకారాలు

### మూడవరోజు అమ్మవారి అలంకారం
### శ్రీగాయత్రీదేవి



**ముక్తా విద్రుమ హేమ నీల ధవళచ్ఛాయై ర్ముఖై స్త్రీక్షణైః**
**యుక్తా మిందు నిబద్ధరత్నమకుటాం తత్వార్థవర్ణాత్మికామ్,**
**గాయత్రీం వరదా భయాం కుశకశా శ్శుభ్రం కపాలం గదాం**
**శంఖం చక్ర మదారవింద యుగళం హసైర్వహంతీం భజే**

శరన్నవరాత్రి మహోత్సవాలలో శ్రీ అమ్మవారిని శ్రీ గాయత్రీదేవిగా అలంకరిస్తారు. సకలమంత్రాలకీ మూలమైన శక్తిగా, వేదమాతగా ప్రసిద్ధి పొందిన ఈ గాయత్రీదేవి ముక్తా, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలతో ప్రకాశిస్తూ పంచ ముఖాలతో దర్శనమిచ్చే సంధ్యావందన అధిష్ఠానదేవత. ఈ తల్లి శిరస్సు నుంచి బ్రహ్మ, హృదయంలో విష్ణువు, శిఖయందు రుద్రుడు నివసిస్తుండగా ఈమె త్రిమూర్త్యాంశగా వెలుగొందుతోంది. సమస్త దేవతా మంత్రాలకీ ఈ గాయత్రీ మంత్రంతో అనుబంధం ఉంది. అందుకే ఆయా దేవతల మూలమంత్రాలతో గాయత్రిని చేర్చి ఉపాసన చేయడం జరుగుతుంది. సమస్తమైన దేవతలందరికీ నివేదన చేయబోయే పదార్థాలన్నిటిని గాయత్రీమంత్రంతో సంప్రోక్షణ చేసిన తరువాతే ఆయా దేవుళ్లకి నివేదన చేయబడతాయి. వరదాభయహస్తాలు ధరించి గాయత్రిగా దర్శనం ఇస్తుంది.

**నైవేద్యం: అప్పాలు**


SAKSHI MEDIA GROUP
www.sakshi.com

ఒక ఆలోచన
150 సంవత్సరాలు,
గాంధీయిజం
నుంచి
గాంధీగిరి
వరకు



మహాత్మా గాంధీ యొక్క వ్యాసాలు, ఛాయాచిత్రాలు,
భావజాలంపై దృష్టి సారించిన ప్రత్యేక ఎడిషన్,
గాంధీ 150 వ జయంతి వార్షికోత్సవం సందర్భంగా
సాక్షి తీసుకువస్తోంది.

మిస్సవ్వకుండా చదవండి సాక్షి!
అక్టోబర్ 02 న ప్రత్యేకంగా మీకోసం మీ సాక్షిలో...

కొత్తగా చందాదారులవ్వడానికి ఏజంట్, హాకర్,పేపర్ బాయ్ ని
సంప్రదించండి లేదా కాల్ చేయండి 1800 425 9899

సాక్షి ఫ్యామిలీ సినిమా
నల్లగొండ ॥ మంగళవారం
1-10-2019

# వెయ్యి ధన్యవాదాలు



"ఈ ఫొటో ఎవరు తీశారో కానీ వాళ్లకు వెయ్యి ధన్యవాదాలు. మా సూపర్ స్టార్‌ని, ఆయన సతీమణిని ఇలా చూడ్డానికి మా రెండు కళ్లూ చాలడం లేదు" అంటూ ఇక్కడున్న రజనీకాంత్, లతాల ఫొటో చూసి అభిమానులు మురిసిపోతున్నారు.

ప్రస్తుతం ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో రజనీకాంత్ 'దర్బార్' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ షూటింగ్ లొకేషన్‌కి రజనీ భార్య లత వెళ్లారు. అప్పుడు క్లిక్‌మనిపించిన ఫొటో ఇది. నిజంగానే సూపర్బ్ క్లిక్ కదూ.

# కనుల పండువగా సంతోషం



● డి. సురేశ్‌బాబు, 'దిల్' రాజు



● అల్లు అరవింద్, జమున



● రాజేంద్రప్రసాద్, ప్రేమ్ రక్షిత్

'సంతోషం' సినీ వారపత్రిక 17వ వార్షికోత్సవం, 'సంతోషం సౌత్ ఇండియా ఫిల్మ్ అవార్డ్స్ 2019' ప్రదానోత్సవం హైదరాబాద్‌లో కనుల పండువగా జరిగింది. సురేష్ కొండేటి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో తారల ప్రసంగాలు, నృత్యాలు, సరదా స్కిట్‌లు హైలైట్‌గా నిలిచాయి. తెలుగు, తమిళ్, మలయాళం, కన్నడ ఇండస్ట్రీలకు చెందిన పలువురికి అవార్డులు అందించారు.

65 సంవత్సరాలు సినీ జీవితం పూర్తయిన సందర్భంగా నటి జమున ప్రత్యేక పురస్కారాన్ని అందుకున్నారు. నిర్మాతలు అల్లు అరవింద్, డి. సురేశ్ బాబు ఈ అవార్డు అందించారు. ప్రముఖ ఫిల్మ్ జర్నలిస్టు గుడిపూడి శ్రీహరికి ఫిల్మ్ జర్నలిజంలో జీవిత సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేశారు. 'మహానటి'కిగాను ఉత్తమ సపోర్టింగ్ ఆర్టిస్టు అవార్డును రాజేంద్రప్రసాద్, అదే చిత్రంలో చిన్నప్పటి సావిత్రిగా నటించిన సాయి తేజస్విని బెస్ట్ చైల్డ్ ఆర్టిస్టు అవార్డును అందుకున్నారు. సీనియర్ నటి ప్రభ లెజెండరీ యాక్ట్రెస్ అవార్డును, అల్లు రామలింగయ్య అవార్డును 'వెన్నెల' కిశోర్ అందుకున్నారు. డి. రామానాయుడు స్మారక అవార్డును నిర్మాత 'దిల్' రాజు అందుకున్నారు.



● కార్తికేయ, శ్రియ

'అరవింద సమేత వీరరాఘవ' చిత్రానికి ఉత్తమ హాస్యనటునిగా సునీల్, 'ఆర్‌ఎక్స్ 100' చిత్రానికి బెస్ట్ క్యారెక్టర్ ఆర్టిస్టుగా రాంకీ, పృథ్వీరాజ్ ఆత్మీయ పురస్కారం అందుకున్నారు. 'రంగస్థలం' చిత్రానికి ఉత్తమ దర్శకుడి అవార్డును సుకుమార్ సతీమణి తబిత అందుకున్నారు. బెస్ట్ డెబ్యూ హీరో అవార్డును విశ్వక్‌సేన్, 'ఆర్‌ఎక్స్ 100' చిత్రానికి కార్తికేయ ఉత్తమ నటుడి అవార్డును అందుకున్నారు. శ్రీదేవి స్మారక అవార్డును శ్రియ అందుకున్నారు. 'అరవింద సమేత' చిత్రానికి బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్ అవార్డును తమన్ అందుకున్నారు. వీరితో పాటు మరికొంత మందికి అవార్డులు ప్రదానం చేశారు. ఈ వేడుకలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



● రామజోగయ్య శాస్త్రి, అబ్బూరి రవి, తిరు, గోపీచంద్, రాజేష్ కతార్, ఎంవీవీ సత్యనారాయణ

# మీ ప్రేమను తిరిగి ఇచ్చేస్తా

**- గోపీచంద్**

"నా నుంచి ప్రేక్షకులు ఎలాంటి అంశాలను కోరుకుంటారో అవన్నీ 'చాణక్య' సినిమాలో ఉన్నాయి. ఓ హీరోను ఎలా చూపించాలో తిరుగారు అలా చూపించారు" అని హీరో గోపీచంద్ అన్నారు. తిరు దర్శకత్వంలో గోపీచంద్, మెహరీన్ జంటగా, బాలీవుడ్ హీరోయిన్ జరీన్‌ఖాన్ కీలక పాత్రలో నటించిన చిత్రం 'చాణక్య'. ఎ.కె.ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ సినిమా ఈ నెల 5న విడుదలవుతోంది. వైజాగ్‌లో నిర్వహించిన ప్రీ రిలీజ్ వేడుకలో గోపీచంద్ మాట్లాడుతూ– "అనిల్ సుంకరగారికి సినిమాలంటే ఎంతో ప్యాషన్.. అలాంటి వ్యక్తితో కలిసి పనిచేయడాన్ని ఆస్వాదించాను. అబ్బూరి రవిగారు చాలా మంచి డైలాగ్స్ రాశారు. విశాల్ చంద్రశేఖర్, శ్రీచరణ్ పాకాల అద్భుతమైన సంగీతం అందించారు. మీ ప్రేమను ఈనెల 5న తిరిగి ఇచ్చేస్తా" అన్నారు. "'చాణక్య' సినిమా పెద్ద సక్సెస్ సాధించాలని కోరుకుంటున్నా" అన్నారు ఎంపీ, నిర్మాత ఎం.వి.వి.సత్యనారాయణ. డైరెక్టర్ తిరు మాట్లాడుతూ – "గోపీచంద్‌గారు సరికొత్త పాత్రలో, చాలా కష్టపడి చేసిన చిత్రమిది. ఆయన ఇష్టమైన సినిమాల లిస్టులో మా సినిమా కూడా ఉంటుంది" అన్నారు. "గోపీచంద్‌గారిని సరికొత్త కోణంలో చూపిస్తున్నాం" అన్నారు నిర్మాత అనిల్ సుంకర. నటుడు రాజేష్ కతార్, పాటల రచయిత రామజోగయ్యశాస్త్రి, సంగీత దర్శకుడు విశాల్ చంద్రశేఖర్, మాటల రచయిత అబ్బూరి రవి తదితరులు మాట్లాడారు. ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కిశోర్ గిరికిపాటి, సహ నిర్మాత: అజయ్ సుంకర, కెమెరా: వెట్రి పళనిస్వామి.

**రాలిన తార**

# షోలే కాలియా మరి లేడు



విజూ ఖోటే



'షోలే'లో కాలియాగా

షోలే సినిమాలో 'కాలియా' పాత్ర ద్వారా వాసికెక్కిన ప్రసిద్ధ హాస్యనటుడు విజూ ఖోటే (77) సోమవారం ముంబైలో తుది శ్వాస విడిచారు. 1964లో సినిమా రంగ ప్రవేశం చేసినప్పటికీ షోలే (1975)లో వేసిన కాలియా పాత్ర ద్వారా ప్రపంచ వ్యాప్త భారతీయ సినీ అభిమానులకు చేరువ అయ్యాడు. ఆయన దాదాపు 300 సినిమాల్లో నటించాడు. మరాఠ కుటుంబంలో జన్మించిన విజూ ఖోటే తన సోదరి, ప్రసిద్ధ నటి శోభా ఖోటే బాటలో నటుడయ్యాడు. నాటి మరో ప్రముఖ నటి దుర్గా ఖోటే ఈయనకు పిన్ని అవుతుంది. తొలి రోజుల్లో రౌడీగా, గుండాగా నటించిన విజూ ఖోటే తర్వాతి కాలంలో కామెడీ పాత్రలను ఎంచుకున్నాడు. ఆమిర్ ఖాన్, సల్మాన్ ఖాన్ నటించిన 'అందాజ్ అప్నా అప్నా'లో ఆయన వేసిన రాబర్ట్ వేషం పెద్ద హిట్ అయ్యింది. అందులో 'గల్తీసే మిస్టేక్ హోగయా' అనేది ఆయన ఊతపదం.

**తేరా క్యా హోగా కాలియా**

షోలేలో రామ్‌గడ్ గ్రామానికి మామూలు కోసం వచ్చే ముగ్గురు బందిపోట్లలో విజూ ఖోటే ఒకడుగా నటించాడు. నల్లచొక్కా, బుర్ర మీసాలతో ఆ రూపం అలాగే ప్రేక్షకులకు గుర్తుండిపోయింది. అయితే వారికి మామూలు ఇవ్వడానికి గ్రామపెద్ద సంజీవ్ కుమార్ నిరాకరిస్తాడు. గ్రామ రక్షణకు వచ్చిన ధర్మేంద్ర, అమితాబ్‌లను చూపిస్తాడు. వారిని చూసి విజూ ఖోటే 'ఠాకూర్‌నే హిజడోంకి ఫౌజ్ బనాయా' అని గేలి చేస్తాడు. కానీ రామ్‌గడ్ నుంచి పరాభవం ఎదుర్కొని వచ్చిన ఆ ముగ్గురినీ గబ్బర్ సింగ్ కాల్చి చంపుతాడు. కాల్చే ముందు విజూతో 'తేరా క్యా హోగా కాలియా' అని చెప్పిన డైలాగ్ చాలా ఫేమస్. 'సర్దార్... మైనే తుమ్హారా నమక్ ఖాయా' అంటాడు విజూ. 'అబ్ గోలీ ఖా' అంటాడు గబ్బర్ సింగ్. షోలే రిలీజయ్యాక విజూ ఖోటే ఎక్కడకు వెళ్లినా అభిమానులు కాలియా పేరుతోనే పిలవడం మొదలుపెట్టారు. ఆ సినిమా రిలీజై 40 ఏళ్లు అయినా ఇప్పటికీ ఆయన కాలియాగానే గుర్తింపు పొందాడు. ఇటీవల వచ్చిన అజయ్ దేవగణ్ సినిమా 'అతిథి కబ్ జావోగే'లో మళ్లీ కాలియాగా కనిపించాడాయన. తను, తన నటన తప్ప వేరే ఏ వ్యవహారాలు పట్టని విజూ ఖోటే పట్ల హిందీ పరిశ్రమలో మంచి గౌరవం ఉంది. ఆయన మృతి పట్ల చాలా మంది సంతాపం తెలియచేశారు.

# సై సైరా... భయ్యా!

(ఫ్యామిలీ మొదటిపేజీ తరువాయి)

ఉండేది. కొందరు పారితోషికం సరిగ్గా ఇచ్చేవారు.. కొందరు ఎగ్గొట్టేవారు. ఎప్పుడూ కూడా నాకు ఇంత కావాలని డిమాండ్ చేసింది లేదు. 2007లో 'శంకర్‌దాదా జిందాబాద్' చేస్తున్నంతవరకూ కూడా నిర్మాతలకు ఎంత మిగులుతుందని ఆలోచించి, దానికి తగినట్టుగా పారితోషికం తీసుకునేవాణ్ణి. డిమాండ్, కమాండ్ చేసిన సందర్భాలు ఎప్పుడూ లేవు. దానివల్ల 'మంచివాడిలా ఉన్నాడు. ఇతనితో సినిమా చేద్దాం' అని నిర్మాతలు నా దగ్గరకు వస్తారనుకునేవాడిని. నిర్మాత బతకాలి. తనుంటేనే మనకు బ్రతుకు తెరువు ఉంటుందని ఆలోచించేవాణ్ణి. నాతో సినిమాలు చేసిన నిర్మాతలందరూ 'మీతో సినిమా చేసిన తర్వాత మాకు ఇంత మిగులుతుందని భరోసా ఉంటుంది' అన్న సందర్భాలున్నాయి. లైఫ్ మొత్తం ప్రతిదీ ఆచి తూచి చేసుకుంటూ వచ్చాను.

● **టెన్షన్‌తో నిద్రలేని రాత్రులు.. ఏమైపోతాం అనే భయాలు ఉండేవా?**

'ఏమైపోతాం' అనే భయం ఎప్పుడూ లేదు. నా మీద నాకు నమ్మకం ఎక్కువ. 'చాన్స్ రావాలే కానీ ఇరగదీస్తాను' అనే కాన్ఫిడెన్స్ ఉండేది. అవకాశం రావాలి అంటే టాలెంట్ మాత్రమే సరిపోదు. మన క్యారెక్టర్ నచ్చాలి. 'ఇతనితో సినిమా తీస్తే కంఫర్ట్‌బుల్‌గా ఉంటుందయ్యా' అనుకోవాలి. మన ప్రవర్తన కూడా మన ఫ్యూచర్ మీద ప్రభావం చూపించే వీలుంది. నా క్యారెక్టర్‌ని, వ్యక్తిగత ప్రవర్తనను, టాలెంట్‌ను బిల్డ్ చేసుకుంటూ ముందుకు వెళ్లాను. చాలా కాన్ఫిడెంట్‌గా ఉండేవాణ్ని.

● **ఓకే... 'సైరా' చేయకముందు మీకు నచ్చిన దేశం కోసం పోరాడిన వీరుడు ఎవరు? ఇప్పుడు 'ఉయ్యాలవాడ నరసింహారెడ్డి' తర్వాత మీ అభిప్రాయం?**

మహాత్మా గాంధీ నా ఫేవరెట్ హీరో అని ఎప్పుడూ చెబుతుంటాను. మహాత్ముడు గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడు అని చదువుకున్నాం. ఆ తర్వాత హీరోయిక్‌గా అనిపించింది భగత్‌సింగ్.. ఆజాద్ చంద్రశేఖర్. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గురించి తెలుసుకున్నాక ఆయనలోని తెగువ, మొండితనం, ధైర్యం ఇన్‌స్పైరింగ్‌గా అనిపించింది. ఇంత గొప్ప వీరుడు మన తెలుగు ప్రాంతంలో ఉన్నారా? అని ఆయన మీద అభిమానం పెరిగిపోయింది. ఇప్పుడు నా వీరుల జాబితాలో ఈయన యాడ్ అయ్యారు.

● **మీ మనవళ్లు, మనవరాళ్లతో ఇలాంటి వీరుల కథలు చెబుతారా?**

చెప్పాను. మా పెద్ద పాప సుస్మిత అయితే 'సైరా'లో నాలాంటి కాస్ట్యూమ్స్ చిన్నవి తయారు చేయించి వాళ్ల పిల్లలకు వేసి ఫొటోలు తీసింది. వాళ్లు నాతోటి ఫొటోలు దిగారు. మా ప్రొడక్షన్ కంపెనీలో సీఎఫ్‌ఓగా పని చేసిన విద్య ఉంది. తను కూడా మా ఇంటి అమ్మాయే. విద్య కొడుకు ఆర్నవ్ ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి సంబంధించిన ఒక ఇంగ్లీష్ బుక్ కొనేశాడు. దాని మీద నాతో 'సైరా' అని సంతకం చేయించుకున్నాడు. సినిమా విడుదలయ్యే ముందు నరసింహారెడ్డి గురించి మొత్తం తెలుసుకోవాలని ఆ బుక్ మొత్తం కంఠస్థ పట్టాడు కూడా. నా గ్రాండ్ చిల్డ్రన్ అందరూ నన్ను 'భయ్యా' అంటారు. తాతయ్యా అని ఎవరూ పిలవరు. భయ్యా అని నేను పిలవమని చెప్పలేదు (నవ్వుతూ). వాళ్లే పిలుస్తుంటారు. భయ్యా చేస్తున్న సినిమా.. ఒక వారియర్ సినిమా.. సూపర్ మేన్ సినిమా అంట చూద్దాం అని వాళ్లంతా చాలా ఆసక్తిగా ఉన్నారు.

● **'సైరా'కి వాడిన నగల విషయంలో సుస్మితకు సలహా ఇచ్చింది సురేఖగారే అని విన్నాం...**

అవును. నయనతార, తమన్నా వాళ్లకు సుస్మిత పాత కాలం నగలను డిజైన్ చేసింది. ఆమ్రపాలి, మంగత్‌రాయ్ వాళ్లతో కలిసి చేసింది. వాళ్ల గురించి చెప్పింది సురేఖే. ఆ నగల్లో తమన్నా, నయనతార కుందనపుబొమ్మలా ఉన్నారు. రెగ్యులర్ సినిమాల్లో కనిపించేలా ఈ సినిమాలో ఉండరు.

● **మీరు సురేఖగారికి కొనిపెట్టిన నగల గురించి?**

నేను చాలా కొనిపెట్టాను. ఈ మధ్యన హాలీడేకు వెళ్లాం. మొన్న లాస్ట్ బర్త్‌డేకు ఐదు క్యారెట్ల డైమండ్ స్టడ్స్ ఇచ్చాను. చాలా హ్యాపీ ఫీల్ అయింది. అయితే సురేఖ సింపుల్ ఉమన్. ఏదైనా కొనిపెడతానంటే నాకెందుకు? పిల్లలకు కొనిపెడదాం అంటుంది. మరి నువ్వూ అనుభవించాలి కదా అంటుంటాను. ఇక మా రోల్స్ రాయల్స్ కారు ఎక్కాలంటే నేను ఉండాల్సిందే. 'మీరు పక్కన ఉన్నప్పుడు ఆ కారులో వెళితే గర్వంగా ఉంటుంది. నేను ఒక్కదాన్నే ఎక్కితే నాకు అస్సలు ఇష్టం ఉండదు' అంటుంది. ఆ కారులో తను ఒక్కతే వెళ్లదు. అంత సింపుల్.



● **'సైరా' సినిమా ఎందుకు చూడాలి అంటే తెలియని చరిత్ర కోసం చూడాలి. యువతను ప్రభావితం చేసేలా నరసింహారెడ్డి కథను చూపించగలిగారా?**

సురేందర్ రెడ్డిని ఈ సినిమాకి డైరెక్టర్‌గా అడిగినప్పుడు కొంచెం టైమ్ కావాలన్నాడు. తర్వాత కొన్ని రోజులు టచ్‌లో లేకపోవడంతో 'చేయకూడదనుకుంటున్నాడా?' అనిపించింది. అయితే కథతో సహా వచ్చాడు. చాలా అద్భుతంగా అనిపించింది. నరసింహారెడ్డి కథను తను తీసిన విధానం చూసేవారిని ప్రభావితం చేస్తుంది. ఈ సినిమాలో చిరంజీవిని చూడరు. ఒక పాత్రను చూస్తారు. సినిమాలో ఏం కోరుకుంటారో అవన్నీ ఉండటంతో పాటు ఒక మెసేజ్ ఉంటుంది. చాలామందిలో దేశభక్తి క్షీణిస్తున్న ఈ తరుణంలో మన పూర్వీకులు ఎంత సఫర్ అయ్యారు? బానిస బతుకు బతికి ఎన్ని కష్టాలు పడ్డారు వాళ్లందరి ప్రాణత్యాగాల ఫలమే మన స్వాతంత్ర్యం అన్నది తెలుసుకోవాలి. వాళ్లందరినీ తలచుకోవాలి. గొప్పగా వాళ్లను స్మరించుకోగలిగితే అదే మనం వాళ్లందరికీ ఇచ్చే నివాళి. అలాంటి ఫీలింగ్ కలగాలంటే సినిమాను మించిన పవర్‌ఫుల్ మీడియమ్ లేదని అనుకుంటా. యువతరం చూడాల్సిన సినిమా.

● **నిజానికి ఇప్పుడు మీ మనవళ్లు, మనవరాళ్లతో ఆడుకున్నంత ఎక్కువగా అప్పట్లో మీ పిల్లలతో ఆడుకోలేకపోయారు. ఇప్పుడు మీ భార్య సురేఖ గారి ఫీలింగ్ ఏంటి?**

కష్టపడి పైకి వచ్చే రోజుల్లో నిరంతరం షూటింగ్‌లో ఉండి, పిల్లలు ఎలా ఎదిగారో కూడా తెలియలేదు. ఈ మధ్య నేను మా గ్రాండ్ చిల్డ్రన్‌తో ఆడుకుంటున్నాను. నేల మీద వాళ్లతో దొర్లుతున్నాను. అలా వాళ్లతో ఆడుకుంటుంటే పక్కనే సురేఖ నన్ను అలా గమనిస్తూ ఉంది. ఏంటి అని కళ్లతోనే అడిగాను. 'ఏం లేదు.. మన పిల్లలతో మీరు ఎప్పుడు ఇలా ఆడుకున్నారా? అని గుర్తు తెచ్చుకుంటున్నాను. నాకు అస్సలు గుర్తు కూడా రావడం లేదు' అంది. అదేంటి 'ఎప్పుడైనా హాలిడేస్ అప్పుడు కలసి సరదాగా గడిపేవాళ్లం కదా' అన్నాను. 'అది సంవత్సరానికి ఒక్కసారో రెండు సార్లోనే కదా. పండగలకు కూడా మీరు ఉండేవారు కాదు' అని చెప్పింది. నాకే కాదు ప్రొఫెషనల్ లైఫ్‌లో బిజీగా ఉండే ప్రతి ఒక్కరికీ ఇది కామన్. బ్రతుకుతెరువు కోసం కష్టపడే రోజుల్లో పిల్లల ఆలనా పాలనా చూసుకునే తీరిక కూడా ఉండదు. వాళ్లు ఎప్పుడు పెరిగి పెద్దవాళ్లు అయ్యారో కూడా కళ్లారా చూసుకునే వీలుండదు. నాకు ముగ్గురు పిల్లలుంటే నేను ఇంటికి రాగానే సుస్మిత, చరణ్ నా దగ్గరకు పరిగెత్తుకుంటూ వచ్చేవాళ్లు. వాళ్లను దగ్గరకు తీసుకొని ముద్దు చేసేవాణ్ని. ఆ తర్వాత మేడపైకి వెళ్లిపోతుంటే సురేఖ 'ఏవండీ.. ఒక్క నిమిషం మీకు మూడో పాప కూడా ఉంది గుర్తుందా?' అనేది. 'సారీ.. సారీ' అంటూ తన గదిలోకి వెళ్లి శ్రీజను చూసేవాణ్ని. అప్పుడు శ్రీజ నెలల పిల్ల. ఇంకా నడక రాలేదు. దగ్గరకి వచ్చిన ఇద్దరి పిల్లలను ముద్దాడి, మూడో బిడ్డ గురించి మరచిపోయేవాణ్ణి. అంతలా పని చేశాను. అంత పని చేయకపోతే 33 సంవత్సరాల నా సినీ కెరీర్‌లో 150 సినిమాలు చేయడానికి కుదిరేది కాదు. రోజుకి 2–3 షిఫ్ట్‌లు చేసేవాణ్ణి.

● **33 ఏళ్లు నాన్‌స్టాప్‌గా పని చేశాక వచ్చిన ఆ గ్యాప్ అనేది మీ ఫ్యాన్స్‌కు చాలా బాధగా ఉండి ఉంటుంది. మీకెలా అనిపించేది?**

బాస్ సినిమాలు రావడం లేదనే ఫీలింగ్ వాళ్లకు ఉండి ఉండొచ్చు కానీ ఆ సమయంలో నేను తీసుకున్న నిర్ణయం సబబే. నేను చేసిన సర్వీస్ నాకు తృప్తిని ఇచ్చింది. ఆ తర్వాత నేను ఉన్న కాంగ్రెస్ పార్టీయే లేకుండా పోవడం? ఎటు వెళ్లాలి? అని అగమ్యగోచరంలో ఉండటం సినిమా ఇండస్ట్రీ నన్ను వెల్కమ్ చెప్పడంతో మళ్లీ వచ్చేశాను. నన్ను ఎంతగా ప్రేమించారు అని చెప్పడానికి 'ఖైదీ నంబర్ 150'యే నిదర్శనం. రాజకీయాలు చూశాను, సినిమా పరిశ్రమ చూశాను కానీ సినిమా పరిశ్రమలో ఉండే తృప్తిగానీ, నేను పొందిన ఆనందం కానీ రాజకీయాల్లో నాకు రాలేదు. సినిమా పరిశ్రమ చాలా గొప్పది అనే ఫీలింగ్ నాకు ఉంది. నీ సంతోషం కోసం నువ్వు సినిమాలు చేసుకుంటూ వెళుతూ నిస్వార్థంగా నిన్ను ఆదరించి, కింగ్‌లాగా చూస్తారు. డెమీగాడ్‌లానూ చూస్తారు. అనుభవపూర్వకంగా తెలుసుకొని చెబుతున్నాను సినిమా పరిశ్రమలాంటిది మరొటి లేదు.



సతీమణి సురేఖతో...

● **నెక్ట్స్ కొరటాల శివ దర్శకత్వంలో చేయబోయే సినిమా గురించి?**

ఆయన స్టయిల్లో ఉంటుంది. ఆయన స్టయిల్లో నేను చేయడం కొత్తగా ఉంటుంది. లుక్ పూర్తిగా సెట్ కాలేదు. త్వరలోనే కొరటాల శివగారే ప్రకటిస్తారు.

● **ఫైనల్లీ.. ఈ ప్రొఫెషన్ మిమ్మల్ని మెగాస్టార్‌ని చేసింది. వేలమంది అభిమానులను ఇచ్చింది. అదే వృత్తి మిమ్మల్ని కడుపు నిండా భోజనం చేయనివ్వలేదు, కంటి నిండా నిద్రపోనివ్వలేదు...**

వేళకు తినాలని, కడుపు నిండా తినాలని మన శరీరానికి ఆకలి ఎలా ఉంటుందో మన ఆత్మకి కూడా ఒక ఆకలి ఉంటుంది. ఆ సోల్‌కి కావాల్సింది దొరికితే ఫిజికల్ హంగ్రీ అనేది అసలు సమస్యే కాదు. అభిమానులు, ప్రేక్షకుల ప్రేమాభిమానాలతో నా సోల్ నిండుగా, సంపూర్ణంగా ఉంది. అందుకని 'డైట్' చేస్తున్నా ఏమీ అనిపించడంలేదు. 'ఐయామ్ హ్యాపీ'.



సాక్షి సాగుబడి
నల్లగొండ
మంగళవారం 1-10-2019

ప్రకృతితో సామరస్యంగా మెలిగితేనే మన జీవితం బాగుంటుంది. లేదంటే ప్రకృతి వనరుల విధ్వంసమే మిగిలేది!
– బిల్ మాలిసన్, పర్మాకల్చర్ పితామహుడు



హస్త కార్తె : సెప్టెంబర్ 27 నుంచి

- రూ. 50 వేలకే చిన్న ట్రాక్టర్!
- ఆవిష్కరించిన మహారాష్ట్ర స్కూలు విద్యార్థి
- దుక్కి దున్నటం నుంచి పంట కోత వరకు అనేక పనులకు ఉపయోగం
- ట్రాక్టర్, 8 పరికరాలు సహా రూ. 50 వేలు



# రూ. 50 వేలకే చిన్న ట్రాక్టర్!

**గ్రామీణ ప్రజలు, ముఖ్యంగా వ్యవసాయదారుల అభివృద్ధికి దోహదపడే ఆవిష్కరణలను వెలువరించిన గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఆవిష్కర్తలకు, స్టార్టప్ సంస్థలకు 'రూరల్ ఇన్నోవేటర్స్ స్టార్టప్ కాంక్లేవ్-2019' వేదికైంది. సెప్టెంబర్ 27-28 తేదీల్లో హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని జాతీయ గ్రామీణాభివృద్ధి-పంచాయతీరాజ్ సంస్థ (ఎన్.ఐ.ఆర్.డి.-పి.ఆర్.) ఈ ఎగ్జిబిషన్‌ను నిర్వహించింది. గ్రామ స్వరాజ్యం కోసం కలలు కన్న మహాత్మాగాంధీజీ 150వ జయంతి సందర్భంగా గ్రామీణ ఆవిష్కరణల విశిష్టతను, ఆవశ్యకతను ఎన్.ఐ.ఆర్.డి.-పి.ఆర్. ఎలుగెత్తి చాటడం, జేజేలు పలకడం విశేషం. వ్యవసాయం-అనుబంధ రంగంలో బహుమతి గెల్చుకున్న ఆవిష్కరణల్లో గ్రాఫ్టింగ్/బడ్డింగ్ టూల్స్ ఆవిష్కర్త పి.డి. ఉషప్‌కు మొదటి బహుమతి రాగా, చిన్న/మెట్ట రైతులకు ఉపయోగపడే చిన్న ట్రాక్టర్‌ను రూపొందించిన మహారాష్ట్ర స్కూలు విద్యార్థి అంకిత్‌కు రెండో బహుమతి లభించింది.
ఆ వివరాలు 'సాగుబడి' పాఠకులకు ప్రత్యేకం..**

అనికేత్ దాదాసాహెబ్ భిసెకు 17 ఏళ్లు. వాళ్లది మహారాష్ట్ర సతార జిల్లాలోని ఖటవ్ తాలూకా మయని గ్రామం. అనికేత్ తండ్రి దాదాసాహెబ్ భిసె 3 ఎకరాల మెట్ట రైతు. వాళ్లది కరువు ప్రాంతం. వ్యవసాయం చేస్తున్న తన తండ్రి వంటి రైతులకు కూలీలు దొరక్క పొలం పనులు కుంటు పడుతున్నాయి. మరోవైపు యువత ఉపాధి కోసం ముంబై, పుణేలకు వలసపోతున్నారు. ఈ నేపథ్యంలో అనికేత్ తన తండ్రి వ్యవసాయ అవసరాల కోసం చిన్న ట్రాక్టర్‌ను మూడేళ్ల క్రితం రూపొందించాడు. భారత్ మాత విద్యాలయ్ అండ్ జూనియర్ కాలేజ్‌లో అప్పట్లో 8వ తరగతి చదివే వాడు. ఇప్పుడు 11వ తరగతిలో ఉన్నాడు. తీరిక ఉన్నప్పుడల్లా తల్లిదండ్రులతో పొలానికి వెళ్లే అలవాటున్న అనికేత్‌కు తక్కువ ఖర్చుతో తయారయ్యే చిన్న ట్రాక్టర్ ఉంటే తన తండ్రికి చాలా ఉపయోగంగా ఉంటుందన్న ఆలోచన చేశాడు. ఆ దిశగా ప్రయత్నించి ఒక ట్రాక్టర్‌ను రూపొందించాడు. మూడు అడుగుల ఎత్తు, రెండు అడుగుల వెడల్పు ఉండే దీని ప్రత్యేకత ఏమిటంటే.. దుక్కి దున్నటంతో పాటు అనేక వ్యవసాయ పనుల్లో ఉపయోగపడుతుంది. మూడేళ్ల క్రితం 4 హెచ్.పి. ఇంజిన్‌కు, అందుబాటులో ఉన్న కొన్ని విడి పరికరాలు జోడించి విజయవంతంగా చిన్న ట్రాక్టర్‌ను తయారు చేశాడు. ఆ చిన్న ట్రాక్టర్‌ను తయారు చేసి వాడుతున్న క్రమంలో వచ్చిన అనేకానేక సమస్యలను పరిష్కరించుకుంటూ.. దాదాపుగా అన్ని రకాల వ్యవసాయ పనులు చేసేలా దీన్ని తీర్చిదిద్దాడు అనికేత్.

మొత్తం 8 రకాల పనులు చేస్తుంది. ప్రతి పనికీ అటాచ్‌మెంట్‌ను మార్చుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం హైడ్రాలిక్ సదుపాయం కూడా కల్పించడం విశేషం. ఒకదాన్ని తొలగించి, మరొక అటాచ్‌మెంట్‌ను జోడించడం చాలా సులువుగా చేసుకునే వీలుంది.

తక్కువ ఖర్చుతోనే ట్రాక్టర్‌ను, పరికరాలను తయారు చేస్తున్నారు. ట్రాక్టర్ రూ. 30 వేలు. ఆటోమేటిక్ హో రూ. 3 వేలు. రోటర్ రూ. 5 వేలు. హారో రూ. 1,500. విత్తనం, ఎరువులు వేసే పరికరం రూ. వెయ్యి, పంట కోత పరికరం రూ. 1500. చదును చేసే పరికరం రూ. వెయ్యి, ట్రాలీ రూ. 2 వేలు.

ఈ పరికరాలు సహా 4 హెచ్.పి. ట్రాక్టర్‌ను తయారు చేయడానికి రూ. 45,000 నుంచి 50,000 వరకు ఖర్చవుతుందని అనికేత్ 'సాక్షి సాగుబడి'తో చెప్పారు.

ఎన్.ఐ.ఆర్.డి.- పి.ఆర్. నిర్వహించిన పోటీల్లో అనికేత్‌కు బెస్ట్ ఇన్నోవేటర్‌గా సెకండ్ ప్రైజ్‌తో పాటు రూ. 50 వేల నగదు బహుమతి లభించింది. దీనికి ముందు ప్రతిష్టాత్మక అశోకా యూత్ ఛేంజ్ మేకర్ అవార్డుతోపాటు ఫ్యూచర్ అగ్రికల్చర్ లీడర్స్ ఆఫ్ ఇండియా(ఎఫ్.ఎ.ఎల్.ఐ.) ఇన్నోవేషన్ అవార్డును కూడా అనికేత్‌ను వరించాయి. స్ఫూర్తిదాయకమైన ఈ ప్రయాణంలో అనికేత్‌కు ఫ్యూచర్ అగ్రికల్చర్ లీడర్స్ ఆఫ్ ఇండియా సంస్థ మార్గదర్శకంగా నిలిచింది. మహారాష్ట్ర, గుజరాత్‌లలో వర్షాధార వ్యవసాయదారుల సంక్షేమం కోసం పనిచేస్తున్న ఈ సంస్థ వెన్నుదన్నుగా నిలిచింది. యువతరం వ్యవసాయంలో నిలదొక్కుకోవడానికి ఇటువంటి గ్రామీణ ఆవిష్కరణలు ఎంతగానో ఉపయోగపడతాయని ఎఫ్.ఎ.ఎల్.ఐ. డిప్యూటీ మేనేజర్ రోహిణీ చెప్పారు.

ఈ ఏడాది జూన్–జూలై నెలల్లో అనికేత్ తన ట్రాక్టర్‌ను తమ గ్రామంలో ఇతర రైతులకు అద్దెకు ఇవ్వడం ప్రారంభించాడు. కనీసం 50 ఎకరాల్లో ఇది పనిచేసింది. ఎకరానికి రూ. 2 వేల చొప్పున రూ. లక్ష మేరకు ఆదాయాన్ని సైతం ఈ ట్రాక్టర్ అనికేత్‌కు సంపాయించి పెట్టింది. ఇందులో రూ. 20 వేలు ఖర్చులు పోను రూ. 80 వేలు ఆయనకు నికరాదాయంగా సమకూరటం విశేషం. అతను ఆవిష్కరించిన ఈ చిన్న ట్రాక్టర్ రైతులకు క్షేత్రస్థాయిలో ఎంత ఉపయోగకారిగా ఉందో చెప్పడానికి ఇంతకన్నా మరో మంచి ఉదాహరణ ఏమి ఉంటుంది?

ఏవైనా సంస్థలు ఆర్థిక తోడ్పాటునందిస్తే ఈ చిన్న ట్రాక్టర్లను ఎక్కువ సంఖ్యలో తయారు చేయించి రైతాంగానికి అందుబాటులోకి తేవాలని ఆలోచిస్తున్నామని అనికేత్‌కు తోడ్పాటునందిస్తున్న ఎఫ్.ఎ.ఎల్.ఐ. సంస్థ వ్యవసాయ నిపుణుడు విక్రమ్ జరేకర్ (86001 17768) సంబరంగా చెప్పారు. ఆవిష్కర్త అనికేత్‌ను 98816 55568 నంబరులో సంప్రదించవచ్చు.
**ఈమెయిల్:**
vikram.fali_agrieducation@yahoo.com



## గ్రాఫ్టింగ్, బడ్డింగ్ టూల్స్

తక్కువ కాలంలోనే అధిక ఉత్పత్తిని ఇవ్వగలిగేలా కూరగాయలు, పండ్ల మొక్కలను గ్రాఫ్టింగ్, బడ్డింగ్ చేయడం నైపుణ్యంతో కూడిన పని. అయితే, ఇందుకు తగిన పనిముట్లు అందుబాటులో లేవు. ఈ రంగంలో 25 ఏళ్ల అనుభవం ఉన్న కేరళలోని ఎర్నాకుళానికి చెందిన రైతు పి. డి. ఉషప్ ఈ సమస్యకు పరిష్కారం చూపారు. గ్రాఫ్టింగ్, బడ్డింగ్ టూల్స్ తయారు చేశారు. వీటి సాయంతో ఒక రోజు శిక్షణ పొందిన వారెవరైనా గ్రాఫ్టింగ్, బడ్డింగ్ పద్ధతుల్లో తక్కువ రోజుల్లోనే కాపునకు వచ్చే, అధిక దిగుబడినిచ్చే మొక్కలను తయారు చేసుకోవచ్చు. టూల్స్ లేకుండా చేస్తే సక్సెస్ రేటు 50% మాత్రమేనని, టూల్స్‌తో చేస్తే 95% ఉంటుందని ఉషప్(94957 76326) తెలిపారు.
pachappugreenhouse@gmail.com

## ఆటోమేటిక్ సోలార్ స్ప్రేయర్

కషాయాలు, పురుగుమందులను త్వరితగతిన పిచికారీ చేసే సౌర విద్యుత్తుతో నడిచే ఆటోమేటిక్ సోలార్ మౌంటెడ్ స్ప్రేయర్‌ను సయ్యద్ సుభానీ రూపొందించారు. ఆయన స్వగ్రామం గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలంలోని నాగబైరు పాలెం. ఇది పూర్తిగా చార్జ్ అయిన బ్యాటరీతో 4 గంటల పాటు పనిచేస్తుంది. మనిషి తేలికగా నడుపుతూ వెళ్లుంటే.. అంతరసేద్యం చేస్తూనే కషాయాలు, పురుగుమందులు, జీవామృతంలను 12 అడుగుల దూరం పిచికారీ చేస్తుంది. దీని వెడల్పు 28 అంగుళాలు. పత్తి, మిర్చి, అపరాలు, పొగాకు పంటలకు అనుకూలం. బటర్ ఫ్లై సదుపాయం ఉండటంతో 5 అడుగుల ఎత్తున ఉన్న పండ్ల చెట్లపైనా పిచికారీకి పనికొస్తుంది. పొలంలో పని లేనప్పుడు బైక్ క్లీనింగ్‌కు, పశువుల షెడ్డు క్లీనింగ్‌కు కూడా స్ప్రేయర్‌గా దీన్ని ఉపయోగించుకోవచ్చు. కనీసం 26 డిగ్రీల ఉష్ణోగ్రతలోనే సోలార్ చార్జింగ్ జరుగుతుంది. బ్యాటరీని సాధారణ విద్యుత్తుతో కూడా చార్జ్ చేసుకోవచ్చని సుభానీ(98486 13687) తెలిపారు.





## పొలాన్ని చదును చేస్తుంది

దమ్ము చేసిన తర్వాత వరి నాట్లకు ముందు పొలాన్ని చదునుచేసుకోవటం అవసరం. కరీంనగర్ జిల్లా ముత్తారం మండలం శరవరం గ్రామానికి చెందిన రైతు పిట్టల రాములు ఇందుకోసం ఒక యంత్రాన్ని తయారు చేశారు. కలుపు యంత్రానికి మార్పులు చేసి.. రూ. 200 ఖర్చుతో రెండెకరాల వరి పొలాన్ని చదును చేసే యంత్రాన్ని రూపొందించారు. పొలం చదునుగా లేకపోతే పంటకు నీటి తడులు ఇవ్వడంలో ఇబ్బందులు వస్తాయి. ఈ కారణంగా పంట ఎదుగుదల కూడా సమంగా ఉండకపోవచ్చు. చదును చేసే ఈ యంత్రం వీడర్‌గా కూడా పనిచేస్తుందని రాములు (97040 02 425) తెలిపారు.

## రిమోట్ ద్వారా పొలం పనులు

బెంగళూరుకు చెందిన ఇంజినీర్లు గురుప్రసాద్, ప్రతీక్ రిమోట్‌తో నడిచే రాబోట్(ఫామ్‌బోట్)ను తయారు చేశారు. కిలోమీటరు దూరంలో ఉండి రిమోట్ ద్వారా దీనితో పొలంలో పనులు చేయించుకోవచ్చు. జీపీఎస్‌తో అనుసంధానం చేస్తే రోజూ తనంతట తనే నిర్దిష్ట సమయంలో నిర్దేశిత పనులు చేస్తుంది. వరి, చిరుధాన్య పంటల కోతకు ఉపయోగపడుతుంది. పంటలపై పురుగుమందులు, కషాయాలను ఎకరంలో 2 గంటల్లో పిచికారీ చేస్తుంది. 300 కిలోల వరకు బరువును కూడా తీసుకెళ్తుంది. రైతులు తమ పంటలు, పొలాలకు ఉన్న ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా అటాచ్మెంట్లు తయారు చేయించుకొని దీనికి అనుసంధానం చేసుకోవచ్చని గురుప్రసాద్ (99016 91732) తెలిపారు. ఏదైనా అడ్డం వస్తే ఆగిపోతుంది. అడ్డు తొలగిన తర్వాత మళ్లీ కదులుతుంది. సోలార్ బ్యాటరీతో నడుస్తుంది. టెక్నాలజీ వాడే అలవాటున్న యువ రైతులకు ఉపయోగం.



# తాత ఇచ్చిన ఇంటిపంట కానుక

ఇంటి పంట

**నాన్నమ్మ, తాతయ్య మనుమరాలికి పుట్టినరోజు కానుకగా సాధారణంగా అయితే బొమ్మలో, నగలో కానుకలుగా ఇస్తూ ఉంటారు. కానీ, ఘట్‌కేసర్‌లో ఓ బాలికకు వాళ్ల నాన్నమ్మ తాతయ్య మాత్రం ఆర్గానిక్ టెర్రస్ కిచెన్ గార్డెన్‌ను కానుకగా ఇచ్చి ఆదర్శంగా నిలిచారు. గత మూడున్నర నెలలుగా ఇంటిల్లపాదీ ఆరోగ్యదాయకమైన తాజా ఆకుకూరలు, కూరగాయలు పండించుకొని తింటున్నారు..**

మనుమరాలికి పుట్టిన రోజు సందర్భంగా అపురూపమైన కానుక ఇచ్చారు చందుపట్ల వినోద, శ్రీనివాస్‌రెడ్డి దంపతులు. వారిది మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పట్టణం. కుమారుడు జీవన్‌రెడ్డి కుమార్తె ఆద్య పుట్టిన రోజు సందర్భంగా ఆరు నెలల క్రితం వారు విభిన్నంగా ఆలోచించారు. ఆలోచనను ఆ వెంటనే ఆచరణలో పెట్టారు. చూడచక్కని ఫైబర్ టబ్‌లను, మొక్కలను కొని తెచ్చి కొద్ది రోజుల్లోనే ఇంటిపైన నిండైన ఇంటిపంటలను తీర్చిదిద్దారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఆద్యతోపాటు గార్డెన్‌లో పనిచేస్తూ రసాయన ఎరువులు లేకుండా పూర్తి సేంద్రియ పద్ధతిలో కుటుంబానికి అవసరమైన ఆకుకూరలు, కూరగాయలు పండిస్తున్నారు.



### మిద్దెపై అపురూపమైన తోట



కృత్రిమ ఎరువులు లేకుండా పండించిన కూరగాయలు ఆరోగ్యానికి మంచిది. వ్యవసాయంలో ఉన్న అనుభవంతో మిద్దె తోటను మా మనుమరాలు ఆద్య జన్మదినం కానుకగా ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది.
– చందుపట్ల వినోద, ఘట్‌కేసర్, మేడ్చల్ జిల్లా

మిద్దెతోట నిపుణుడు తుమ్మేటి రఘోత్తమరెడ్డి స్ఫూర్తితో తమ మనుమరాలి పుట్టిన రోజు సందర్భంగా డాబాపై కూరగాయల తోటను ఏర్పాటు చేసినట్లు వినోద, శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ మండలం అంకుషాపూర్‌లో తయారవుతున్న ఫైబర్ టబ్‌లు 40 తెప్పించి గార్డెన్‌లో ఉపయోగించారు. భువనగిరి అమేయ కృషి వికాస కేంద్రం నుంచి పండ్ల మొక్కలు, శంకర్‌పల్లిలోని గోపాల్ నర్సరీ నుంచి తెచ్చిన కూరగాయ మొక్కల నారును నాటారు. గత మూడున్నర నెలలుగా పుష్కలంగా ఆకుకూరలు, కూరగాయలు పండించుకుంటున్నారు.

మొత్తం 45 టబ్బుల్లో పరిమాణాన్ని ఒక్కో టబ్బు రూ. 1,500–4,500కు కొనుగోలు చేశారు. ట్రాక్టర్ ఎర్ర మట్టికి రూ. 4 వేలు, 15 బ్యాగుల సేంద్రియ ఎరువులకు రూ. 4,500లు, 15 బ్యాగులు కోకోపిట్‌కు రూ. 4,500, 5 బ్యాగుల వేప పిండికి రూ. 5 వేలు ఖర్చు చేశారు. మొత్తం గార్డెన్ ఏర్పాటుకు రూ. 1.5 లక్షలను వెచ్చించారు.

చిక్కుడు, బీర, సొర, కాకర, తీగజాతి కూరగాయలు, క్యాబేజీ, బెండ, గోరుచిక్కుడు, టమాట, వంకాయ తదితర, ఆకుకూరలు పాలకూర, మెంతికూర, బచ్చలి, గోంగూర, చుక్కకూర, మునగ, దానిమ్మ, మిరప, కరివేపాకు, నిమ్మ, గులాబీ, తులసి, మల్లె, మందార, చామంతి, గన్నేరు, వెల్లుల్లి, కాలీఫ్లవర్, క్యాబేజీ, దోస పండిస్తున్నారు. సపోట, బత్తాయి, బొప్పాయి, ప్యాషన్ ఫ్రూట్, అరటి, మిర్చి, వాటర్ ఆపిల్ వంటి పండ్ల మొక్కలు కూడా పెంచుతున్నారు.

**సేంద్రియ కూరల రుచే వేరు**

'మా కిచెన్ గార్డెన్‌లో తిరుగుతుంటే చిన్న పిల్లల మధ్య తిరుగుతున్నట్లు అనిపిస్తుంది. నిత్యం కొంత సమయాన్ని గార్డన్‌లో గడుపుతాం' అంటున్నారు ఆద్య తండ్రి జీవన్ రెడ్డి. సేంద్రియ కూరల రుచే వేరు. ఫైబర్ టబ్‌లతోనే మొత్తం గార్డెన్‌ను ఏర్పాటు చేశాం. మొదట్లో ఖర్చు ఎక్కువే అనిపించినా టబ్‌లు 20 ఏళ్లు మన్నుతాయి కాబట్టి పర్వాలేదు అన్నారు జీవన్‌రెడ్డి (98851 99985) సంతోషంగా.

– గంట సత్యనారాయణ, సాక్షి, ఘట్‌కేసర్, మేడ్చల్ జిల్లా

## 7న జడ్చర్లలో సిరిధాన్య వంటకాలపై శిక్షణ

రైతులోకం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 7(సోమవారం) ఉ. 10 గం. నుంచి సా. 5. గం. వరకు మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని చంద్రా గార్డెన్ (సిగ్నల్ గడ్డ)లో సిరిధాన్యాల వంటకాలపై మిల్లెట్ రాంబాబు శిక్షణ ఇవ్వనున్నారు. ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాసగౌడ్, జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొంటారని రైతులోకం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ రాంకిషన్ తెలిపారు. ప్రవేశం ఉచితం. వివరాలకు.. 94407 12021, 81868 86807.

## 6న పండ్ల తోటల్లో నాటుకోళ్ల పెంపకంపై శిక్షణ

గుంటూరు జిల్లా పుల్లడిగుంట రైతు శిక్షణా కేంద్రంలో అక్టోబర్ 6(ఆదివారం)న ఉ. 10 గం. నుంచి పండ్ల తోటల్లో తక్కువ ఖర్చుతో నాటు కోళ్ల పెంపకంపై రైతులకు ప్రకాశం జిల్లా దర్శి రైతు కెవి నరసింహారెడ్డి శిక్షణ ఇస్తారని రైతునేస్తం ఫౌండేషన్ అధ్యక్షులు డా. వై. వెంకటేశ్వరరావు తెలిపారు. వివరాలకు.. 97053 83666, 0863–2286255.

• డెయిరీ డైరీ-9

# పశు దాణాకు ప్రత్యామ్నాయం అజొల్లా

పాడి పరిశ్రమలో పశుదాణాకు ఎంతో ప్రాధాన్యం ఉంది. అయితే, పశుదాణాలో వాడే వేరుశనగ చెక్క, పత్తి చెక్కలు ఖర్చుతో కూడుకున్నవి కావడం వల్ల పాడి రైతులు ఆర్థికంగా ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో వాటికి ప్రత్యామ్నాయంగా అజొల్లా వాడకం వల్ల రైతుకు ఆర్థికంగా లబ్ధి చేకూరుతుంది. పశువుల దాణాలో ప్రొటీన్లను అందించే వేరుశనగ చెక్క, పత్తి చెక్కలకు ప్రత్యామ్నాయంగా 25% ప్రొటీన్లు గల అజొల్లా వాడడం ద్వారా ఖర్చు తగ్గించవచ్చు.

- అజొల్లా – ఆకుపచ్చ ఫెర్న్ జాతికి చెందిన మొక్క. ఇది నీటి మీద తేలుతూ ఉంటుంది.
- ఎండబెట్టిన అజొల్లా పొడిలో 25–35 శాతం మాంసకృత్తులు, 10–15 శాతం మినరల్స్ ఉంటాయి. కెరొటిన్, బి 12 విటమిన్లు కూడా ఎక్కువగా ఉంటాయి.
- దీనిలో తక్కువ లిగ్నిన్ ఉండటంతో పశువులు తేలికగా జీర్ణం చేసుకుంటాయి.
- రోజూ 1.5 నుంచి 2 కిలోల అజొల్లాను పాడి పశువులకు మేపినట్లయితే పాల దిగుబడిలో 15–20 శాతం వృద్ధి గమనించవచ్చు. దాణాలో వేరుశనగ పిండికి బదులుగా అదే పరిమాణంలో అజొల్లాను వాడవచ్చు. అజొల్లా వాడకం వల్ల పాల నాణ్యత పెరగడమే కాకుండా, పశువుల ఆరోగ్యం వృద్ధి చెందుతుంది.
- అజొల్లాను దాణాగా వాడటం ద్వారా దాణా ఖర్చులో 20–25 శాతం తగ్గటమే కాకుండా వెన్న శాతం, ఎస్.ఎన్.ఎఫ్. పెరుగుతుంది. ప్రతి లీటరు పాలకు రూ. 0.60 – 1.50 అధిక ఆదాయం పొందవచ్చు.
- గొర్రెలు, మేకలు, పందులు, కుందేళ్లు, కోళ్లకు, ఈము పక్షులకు కూడా అజొల్లా మేతగా ఉపయోగపడుతుంది.
- తాజా అజొల్లాను 1:1 నిష్పత్తిలో పశువుల దాణాలో కలిపి వాడవచ్చు. అజొల్లాను పశువులకు నేరుగా కూడా తినిపించవచ్చు. తద్వారా పశుదాణా వాడకాన్ని సగానికి సగం తగ్గించుకోవచ్చు.



- రోజుకు 4 కిలోల అజొల్లాను ఉత్పత్తి చేయడానికి 2.25×1.5 మీటర్ల సైజులో మూడు తొట్లు తయారు చేసుకోవాలి.
- ముందుగా భూమిపై కలుపును పూర్తిగా తొలగించి చదును చేయాలి. 10 సెం.మీ. ఎత్తు వచ్చేలా ఇటుకలు నిలబెట్టి 2.25 మీటర్ల పొడవు, 1.5 మీటర్ల వెడల్పు ఉండేలా తొట్టిని తయారు చేసుకోవాలి.
- బయటి నుంచి వేళ్లు లోనికి రాకుండా ప్లాస్టిక్ సంచులు గోతి లోపల పరచాలి. దీని మీద 150 జి.ఎస్.ఎం. మందం గల (2.50×1.8 మీ. సైజు గల) సిల్పాలిన్ షీట్ వేసి, షీట్ చివరలు ఇటుకలపై అంచుల వరకు వచ్చేలా చూడాలి.
- సిల్పాలిన్ షీట్ పరచిన తొట్టి లోతు 10 సెం.మీ. ఉండాలి. తరువాత 30–35 కిలోల భూసారం గల మట్టిని జల్లెడ పట్టి, ఆ మెత్తని మట్టిని షీట్ మీద గోతిలో సమంగా ఉండేలా పరచాలి. చ.మీ.కు మెత్తని మట్టి 10 కిలోలు కావాలి.
- తరువాత 4–5 కిలోల పరిమాణం గల 2–5 రోజుల నిల్వ ఉంచిన పశువుల పేడను 15–20 లీటర్ల నీటిలో కలిపి గుజ్జుగా తయారు చేసి, దీనికి 40 గ్రా. మినరల్ మిక్చర్‌ను కలిపి, తొట్టిలోని మట్టి మీద పోయాలి. 7–10 సెం.మీ. నీటి లెవల్ ఉండేలా చూడాలి. దీని కోసం మరింత నీటిని కలపాలి. తరువాత బెడ్‌లోని మట్టిని నీటితో కలియతిప్పాలి.
- నీటి లెవల్ 7–10 సెం.మీ. ఉండేలా చూసి.. 1–5 కిలోల తాజా మదర్ కల్చర్ అజొల్లాను ఈ బెడ్ మీద సమానంగా పడేలా చూడాలి. తరువాత మంచి నీటిని అజొల్లాపై చిలికినట్లయితే అజొల్లా ప్లాంట్ నిటారుగా నిలుస్తుంది.
- అజొల్లా త్వరగా వారం రోజుల్లో పెరిగి, గొయ్యి మొత్తాన్నీ 7–10 రోజుల్లో ఆక్రమిస్తుంది (1 కిలో అజొల్లా నుంచి వారం రోజుల్లో 8–10 కిలోల అజొల్లా దిగుబడి వస్తుంది). 7వ రోజు నుంచి అజొల్లాను ప్రతి రోజు వాడుకోవచ్చు. ఆ తర్వాత వారానికో సారి 1 కిలో పేడను, 20 గ్రాముల మినరల్ మిక్చర్, 5 లీటర్ల నీటితో కలిపి గుజ్జుగా చేసి, అజొల్లా తొట్టిలో పోయాలి.
- అజొల్లా సాగుపై వివరాలకు మీ వ్యవసాయాధికారి లేదా పశుసంవర్ధక శాఖ అధికారులను సంప్రదించవచు.

## 6న బసంపల్లిలో ప్రకృతి వ్యవసాయ శిక్షణ

అనంతపురం జిల్లా సికెపల్లి మండలం బసంపల్లిలో దేవాలయ ఆశ్రమ ప్రాంగణంలో సీనియర్ ప్రకృతి వ్యవసాయదారుడు నాగరాజు ఆధ్వర్యంలో (ప్రతి నెలా మొదటి ఆదివారం) అక్టోబర్ 6 (ఆదివారం)న రైతులకు ఉ. 9 గం. నుంచి సా. 4 గం. వరకు శిక్షణ ఇస్తారు. రుసుము రూ. 100. ముందుగా పేర్లు నమోదు చేయించుకోవాలి. వివరాలకు.. 91826 71819, 94403 33349.

## 4న విజయవాడలో సేంద్రియ రైతుల మేళా

గో–ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం (ఆం.ప్ర.) రెండేళ్లకోసారి విజయవాడలో నిర్వహించే సేంద్రియ వ్యవసాయోత్పత్తుల మూడో ప్రదర్శనకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. వచ్చే నెల 4,5,6 తేదీల్లో విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం(బందర్ రోడ్డు)లో మేళా జరగనుంది. 4(శుక్రవారం)న దక్షిణ భారత గో–ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సమ్మేళనం జరుగుతుంది. సుమారు 10 వేల మంది సేంద్రియ రైతులు పాల్గొంటారు. వివరాలకు.. 99512 822 88, 76598 55588, 98490 00399



epaper.sakshi.com

సాక్షి భవిత
స్పర్ధయా వర్ధతే విద్య
మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన చిరునామా
సాక్షి ఎడ్యుకేషన్ డెస్క్, సాక్షి దినపత్రిక, రోడ్ నంబరు-1, బంజారాహిల్స్, హైదరాబాద్-34. ఈ-మెయిల్ sakshieducation@gmail.com
మంగళవారం
1-10-2019




# కోర్సుకో కంట్రీ!

**ఉన్నత చదువులపై భారతీయులకు అమితాసక్తి. నాణ్యమైన విద్య కోసం మన విద్యార్థులు సప్తసముద్రాలు దాటడానికి వెనకాడటం లేదు. విదేశాలు ఎన్ని కఠిన నిబంధనలు అమలు చేస్తున్నా.. స్టడీ అబ్రాడ్ ప్రయత్నాలు విరమించడంలేదు. అంతర్జాతీయంగా అత్యుత్తమ యూనివర్సిటీల్లో చేరాలని ఉవ్విళ్లూరే భారతీయ విద్యార్థుల సంఖ్య ఏటేటా పెరుగుతుండటమే ఇందుకు నిదర్శనం. ప్రపంచంలోని ఒక్కో దేశం ఒక్కో రకమైన కోర్సును అందించడంలో పేరుగాంచింది. ఈ నేపథ్యంలో .. ఏ దేశం ఏ కోర్సులను ఉత్తమంగా అందిస్తోంది.. ఆయా దేశాల విద్యా విధానం.. వీసా నిబంధనలు... పేరున్న యూనివర్సిటీల గురించి తెలుసుకుందాం...**

- స్టెమ్ కోర్సులకు పెట్టింది పేరు అమెరికా
- లా, ఆర్ట్స్ ప్రోగ్రామ్స్‌కు నిలయం బ్రిటన్
- జర్మనీలో ఆటోమొబైల్, మెకానికల్ ఎవర్‌గ్రీన్
- నాణ్యమైన విద్య, సులువైన వీసా విధానాలతో ఆకట్టుకుంటున్న వైనం

## బ్రిటన్

- నాణ్యమైన విద్యకు, ఉత్తమ బోధనకు కేరాఫ్ బ్రిటన్. లా, హుమానిటీస్ అండ్ ఆర్ట్స్, మెడిసిన్ అనుబంధ కోర్సులు, బిజినెస్ అండ్ అడ్మినిస్ట్రేషన్ సబ్జెక్టులు, బయోలాజికల్ సైన్సెస్, సోషల్ స్టడీస్, క్రియేటివ్ ఆర్ట్స్,డిజైన్ కోర్సులు, ఇంజనీరింగ్, టెక్నాలజీ కోర్సులు అందించడంలో యూకే అగ్రస్థానంలో ఉంది.



- అంతర్జాతీయంగా అగ్ర విద్యా సంస్థలు కొలువుదీరిన బ్రిటన్.. 2012కు ముందు విదేశీ విద్యార్థులకు ఉత్తమ గమ్యంగా ఉండేది. తదనంతర కాలంలో ఆ దేశం కఠిన వీసా నిబంధనలు అమలు చేయడం, వర్క్ పర్మిట్ అవకాశాలను రద్దు చేయడంతో విద్యార్థుల తాకిడి గణనీయంగా పడిపోయింది. తాజాగా పూర్వపు సరళమైన నిబంధనలు మళ్లీ ముందుకు తేవడంతో పాటు, రెండేళ్ల పోస్టు స్టడీ వర్క్ వీసా విధానంతో ఉన్నత విద్య పరంగా బ్రిటన్ అంతర్జాతీయ విద్యార్థులకు మళ్లీ ఆకర్షణీయ గమ్యంగా మారే అవకాశముంది. రాబోయే విద్యాసంవత్సరం అంటే 2020-21 నుంచి కొత్త వీసా విధానం అమల్లోకి తేనున్నట్లు యూకే పేర్కొంది.
- యూకేసుప్రసిద్ధ లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, కింగ్స్ కాలేజ్,క్వీన్ మేరీ, యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్‌బర్గ్, యూనివర్సిటీ ఆఫ్ మాంచెస్టర్, యూసీఎల్ వంటి ఎన్నో ప్రముఖ విద్యాసంస్థలకు నెలవు.

## సింగపూర్



ఆసియా దేశాల్లో అత్యంత ఆదరణ పొందిన యూనివర్సిటీలు ఉన్న దేశం సింగపూర్. ఆసియా దేశాల్లో ఎక్కువ మంది విదేశీ విద్యార్థులు ఉన్న దేశం కూడా సింగపూరే. సుమారు 50 వేల మందికి పైగా విదేశీ విద్యార్థులు సింగపూర్‌లో ఉన్నట్లు అంచనా. ఆసియా నుంచే కాకుండా.. యూరప్, ఇతర దేశాలను నుంచి ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంల్లో భాగంగా చాలామంది విద్యార్థులు సింగపూర్‌లో చదువుతున్నారు. మేనేజ్‌మెంట్, ఇంజనీరింగ్ కోర్సులు అందించడంలో సింగపూర్ యూనివర్సిటీలకు మంచి పేరుంది. ఇక్కడ నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ (ఎన్‌యూఎస్), నన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీ (ఎన్‌టీయూ)లు అగ్రశేణి విద్యాసంస్థలు.

## జర్మనీ



- విదేశీ విద్యార్థులను ఆకర్షించడంలో జర్మనీ ముందు వరుసలో ఉంటోంది. ఇక్కడి విద్యావిధానం, అందుబాటులో ఉండే ఫీజులు, చక్కటి మౌలిక వసతుల కారణంగా ఉన్నత విద్యపరంగా మన విద్యార్థులకు జర్మనీ ముఖ్య గమ్యంగా నిలుస్తోంది. ప్రధానంగా ఇంజనీరింగ్ కోర్సుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి జర్మనీ పెట్టింది పేరు. ఆధునిక టెక్నాలజీ వినియోగాన్ని అందిపుచ్చుకున్న ప్రముఖ విద్యా సంస్థలకు జర్మనీ పుట్టినిల్లు. ఇక్కడ యూనివర్సిటీలు పరిశోధనలకు పెట్టపీట వేస్తాయి. సైన్స్, ఇంజనీరింగ్ విభాగాలలో అడ్వాన్స్‌డ్ కోర్సులు అందించడంలో జర్మనీకి మంచి పేరుంది.
- ఫిజిక్స్ బోధనకు జర్మనీ కాలేజీలు ప్రసిద్ధి. ఎంతో మంది జర్మనీ శాస్త్రవేత్తలకు నోబెల్ బహుమతి వరించింది. సుమారు 102 మంది జర్మన్ దేశస్తులు వేర్వేరు విభాగాల్లో నోబెల్ ప్రైజులు అందుకోవడం విశేషం. ప్రపంచ టాప్ 50 యూనివర్సిటీల్లో జర్మనీ కాలేజీలు చోటు సంపాదించాయి.
- మెకానికల్, ఆటోమొబైల్ ఇంజనీరింగ్ విభాగంలో జర్మనీ ఎన్నో ఆవిష్కరణలు చేసింది. బీఎండబ్ల్యూ, మెర్సిడెస్ బెంజ్, వోక్స్‌వ్యాగన్, పోర్షె వంటి ప్రపంచస్థాయి ఆటోమొబైల్ కంపెనీలకు జర్మనీ కేంద్రంగా ఉంది. అలానే ఇక్కడి కాలేజీలు మెకానికల్ కోర్సులు అందించడంలో ఎవర్‌గ్రీన్ అని చెప్పొచ్చు. మునిచ్స్ టెక్నికల్ యూనివర్సిటీ, ఆర్‌డబ్ల్యూటీహెచ్ ఆచెన్, కార్ల్సరుహే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వంటి యూనివర్సిటీలకు అంతర్జాతీయంగా పేరుంది.
- ఫిలాసఫీ, చరిత్ర కోర్సులు అందించడంలోనూ జర్మనీ ముందుంది. అలాగే లైఫ్ సైన్సెస్, మెడిసిన్, ఆర్ట్స్ అండ్ హ్యుమానిటీస్, లాంగ్వేజెస్, ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్, మెటీరియల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, నానోటెక్నాలజీ కోర్సులకు జర్మనీ ఉత్తమ గమ్యంగా నిలుస్తోంది.

## ఆస్ట్రేలియా

- భారత విద్యార్థులు అమెరికా తర్వాత ఇటీవల కాలంలో ఎక్కువగా మక్కువ చూపుతున్న దేశం.. ఆస్ట్రేలియా. ఇక్కడి యూనివర్సిటీలు విభిన్న కోర్సులను అందించడంలో ముందుంటున్నాయి. ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్, హోటల్ మేనేజ్‌మెంట్, హాస్పిటాలిటీ కోర్సులకు సంబంధించి ఆస్ట్రేలియాకు మంచి పేరుంది. వీటితోపాటు కంప్యూటర్ సైన్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ కోర్సులతోపాటు అకౌంటింగ్, డెంటిస్ట్రీ, లా, క్రియేటివ్ ఆర్ట్స్ అండ్ డిజైన్, ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ కోర్సులకు ఆస్ట్రేలియా నిలయంగా మారింది.




- సులభమైన వీసా నిబంధనలు, డిగ్రీ పూర్తయ్యాక కనీసం రెండేళ్లపాటు వర్క్ చేసుకునే వెసులుబాటు ఉండటంతో భారతీయ విద్యార్థులు ఆస్ట్రేలియాకు వెళ్లేందుకు మొగ్గు చూపుతున్నారు. వీసాలు పొందే సక్సెస్ రేటు ఎక్కువగా ఉండటం, చదువుకుంటూనే పార్ట్‌టైం ఉద్యోగం చేసుకునే అవకాశం ఉండటం మన విద్యార్థులను బాగా ఆకర్షిస్తోంది.
- ఆస్ట్రేలియాలోని పలు యూనివర్సిటీలకు ప్రపంచ ర్యాంకింగ్స్ టాప్-100లో చోటు దక్కుతోంది. యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్, యూనివర్సిటీ ఆఫ్ సిడ్నీ, ఆస్ట్రేలియా నేషనల్ యూనివర్సిటీ, అడిలైడ్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ క్వీన్స్‌లాండ్, యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్, యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా మొదలైన యూనివర్సిటీలకు నాణ్యమైన విద్యను అందించడంలో మంచి పేరుంది.

## అమెరికా

స్టెమ్ (ఎస్‌టీఈఎం) అంటే.. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్. అమెరికా స్టెమ్ కోర్సులు అందించడంలో ముందు వరుసలో ఉంది. ఇక్కడి టాప్ యూనివర్సిటీలు వివిధ స్టెమ్ ప్రోగ్రామ్స్‌లో ప్రవేశాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్నాయి. అమెరికా ఇన్‌స్టిట్యూట్స్ ఎంఎస్ ఇన్ కంప్యూటర్ సైన్స్, మేనేజ్‌మెంట్, ఇంజనీరింగ్ కోర్సుల పరంగా ముందు వరుసలో నిలుస్తున్నాయి. భారతీయ విద్యార్థులు కూడా ఈ కోర్సుల్లోనే ఎక్కువగా చేరుతున్నారు. స్టెమ్ ప్రోగ్రామ్స్‌తోపాటు మెరైన్ ఇంజనీరింగ్, జియోఫిజిక్స్, గేమింగ్ కోర్సులు, సైకాలజీ, ఇంటర్నేషనల్ బిజినెస్ లాంటి విభిన్నమైన కోర్సులు అందించడంలో అమెరికా పేరుగాంచింది.

- బోధనపరంగా ప్రత్యేక శైలి, అత్యున్నత స్థాయి మౌలిక వసతులు, టాప్ క్లాస్ ఫ్యాకల్టీ, ప్రాక్టికల్ లెర్నింగ్, రీసెర్చ్ ఓరియెంటేషన్, ఫ్లెక్సిబుల్ లెర్నింగ్, స్కాలర్‌షిప్స్ లభ్యత వంటి కారణాలతో యూఎస్ స్టెమ్ కోర్సులకు ప్రసిద్ధి చెందింది. అంతేగాకుండా, ఆయా కోర్సును బట్టి అయిదేళ్లపాటు చెల్లుబాటు అయ్యే వీసా లభిస్తుండటం వల్ల విద్యార్థులకు బెస్ట్ డెస్టినేషన్‌గా నిలుస్తోంది అమెరికా.



- అమెరికా వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. గత అయిదేళ్లలో అమెరికాకు పయనమైన మన దేశ విద్యార్థుల సంఖ్య రెట్టింపు అయ్యింది. అమెరికన్ యూనివర్సిటీల్లో చేరుతున్న మొత్తం అంతర్జాతీయ విద్యార్థుల్లో మన విద్యార్థుల వాటా 18 శాతానికిపై మాటే. వీరిలో 80 శాతానికిపైగా స్టెమ్ కోర్సుల్లో చేరుతుండటం విశేషం.
- యూఎస్‌లోని విశ్వవిద్యాలయాలు ఏటా రెండు సార్లు జనవరి, సెప్టెంబర్‌ల్లో ప్రవేశాలు నిర్వహిస్తున్నాయి. ఆ దేశానికి ఉన్నత చదువులకు వెళ్లాలనుకునే వారు కనీసం ఏడాది ముందు నుంచే ప్రణాళికలు వేసుకోవాలి.
- మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (మిట్), కాలిఫోర్నియా యూనివర్సిటీ, ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ, హార్వర్డ్ యూనివర్సిటీ, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ, యేల్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ చికాగో, కొలంబియా యూనివర్సిటీ, మిచిగాన్ యూనివర్సిటీ, కార్నెగీ మిలన్ యూనివర్సిటీ మొదలైన వాటికి మంచి పేరుంది.

## కెనడా



అమెరికా సరిహద్దు దేశం కెనడా. భారతీయ విద్యార్థులకు విదేశీ విద్యపరంగా మంచి ప్రత్యామ్నాయ దేశంగా మారింది. నాణ్యమైన విద్య, సులువైన వీసా నిబంధనలు, అక్కడి ప్రభుత్వాల సాదర ఆహ్వానం మన విద్యార్థులను ఆకర్షిస్తోంది. బిజినెస్ మేనేజ్‌మెంట్, కంప్యూటర్ సైన్స్, హాస్పిటాలిటీ, ఇంజనీరింగ్(ఎలక్ట్రికల్, మెకానికల్, సాఫ్ట్‌వేర్, బయోమెడికల్ ఇంజనీరింగ్) కోర్సులకు కెనడా కేరాఫ్‌గా నిలుస్తోంది. పీహెచ్‌డీ స్థాయిలో అన్ని ఇన్‌స్టిట్యూట్‌లు, యూనివర్సిటీలు ఇండస్ట్రీ కొలాబరేషన్‌తో రియల్‌టైం ఎక్స్‌పీరియన్స్‌కు ప్రాధాన్యం ఇచ్చే చర్యలు చేపడుతున్నాయి, దాంతో పీహెచ్‌డీకి కూడా సరైన వేదికగా కెనడాను పేర్కొనొచ్చు.

## న్యూజిలాండ్



న్యూజిలాండ్ చిన్న దేశం. కాని ఇక్కడి యూనివర్సిటీలకు నాణ్యమైన విద్యను అందించడంలో పెద్ద పేరుంది. తక్కువ ఖర్చుతోనే కోర్సు పూర్తి చేసుకునే అవకాశం ఉంది. డిప్లొమా కోర్సులతోనే వర్క్ పర్మిట్ పొందే వీలుంది. న్యూజిలాండ్‌కు వెళ్లే భారత విద్యార్థుల సంఖ్య క్రమేణా పెరుగుతోంది. బిజినెస్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్(ఈకామర్స్, మార్కెటింగ్, ఫైనాన్స్, ఎకనామిక్స్), డిజైన్(ఇండస్ట్రియల్, కంప్యూటర్ గ్రాఫిక్స్, ల్యాండ్‌స్కేప్, ఇంటీరియర్ డిజైన్), కంప్యూటర్ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, అగ్రికల్చర్, డైరీ కోర్సులను అందించడంలో న్యూజిలాండ్‌కు మంచి పేరుంది. ఆయా కోర్సులు పూర్తి చేసుకున్న తర్వాత ఏడాది కాలపరిమితి గల జాబ్ సెర్చ్ వీసా ద్వారా ఇక్కడే ఉద్యోగ ప్రయత్నాలు చేసుకోవచ్చు.

---

### ఫెలోషిప్స్

**సీఆర్ రావు ఏఐఎంఎస్‌సీఎస్**



సీఆర్‌రావు అడ్వాన్స్‌డ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్ (ఏఐఎంఎస్ సీఎస్ (యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ క్యాంపస్)).. డీఆర్‌డీవో ఫండింగ్ చేసే ప్రాజెక్టు కోసం తాత్కాలిక ప్రాతిపదికన తొలుత రెండేళ్ల కాలానికి జేఆర్‌ఎఫ్, ఎస్ఆర్‌ఎఫ్, ఆర్ఏ, ప్రాజెక్టు అసిస్టెంట్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» మొత్తం ఖాళీల సంఖ్య: 06
- **పోస్టుల వివరాలు:** రీసెర్చ్ అసోసియేట్(ఆర్ఏ)- 01; సీనియర్ రీసెర్చ్ ఫెలో(ఎస్ఆర్‌ఎఫ్)-02; జూనియర్ రీసెర్చ్ ఫెలో(జేఆర్‌ఎఫ్)-02; ప్రాజెక్టు అసిస్టెంట్-01.
- **అర్హత:** ఆయా పోస్టును బట్టి కంప్యూటర్ సైన్స్/మ్యాథమెటిక్స్‌లో పీహెచ్‌డీ; ఎంఈ/ఎంటెక్;బీఈ/బీటెక్; మ్యాథమెటిక్స్/కంప్యూటర్ సైన్స్‌లో డిగ్రీ, పీజీ ఉండాలి.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరితేది:** 10.10.2019
- **వెబ్‌సైట్:** http://crraoaimscs.in/vacancies

**సాక్షి ఎడ్యుకేషన్ వెబ్‌సైట్లో..**
❖ జనరల్ స్టడీస్ మోడల్ పేపర్లు
❖ బ్యాంక్ క్లరికల్, పీవో మెటీరియల్
విద్య, ఉద్యోగ సమాచారం కోసం
WWW.SAKSHIEDUCATION.COM
Google Play / App Store
SAKSHI CURRENT AFFAIRS
యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి



# టాప్‌లో మిట్

## క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్స్ 2020

» తిరోగమనంలో యూఎస్, యూకే ర్యాంకింగ్స్
» టాప్ 200లో ఐఐటీ బాంబే, ఢిల్లీ, ఐఐఎస్సీ బెంగళూరు

**అంతర్జాతీయంగా ఉన్నత విద్యలో పెరిగిన పోటీతత్వాన్ని క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2020 వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా 82 విభిన్న ప్రాంతాల్లో ఉన్న దాదాపు వెయ్యి యూనివర్సిటీల పనితీరును వివిధ ప్రామాణికాల ఆధారంగా విశ్లేషించి క్యూఎస్ ర్యాంకింగ్స్‌ను ప్రతిఏటా ప్రకటిస్తున్నారు. ఈ ఏడాది కూడా ఎప్పట్లానే టాప్ 10 స్థానాల్లో యూఎస్, యూకే యూనిర్సిటీల హవా కొనసాగింది. కాని మొత్తంగా చూస్తే (గతేడాదితో పోల్చితే) ఆయా దేశాల వర్సిటీలు ర్యాంకింగ్స్‌లో దిగజారాయి. మరోవైపు అనూహ్యంగా 50 కొత్త యూనివర్సిటీలకు ర్యాంకింగ్స్‌లో చోటు లభించడం విశేషం. ఈ నేపథ్యంలో... క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్స్ 2020పై విశ్లేషణ...**

### టాప్ 10

| వర్సిటీ | ర్యాంకు |
|---|---|
| మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (మిట్) | 1 |
| స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ | 2 |
| హార్వర్డ్ యూనివర్సిటీ | 3 |
| ఆక్స్‌ఫర్డ్ యూనిర్సిటీ | 4 |
| కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ | 5 |
| స్విస్ ఫెడరల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఈటీహెచ్ జ్యూరిచ్) | 6 |
| యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్ | 7 |
| యూనివర్సిటీ కాలేజ్, లండన్ | 8 |
| ఇంపీరియల్ కాలేజ్, లండన్ | 9 |
| యూనివర్సిటీ ఆఫ్ చికాగో | 10 |

### తిరోగమనంలో అమెరికా

యూఎస్ వర్సిటీలకు సంబంధించి 2016 నుంచి తిరోగమన సరళి కనిపిస్తోంది. ఈ ఏడాది మొత్తంగా 53.5 శాతం యూఎస్ విశ్వవిద్యాలయాలు తమ ర్యాంకింగ్స్ నుంచి కిందకు దిగాయి. బడ్జెట్‌లో కోత పడటంతో అమెరికా విశ్వవిద్యాలయాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. దీంతోపాటు ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న ఇమ్మిగ్రేషన్, ఇంటర్నేషనల్ పాలసీల కారణంగా విదేశీ విద్యార్థులు ఇతర దేశాల వైపు మళ్లుతున్నారు. ర్యాంకింగ్స్‌లో 157 అమెరికా విశ్వవిద్యాలయాలు చోటు దక్కించుకోగా.. వీటిలో 126 వర్సిటీలు ఇంటర్నేషనల్ స్టూడెంట్ రేషియో సూచికలో వెనుకబడటం గమనార్హం.

### యూకేదీ అదేదారి

యూకే వర్సిటీలు సైతం అమెరికన్ ఇన్‌స్టిట్యూట్‌ల దారిలోనే వెళ్తున్నాయి. యూకే నుంచి మొత్తం 84 వర్సిటీలు ర్యాంకింగ్స్‌లో చోటు దక్కించుకున్నాయి. కానీ వీటిలో 56 వర్సిటీలు ర్యాంకింగ్స్‌ను దిగజార్చుకున్నాయి. దీనికి ఎంప్లాయర్ రెప్యుటేషన్ తగ్గడం ప్రధాన కారణంగా ఉంది. యూరోపియన్ యూనియన్ (ఈయూ) నుంచి యూకే వైదొలగిన ప్రభావం సైతం కనిపిస్తోందని పేర్కొనడం విశేషం.

### ఆసియా

- యూఎస్, యూకేలకు భిన్నంగా ఆసియా విశ్వవిద్యాలయాలు మెరుగైన ప్రదర్శన కనబరిచాయి. అయితే ఈ సరళిలో దేశాల మధ్య వ్యత్యాసం కనిపిస్తోంది. చైనా టాప్ 20 విశ్వవిద్యాలయాల్లో కేవలం 3 మాత్రమే తమ స్థానాలను మెరుగుపరుచుకున్నాయి. చైనా నుంచి 42 ఇన్‌స్టిట్యూట్‌లు ర్యాంకింగ్‌లో స్థానం దక్కించుకోగా.. వీటిలో పది చివరి ర్యాంకులకే పరిమితమయ్యాయి.
- ఆసియాకు సంబంధించి సింగపూర్ నేషనల్ యూనివర్సిటీ, నన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీలు 11వ ర్యాంకును సొంతం చేసుకున్నాయి. సింగపూర్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీ సైతం మంచి ప్రదర్శన కనబరిచింది. హాంకాంగ్ టాప్ 30లో స్థానం దక్కించుకుంది. దీంతోపాటు హాంకాంగ్‌లోని ఇతర వర్సిటీలు సైతం ర్యాంకులను మెరుగుపరచుకున్నాయి.
- సింగపూర్ నుంచి మొత్తం 20 వర్సిటీలకు స్థానం దక్కగా.. టాప్ 10 వర్సిటీ లు గణనీయ ప్రగతి సాధించాయి. వీటిలో కొన్ని 40 ర్యాంకుల మేర మెరుగుపరచుకోవడం విశేషం. కేవలం రెండు వర్సిటీలు మాత్రమే ర్యాంకింగ్స్‌లో దిగజారాయి.
- జపాన్ వర్సిటీలు ర్యాంకింగ్స్‌లో తిరోగమనంలో ఉన్నాయి. మొత్తం 40 యూనివర్సిటీలకు చోటు దక్కగా.. వీటిలో తొమ్మిది మినహా మిగిలినవన్నీ ర్యాంకులను దిగజార్చుకున్నాయి.

### ప్రాంతాల వారీగా

ఐరోపా నుంచి 400 వర్సిటీలకు ర్యాంకింగ్స్‌లో చోటు దక్కింది. ఆసియా-పసిఫిక్ ప్రాంతం నుంచి 272, యూఎస్, కెనడాల నుంచి 183 వర్సిటీలకు ర్యాంకింగ్స్‌లో చోటు లభించింది. కొత్తగా 50 విశ్వవిద్యాలయాలు ర్యాంకింగ్స్‌లో స్థానం దక్కించుకోగా.. వీటిలో అత్యధికంగా పశ్చిమ ఐరోపా నుంచి 15 వర్సిటీలు ఉన్నాయి. తర్వాత వరుసలో సౌత్ ఈస్ట్ ఏషియా నుంచి 8, తూర్పు ఐరోపా నుంచి 6, లాటిన్ అమెరికా నుంచి 6, తూర్పు ఆసియా నుంచి 5, దక్షిణ ఐరోపా నుంచి 4, మిడిల్ ఈస్ట్ నుంచి 3, దక్షిణాసియా నుంచి 2, స్కాండినేవియా నుంచి 1 వర్సిటీకి ర్యాంకింగ్‌లో చోటు దక్కింది.

### భారత ఇన్‌స్టిట్యూట్స్

ర్యాంకింగ్స్‌లో భారత్ నుంచి 23 ఇన్‌స్టిట్యూట్స్‌కి చోటు దక్కింది. అయితే వీటిలో కేవలం ఆరు ఇన్‌స్టిట్యూట్స్ మాత్రమే టాప్ 300లో ఉండటం గమనార్హం. గతేడాదితో పోల్చితే ఐఐటీ బాంబే పది స్థానాలను మెరుగుపరచుకోగా, ఐఐటీ ఖరగ్‌పూర్ 14 స్థానాలను మెరుగుపరచుకుంది. భారత్‌కు సంబంధించి ఐఐటీ బాంబే 152, ఐఐటీ ఢిల్లీ 182, ఐఐఎస్సీ, బెంగళూరు 184, ఐఐటీ మద్రాస్ 271, ఐఐటీ ఖరగ్‌పూర్ 281, ఐఐటీ కాన్పూర్ 291 ర్యాంకు పొందాయి.

### ప్రామాణికాలు ఇవే

2015 నుంచి ఆరు ప్రామాణికాల ఆధారంగా క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకులను ప్రకటిస్తున్నారు. ఈ ఏడాది సైతం అదే విధానాన్ని అనుసరించారు. అకడమిక్ రెప్యుటేషన్-40శాతం, ఎంప్లాయర్ రెప్యుటేషన్-10శాతం, ఫ్యాకల్టీ/స్టూడెంట్ రేషియో-20 శాతం, సైటేషన్ పర్ ఫ్యాకల్టీ-20 శాతం, ఇంటర్నేషనల్ ఫ్యాకల్టీ రేషియో-5శాతం, ఇంటర్నేషనల్ స్టూడెంట్ రేషియో-5 శాతం వెయిటేజీ ఉంది. దాదాపు 5శాతం వర్సిటీలు అకడెమిక్ రెప్యుటేషన్‌ను పెంచుకున్నాయి. అంతర్జాతీయ స్థాయి ఎంప్లాయర్లను ఆకట్టుకోవడంలో అమెరికా,ఐరోపా, ఆస్ట్రేలియా యూనివర్సిటీలు ముందు వరుసలో ఉన్నాయి.

### ముందు వరుసలో యూఏఈ

అంతర్జాతీయ గణాంకాలకు సంబంధించి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ముందు వరుసలో నిలిచింది. తద్వారా ఉన్నత విద్యకు సంబంధించి రీజనల్ ఎడ్యుకేషనల్ హబ్‌గా అవతరించేందుకు కావాల్సిన సామర్థ్యాలను నిరూపించుకుంది. కొన్ని ఐరోపా దేశాలతోపాటు హాంకాంగ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లు అంతర్జాతీయ విద్యార్థులను ఆకర్షించడంలో ముందువరుసలో ఉన్నాయి. మధ్య ప్రాచ్య, దక్షిణాసియాలు ఇంటర్నేషనల్ ఫ్యాకల్టీ నియామకాలపై దృష్టిపెట్టాయి. స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియాలు సైతం ఇదే దారిలో కొనసాగుతున్నాయి.

సాక్షి **బిజినెస్**
మంగళవారం
1-10-2019
WWW.SAKSHIBUSINESS.COM

## స్టాక్ మార్కెట్లు

**దేశీ సూచీలు**

| సెన్సెక్స్ | నిఫ్టీ |
|---|---|
| 155 ▼ | 38 ▼ |
| 38,667 | 11,474 |

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

**విదేశీ సూచీలు** (తొలి రెండు రాత్రి 11.30గం॥లకు)

| సూచీ | | | |
|---|---|---|---|
| నాస్‌డాక్ | 7,755 | ▲ | 73 |
| డోజోన్స్ | 26,978 | ▲ | 158 |
| ఎఫ్‌టీఎస్‌ఈ 100 | 7,408 | ▼ | 18 |
| డాక్స్ | 12,428 | ▲ | 47 |
| షాంఘై | 2,905 | ▼ | 27 |
| నికాయ్ | 21,756 | ▼ | 123 |

• అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

## ఫారెక్స్ రేట్లు రూ. లలో

| కరెన్సీ | | • కొనుగోలు | • అమ్మకం |
|---|---|---|---|
| యూఎస్ డాలర్ | ఎస్‌బీఐ | 69.65 | 71.29 |
| బ్రిటన్ పౌండ్ | ఎస్‌బీఐ | 85.04 | 88.15 |
| యూరో | ఎస్‌బీఐ | 75.61 | 78.49 |
| జపాన్ ఎన్ (100) | ఎస్‌బీఐ | 64.08 | 66.50 |
| ఆస్ట్రేలియా డాలర్ | ఎస్‌బీఐ | 46.60 | 48.73 |
| సింగపూర్ డాలర్ | ఎస్‌బీఐ | 50.14 | 51.90 |
| సౌదీ రియాల్ | థామస్‌కుక్ | 18.11 | 19.71 |
| యూఏఈ దిర్హామ్ | థామస్‌కుక్ | 18.83 | 19.84 |
| చైనా యువాన్ | థామస్‌కుక్ | 9.30 | 10.70 |



# మారుతీ మినీ ఎస్‌యూవీ.. ఎస్‌-ప్రెసో

- నాలుగు వేరియంట్లలో విడుదల
- ధరలు రూ.3.69 లక్షల నుంచి రూ.4.91 లక్షల రేంజ్‌లో
- మైలేజీ 21.7 కిమీ.

**న్యూఢిల్లీ:** మారుతీ సుజుకీ కంపెనీ మినీ ఎస్‌యూవీ(స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్), ఎస్‌-ప్రెసోను మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ మినీ ఎస్‌యూవీ ధరలు రూ.3.69 లక్షల నుంచి రూ.4.91 లక్షల రేంజ్(ఎక్స్ షోరూమ్ ధరలు)లో ఉన్నాయి. స్టాండర్డ్‌తో సహా మొత్తం నాలుగు వేరియంట్లు, ఆరు రంగుల్లో ఈ కారు లభ్యమవుతోంది. రెనో క్విడ్, డాట్సన్ రెడీ-గో, మారుతీ సుజుకీ కంపెనీకే చెందిన ఆల్టో కే10 కార్లకు ఈ ఎస్‌-ప్రెసో గట్టి పోటీనిస్తుందని అంచనా.

**ఎనిమిదవ బీఎస్‌-సిక్స్ మారుతీ మోడల్**

మారుతీ కంపెనీ ఐదవ తరం హార్ట్‌టెక్ ప్లాట్‌ఫామ్‌పై రూపొందిన ఈ కారు లీటర్‌కు 21.7 కిమీ. మైలేజీని ఇస్తుందని కంపెనీ ఎమ్‌డీ, సీఈఓ కెనిచి అయుకవ చెప్పారు. బీఎస్(భారత్ స్టేజ్)-సిక్స్ పర్యావరణ నిబంధనలకు అనుగుణంగా ఉండే 1 లీటర్ కే10 పెట్రోల్ ఇంజిన్‌తో ఈ కారును తయారు చేశామని పేర్కొన్నారు. తమ కంపెనీ నుంచి బీఎస్‌-సిక్స్ ఇంజిన్‌తో వస్తున్న ఎనిమిదవ మోడల్ ఇదని తెలిపారు. ఈ కారు మాన్యువల్(5 గేర్లు), ఆటో గేర్ షిఫ్ట్(ఏజీఎస్) ఆప్షన్లలో లభిస్తుందని తెలిపారు. వివిధ భద్రతా ఫీచర్లతో ఈ కారును రూపొందించామని చెప్పారు. డ్యూయల్ ఎయిర్‌బ్యాగ్స్, ఏబీఎస్ (యాంటీ-లాక్‌బ్రేకింగ్ సిస్టమ్) లిమిటర్స్, రియర్ పార్కింగ్ అసిస్ట్ సిస్టమ్, హైస్పీడ్ వార్నింగ్ అలర్ట్, రివర్స్ పార్కింగ్ సెన్సర్లు.. తదితర ప్రత్యేకతలున్నాయని పేర్కొన్నారు. ట్విన్ చాంబర్ హెడ్‌ల్యాంప్స్, సిగ్నేచర్ సి షేప్డ్ టెయిల్ ల్యాంప్స్, బాడీ కలర్డ్ బంపర్స్, ఓఆర్‌వీఎమ్స్ వంటి ఫీచర్లున్నాయని తెలిపారు. ఇక ఇంటీరియర్ విషయానికొస్తే, ఆడియో, వాయిస్ కంట్రోల్స్‌తో కూడిన మల్టీఫంక్షన్ స్టీరింగ్ వీల్, 7-అంగుళాల స్మార్ట్‌ప్లే స్టూడియో టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ తదితర ప్రత్యేకతలున్నాయని పేర్కొన్నారు.

**రూ. 640 కోట్ల పెట్టుబడులు...**

ఈ కారు తయారీలో స్థానిక విడిభాగాలను 98 శాతం మేర ఉపయోగించామని అయుకవ చెప్పారు. ఈ కారు అభివృద్ధి కోసం రూ.640 కోట్లు ఇన్వెస్ట్ చేశామని తెలిపారు. మార్కెట్లో ప్రస్తుతమున్న మందగమనం తాత్కాలికమేనని భావిస్తున్నామని చెప్పారు. మార్కెట్ సెంటిమెంట్‌ను మార్చడానికి ఎస్‌-ప్రెసో తోడ్పడగలదన్న ధీమాను ఆయన వ్యక్తం చేశారు.

**కాంపాక్ట్ కార్లకే మొగ్గు....**

ఇటీవలి కాలంలో వినియోగదారులు కాంపాక్ట్ కార్ల కొనుగోలుకే ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని అయుకవ చెప్పారు. ఎంట్రీ లెవల్ కాంపాక్ట్ కార్ల సెగ్మెంట్లో తాజా డిజైన్‌తో కూడిన కారు అవసరం ఉందని, దీని కోసమే ఎస్‌-ప్రెసో కారును అందుబాటులోకి తెచ్చామని వివరించారు. తర్వాతి తరం కాంపాక్ట్ కార్ల డిజైన్‌కు ఎస్‌-ప్రెసో దారి చూపుతుందని తెలిపారు. ఎరెనా రిటైల్ నెట్‌వర్క్ ద్వారా ఈ కార్లను విక్రయిస్తామని పేర్కొన్నారు.

## కస్టమర్ల దగ్గరకే బ్యాంకులు

- 3వ తేదీ నుంచి రుణ మేళాలు
- తొలి దశలో 250 జిల్లాల్లో..



**న్యూఢిల్లీ:** పండుగల సీజన్‌ను పురస్కరించుకుని వినియోగాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం రుణ మేళాలు నిర్వహించాలని ప్రభుత్వరంగ బ్యాంకులను ఆదేశించిన నేపథ్యంలో... 3వ తేదీ నుంచి తొలి దశలో 250 జిల్లాల్లో రుణ మేళాలు ఆరంభం కాబోతున్నాయి. ఎన్‌బీఎఫ్‌సీ సంస్థలతో కలసి బ్యాంకులు వీటిని నిర్వహించనున్నాయి. రిటైల్ కస్టమర్లు, సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి సంస్థలకు (ఎంఎస్‌ఎంఈ).. వ్యవసాయ, వాహన, గృహ, విద్యా, వ్యక్తిగత రుణాలను ఈ మేళాల్లో భాగంగా ఆఫర్ చేయనున్నాయి. రెండో దశలో 150 జిల్లాల్లో ఈ నెల 21 నుంచి 25వ తేదీల మధ్య రుణ మేళాలు జరగనున్నాయి. దేశవ్యాప్తంగా మొత్తం 400 జిల్లాల్లో కస్టమర్లకు చేరువ కానున్నాయి. బ్యాంకు సేవలను కస్టమర్లకు చేరువగా తీసుకెళ్లడంతో పాటు మార్కెట్లో రుణ లభ్యత పెంచడమే ఈ చర్యల వెనుకనున్న ఉద్దేశ్యం. దీనివల్ల వ్యవస్థలో వినియోగం పెరిగి దేశ వృద్ధి పుంజుకుంటుందని భావించిన కేంద్ర ఆర్థిక శాఖ రెండు వారాల క్రితం ప్రభుత్వరంగ బ్యాంకులకు ఈ దిశగా సూచనలు చేసింది.

# ఆర్థిక రంగం... నిరాశే!

- మౌలిక పరిశ్రమల దారుణ పతనం
- ఆగస్టులో ఉత్పాదకత తిరోగమనం
- మైనస్ 0.5 శాతంగా నమోదు
- మూడేళ్లలో ఘోరమైన పరిస్థితి
- ఎనిమిదింటిలో ఐదు మైనస్

ఎనిమిది పరిశ్రమల మౌలిక రంగం గ్రూప్... ద్రవ్యలోటు... విదేశీ రుణ భారం... ఇలా ఆర్థిక రంగానికి సంబంధించి సోమవారం వెలువడిన లెక్కలన్నీ ఆర్థిక విశ్లేషకులకు నిరాశ కలిగిస్తున్నాయి. ఆయా అంశాలను పరిశీలిస్తే...

**న్యూఢిల్లీ:** ఎనిమిది పరిశ్రమలతో కూడిన మౌలిక రంగం గ్రూప్ ఆగస్టులో దారుణ పనితనాన్ని ప్రదర్శించింది. ఆగస్టులో ఈ గ్రూప్‌లో అసలు వృద్ధిలేకపోగా -0.5 శాతం క్షీణత నమోదయ్యింది. అంటే 2018 ఇదే నెలతో పోల్చి (సంబంధిత నెల్లో వృద్ధి 4.7 శాతం) ఈ గ్రూప్ ఉత్పత్తిలో అసలు వృద్ధిలేకపోగా, క్షీణతలోకి జారిందన్నమాట. గడచిన మూడు సంవత్సరాల్లో (2015 నవంబర్‌లో -1.3 శాతం తరువాత) ఇలాంటి స్థితిని (క్షీణత) చూడ్డం ఇదే తొలిసారి. మొత్తం ఎనిమిది పరిశ్రమల్లో ఐదు క్షీణతను చూడ్డం మరో ప్రతికూలాంశం. సోమవారం విడుదలైన గణాంకాలను పరిశీలిస్తే..




**బొగ్గు:** 2.4%(2018 ఆగస్టు) వృద్ధి తాజా సమీక్షా నెలలో (2019 ఆగస్టు) -8.6%కి క్షీణించింది.

**క్రూడ్ ఆయిల్:** మరింత క్షీణతలోకి జారింది. -3.7 శాతం నుంచి -5.4 శాతానికి పడింది.

**సహజ వాయువు:** 1 శాతం వృద్ధి రేటు నుంచి -3.9 శాతం క్షీణతలోకి పడిపోయింది.

**సిమెంట్:** ఈ రంగంలో ఆగస్టులో -4.9 శాతం క్షీణత నమోదయ్యింది. 2018 ఇదే నెల్లో ఈ రంగం భారీగా 14.6 శాతం వృద్ధిని నమోదుచేసుకుంది.

**విద్యుత్:** 7.6 శాతం వృద్ధి రేటు -2.9 శాతం క్షీణతలోకి పడిపోయింది.

**రిఫైనరీ ప్రొడక్టులు:** ఈ రంగంలో వృద్ధి 2.6 శాతంగా నమోదయ్యింది. 2018 ఇదే నెలల్లో ఈ రంగం ఉత్పత్తి వృద్ధి రేటు 5.1 శాతంగా ఉంది.

**స్టీల్:** ఈ రంగంలో వృద్ధిరేటు 4 శాతం నుంచి 5 శాతానికి పెరిగింది.

**ఎరువులు:** ఈ రంగంలో క్షీణ రేటు వృద్ధిలోకి మారడం గమనార్హం. 2019 ఆగస్టులో వృద్ధి రేటు 2.9% నమోదయ్యింది. అయితే 2018 ఇదే నెల్లో వృద్ధిలేకపోగా -5.3% క్షీణత నమోదయ్యింది.

**ఐదు నెలల్లోనూ పేలవమే...**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2019-20) ఏప్రిల్ నుంచి ఆగస్టు మధ్య ఎనిమిది పరిశ్రమల వృద్ధి రేటు 2.4 శాతంగా ఉంది. అయితే 2018 ఇదే నెలలో ఈ వృద్ధిరేటు 5.7 శాతం.

**ఐఐపీపై ప్రభావం...**

పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ)లో ఎనిమిది పరిశ్రమల వాటా దాదాపు 38%. ఆగస్టులో ఐఐపీ గ్రూప్ పనితీరుపై తాజా ఎనిమిది పరిశ్రమల గ్రూప్ ఫలితాల ప్రతికూల ప్రభావం ఉంటుందన్నది నిపుణుల విశ్లేషణ. అక్టోబర్ 2వ వారంలో ఐఐపీ ఆగస్టు ఫలితాలు వెల్లడికానున్నాయి. జూలైలో ఐఐపీ (4.3%) కొంత మెరుగైన ఫలితాన్ని ఇచ్చినప్పటికీ, ఇది రికవరీకి సంకేతం కాదని తాజా (ఆగస్టు మౌలిక రంగం గ్రూప్) గణాంకాలు సూచిస్తున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు.

## ద్రవ్యలోటు... 5 నెలల్లోనే భయాలు!



ప్రభుత్వ ఆదాయాలు-వ్యయాలకు మధ్య నికర వ్యత్యాసం- ద్రవ్యలోటు ఆగస్టు ముగిసే నాటికే 5,53,840 కోట్లకు చేరింది. 2019-2020 మొత్తంలో బడ్జెట్ నిర్దేశించుకున్న పరిమాణంలో ఇప్పటికే 78 శాతానికి చేరింది. ఆర్థిక సంవత్సరం మొత్తంమీద (మార్చి వరకూ) ద్రవ్యలోటు రూ.7.03 లక్షల కోట్లకు కట్టడి చేయాలని 2019-20 బడ్జెట్ నిర్దేశించుకుంది. ఇది జీడీపీ లో 3.3 శాతం.

## విదేశీ రుణాలు... పెరిగాయి



భారత విదేశీ రుణ భారం 2019 జూన్‌తో ముగిసిన నెలకు 557.4 బిలియన్ డాలర్లకు పెరిగింది. మార్చి 2019తో ముగిసిన త్రైమాసికం నుంచీ చూస్తే, ఈ పెరుగుదల 14.1 బిలియన్ డాలర్లు. వాణిజ్య రుణాలు 38.4 శాతం పెరిగాయి. తరువాతి స్థానంలో ప్రవాస భారతీయుల డిపాజిట్లు (24%), స్వల్పకాలిక వాణిజ్య రుణం (18.7 శాతం) ఉన్నట్లు ఆర్‌బీఐ తెలిపింది.

## బులియన్ రూ.లలో

| హైదరాబాద్ | |
|---|---|
| బంగారం (24 క్యారెట్లు) | 37,640 |
| బంగారం (22 క్యారెట్లు) | 35,860 |
| వెండి (కిలో) | 50,071 |
| **ప్రొద్దుటూరు** | |
| బంగారం (24 క్యారెట్లు) | 37,350 |
| బంగారం (22 క్యారెట్లు) | 34,740 |
| వెండి (కిలో) | 46,000 |
| **విశాఖపట్నం** | |
| బంగారం (24 క్యారెట్లు) | 38,650 |
| బంగారం (22 క్యారెట్లు) | 35,950 |
| వెండి (కిలో) | 46,500 |
| **ఏపీ బులియన్ అసోసియేషన్** | |
| బంగారం (24 క్యారెట్లు) | 38,800 |
| బంగారం (22 క్యారెట్లు) | 35,880 |
| వెండి (కిలో) | 45,700 |

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

## ముడిచమురు... (బ్యారెల్)

| | | |
|---|---|---|
| నైమెక్స్ లైట్ స్వీట్ | 54.80 (రాత్రి 11.30కు) | $ 55.91 (శుక్రవారం ముగింపు) |
| బ్రెంట్ | 59.84 (రాత్రి 11.30కు) | $ 61.04 (శుక్రవారం ముగింపు) |

## కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్ /100కు రూ.లలో) 01-10-2019

| | |
|---|---|
| విశాఖ | 420-00 |
| చిత్తూరు | 408-00 |
| వరంగల్ | 408-00 |
| చెన్నై | 415-00 |
| ముంబై | 460-00 |
| **30-09-2019 ఫామ్ ధర...** | |
| హైదరాబాద్ | 405-00 |
| రిటైల్ (ఒక గుడ్డుకు) | 4.65 |
| విజయవాడ | 422-00 |
| నమక్కల్ | 401-00 |
| గోదావరి | 422-00 |

# మూకుమ్మడిగా దోచేశారు..!

- పీఎంసీ బ్యాంకు యాజమాన్యంతో హెచ్‌డీఐఎల్ కుమ్మక్కు
- ముంబై పోలీసులు కేసు నమోదు




**ముంబై:** పంజాబ్ అండ్ మహారాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంకు కేసులో బ్యాంకు యాజమాన్యం, హెచ్‌డీఐఎల్ ప్రమోటర్ల కుమ్మక్కు వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇరు వర్గాలు కలసి డిపాజిట్ల సొమ్ముకు కన్నం వేసినట్టు తెలిసింది. ఇందుకు సంబంధించి బ్యాంకు పూర్వపు యాజమాన్యం, హెచ్‌డీఐఎల్ ప్రమోటర్లపై ముంబై పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. ఆర్‌బీఐ నియమించిన అడ్మినిస్ట్రేటర్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ముంబై పోలీసు శాఖలోని ఆర్థిక నేరాల విభాగం.. ఫోర్జరీ, మోసం, నేరపూరిత కుట్ర ఆరోపణల ఆధారంగా ఎఫ్‌ఐఆర్ నమోదు చేసింది. ప్రాథమిక విచారణ ఆధరంగా 2008 నుంచి పీఎంసీ బ్యాంకు రూ.4,355 కోట్ల మేర నష్టపోయినట్టు పోలీసులు తెలిపారు. పీఎంసీ బ్యాంకు పూర్వపు చైర్మన్ వర్యమ్ సింగ్, ఎండీ జాయ్‌థామస్, ఇతర సీనియర్ అధికారులు, హెచ్‌డీఐఎల్ డైరెక్టర్ వాద్వాన్ పేర్లను ఎఫ్‌ఐఆర్‌లో నమోదు చేశారు. హెచ్‌డీఐఎల్ ప్రమోటర్లు పీఎంసీ బ్యాంకు యాజమాన్యంతో చేతులు కలిపి, బంధూప్ బ్రాంచ్ నుంచి రుణాలను పొందినట్టు ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. హెచ్‌డీఐఎల్ రుణ చెల్లింపులు చేయకపోయినా కానీ, వీటిని ఎన్‌పీఏలుగా పీఎంసీ బ్యాంకు అధికారులు గుర్తించకపోవడమే కాదు, ఆర్‌బీఐకి ఇచ్చిన సమాచారంలోనూ ఇది కనిపించకుండా జాగ్రత్తపడ్డారు.

# రుణ భారం తగ్గించుకుంటాం!

**అడాగ్ గ్రూప్ కంపెనీల ఏజీఎంలలో అనిల్ అంబానీ**

**ముంబై:** దేశంలో అగ్రశ్రేణి ఐదు రక్షణ కంపెనీల్లో ఒకటిగా రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ను నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అనిల్ ధీరుబాయ్ అంబానీ గ్రూప్ (అడాగ్) చైర్మన్ అనిల్ అంబానీ పేర్కొన్నారు. ప్రస్తుతం రిలయన్స్ ఇన్‌ఫ్రా మొత్తం రుణభారం రూ.6,000 కోట్లుగా ఉందని, దీనిని భారీగా తగ్గించుకోనున్నామని సోమవారం ఇక్కడ జరిగిన కంపెనీ వాటాదారుల సమావేశం(ఏజీఎం)లో ఆయన పేర్కొన్నారు. ఇతర గ్రూప్ కంపెనీలు-రిలయన్స్ క్యాపిటల్, రిలయన్స్ పవర్, రిలయన్స్ హోమ్ ఫైనాన్స్, రిలయన్స్ కమ్యూనికేషన్స్(ఆర్‌కామ్) కంపెనీల ఏజీఎంలు కూడా సోమవారమే జరిగాయి. ముఖ్యాంశాలు...

- లెండింగ్ బిజినెస్ నుంచి పూర్తిగా వైదొలగుతున్నామని రిలయన్స్ క్యాపిటల్ ఏజీఎమ్‌లో అనిల్ అంబానీ పేర్కొన్నారు.
- సౌర, పవన, బయోమాస్, బయోగ్యాస్ వంటి పునరుత్పాదక విద్యుత్తును ఉత్పత్తి చేసే ఫ్యూచర్ గ్రీన్ కంపెనీగా రిలయన్స్ పవర్ అవతరిస్తుందని అడాగ్ అధిపతి తెలిపారు.
- కాగా, దివాలా ప్రక్రియ నడుస్తున్న రిలయన్స్ కమ్యూనికేషన్స్ ఏజీఎంకు రిజల్యూషన్ ప్రొఫెషనల్ అధ్యక్షత వహించడం విశేషం.




అడాగ్ ఏజీఎమ్‌లకు తల్లి కోకిలాబెన్, భార్య టీనా అంబానీ, కుమారులు అన్మోల్, అన్షుల్‌లతో కలిసి హాజరైన అనిల్ అంబానీ

## తపారియా టూల్స్ నుంచి గ్రీస్ గన్ బేరల్



తపారియా టూల్స్ నుంచి మార్కెట్‌లోకి గ్రీస్ గన్ బేరల్ విడుదలైంది. ఈ మేరకు విడుదలైన ప్రకటన ప్రకారం... 1.2 ఎంఎం మందంకలిగిన అత్యంత నాణ్యమైన స్టీల్ షీట్స్‌తో బేరల్‌ను రూపొందించడం జరిగింది. దీర్ఘకాలంమన్నే విధంగా అల్యూమినియం డయా కాస్టింగ్‌తో బేరల్ గన్ హెడ్‌ను సంస్థ అభివృద్ధి చేసింది. వినియోగానికి అత్యంత సులభతరమైన రీతిలో ఈ పరికరాన్ని ఉత్పత్తి చేసినట్లు ప్రకటన పేర్కొంది.

# 11,500 దిగువకు నిఫ్టీ

- బ్యాంక్, ఆర్థిక రంగ షేర్ల పతనం
- అంతర్జాతీయ సంకేతాలు మిశ్రమం
- 155 పాయింట్ల నష్టంతో 38,667కు సెన్సెక్స్
- నిఫ్టీ 11,474 వద్ద ముగింపు...



బ్యాంక్, ఆర్థిక రంగ షేర్ల పతనంతో సోమవారం స్టాక్ మార్కెట్ నష్టాల్లో ముగిసింది. బ్యాంకింగ్ రంగానికి సంబంధించి పాలనాపరమైన, వ్యవస్థాగత సమస్యలు వెలుగులోకి వస్తుండటంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ దెబ్బతిన్నది. ముడి చమురు ధరలు 1 శాతం పతనమైనప్పటికీ, డాలర్‌తో రూపాయి మారకం విలువ 17 పైసలు తగ్గి 70.75కు పడిపోవడం, అంతర్జాతీయ సంకేతాలు అంతంతమాత్రంగానే ఉండటం కూడా ప్రతికూల ప్రభావం చూపించాయి. బీఎస్‌ఈ సెన్సెక్స్ 155 పాయింట్లు పతనమై 38,667 పాయింట్ల వద్ద, ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 38 పాయింట్లు తగ్గి 11,474 పాయింట్ల వద్ద ముగిశాయి.

**పీఎమ్‌సీతో మొదలైన ముసలం..**

ప్రతికూల వార్తలు, పరిణామాలు బ్యాంకింగ్, ఆర్థిక రంగ షేర్లను పడగొట్టాయి. పంజాబ్ అండ్ మహారాష్ట్ర కోఆపరేటివ్(పీఎమ్‌సీ) బ్యాంక్‌లో అవకతవకలు ఇటీవలే వెలుగులోకి వచ్చాయి. ఇక ఇప్పుడు లక్ష్మీ విలాస్ బ్యాంక్ వంతు. కొంతమంది డైరెక్టర్లు అవకతవకలకు పాల్పడ్డారని వెలుగు చూడటం, మొండి బకాయిలు పెరగడంతో లక్ష్మీ విలాస్ బ్యాంక్‌కు వ్యతిరేకంగా దిద్దుబాటు చర్యలకు(పీసీఏ)కు ఆర్‌బీఐ ఆదేశించింది. దీంతో లక్ష్మీ విలాస్ బ్యాంక్ షేర్ 5 శాతం లోయర్ సర్క్యూట్‌తో రూ. 34.75వద్ద ముగిసింది. ఈ బ్యాంక్‌లో ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్(ఐబీహెచ్‌ఎఫ్) విలీనం కానున్న విషయం తెలిసిందే. అయితే ఎల్‌వీబీకి వ్యతిరేకంగా ఆర్‌బీఐ చర్యల నేపథ్యంలో ఈ విలీనంపై నీలినీడలు కమ్ముకోవడం, ఐబీహెచ్‌ఎఫ్ కంపెనీకి వ్యతిరేకంగా దాఖలైన పిల్‌ను ఢిల్లీ హైకోర్టు విచారణకు అంగీకరించడం ప్రతికూల ప్రభావం చూపించాయి. దీంతో ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ షేర్ 34 శాతం నష్టంతో రూ.255 వద్దకు చేరింది. ఐబీహెచ్‌ఎఫ్ ఇతర బ్యాంక్‌ల నుంచి భారీగా రుణాలు తీసుకోవడంతో బ్యాంక్ షేర్లలో అమ్మకాలు జోరుగా సాగాయి. ఇండియాబుల్స్ గ్రూప్‌నకు చెందిన ఇతర షేర్లు-ఇండియాబుల్స్ వెంచర్స్ 20%, ఇండియాబుల్స్ రియల్ ఎస్టేట్ 9% పతనమయ్యాయి.

**పదేళ్ల కనిష్టానికి యస్‌బ్యాంక్....**

యస్ బ్యాంక్ షేర్ 15 శాతం నష్టంతో రూ.41 వద్ద ముగిసింది. ఇది పదేళ్ల కనిష్టస్థాయి. ఇండియా బుల్స్ హౌసింగ్‌కి యస్‌బ్యాంక్ భారీగా రుణాలిచ్చిందని, ఆ సంస్థ షేరు 30 శాతం పడిపోవడంతో యస్‌బ్యాంక్ షేర్ కూడా భారీగానే పతనమైందని నిపుణులంటున్నారు.

- లెండింగ్ బిజినెస్ నుంచి వైదొలగాలన్న నిర్ణయం కారణంగా రిలయన్స్ క్యాపిటల్ షేర్ 14 శాతం నష్టంతో రూ. 24.55వద్ద ముగిసింది.
- లక్ష్మీ విలాస్ బ్యాంక్, ఇండియాబుల్స్ రియల్ ఎస్టేట్, కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్ తదితర 300కు పైగా షేర్లు లోయర్ సర్క్యూట్లను తాకాయి.
- రిలయన్స్ జియో ఈ వారంలోనే టారిఫ్‌లను పెంచే అవకాశముందన్న వార్తల కారణంగా భారతీ ఎయిర్‌టెల్, ఐడియా షేర్లు 9 శాతం వరకూ లాభపడ్డాయి.

## సహజవాయువు ధర 12 శాతం తగ్గింపు



**న్యూఢిల్లీ:** దేశీయ సహజ వాయువు ధరను కేంద్ర ప్రభుత్వం 12% తగ్గించింది. రెండున్నరేళ్ల కాలంలో గ్యాస్ ధరను కేంద్రం తగ్గించడం ఇదే మొదటిసారి. ఓఎన్‌జీసీ, ఆయిల్ ఇండియాలు ఉత్పత్తి చేసే గ్యాస్ ధరను ఒక్కో మిలియన్‌బ్రిటిష్ థర్మల్ యూనిట్‌కు 3.69 డాలర్ల నుంచి 3.23 డాలర్లకు తగ్గించింది. అలాగే రిలయన్స్ ఇండస్ట్రీస్ నేతృత్వంలోని కేజీ-డీ6 వంటి కష్ట సాధ్యమైన చమురు క్షేత్రాల్లో ఉత్పత్తయ్యే గ్యాస్ ధరను ఒక్కో మిలియన్ బ్రిటిష్ థర్మల్ యూనిట్‌కు 9.32 డాలర్ల నుంచి 8.43 డాలర్లకు తగ్గించింది. ఈ తగ్గింపు ఈ నెల 1 నుంచి 6 నెలల పాటు వర్తిస్తుందని ప్రభుత్వం పేర్కొంది. 6 నెలలకు కొకసారి గ్యాస్ ధరలను ప్రభుత్వం నిర్ణయిస్తోంది. ఈ తగ్గింపుతో సీఎన్‌జీ, పీఎన్‌జీ ధరలు తగ్గుతాయి. అయితే ఓఎన్‌జీసీ, రిలయన్స్ లాభాలు మాత్రం తగ్గుతాయి.

# హైదరాబాద్‌లో గృహ విక్రయాలు 32 శాతం తగ్గాయ్!

**హైదరాబాద్, బిజినెస్ బ్యూరో:** హైదరాబాద్‌లో గృహాల అమ్మకాలు తగ్గుముఖం పట్టాయి. ఈ ఏడాది జులై- సెప్టెంబర్ త్రైమాసికంలో నగరంలో 3,280 గృహాలు విక్రయమయ్యాయి. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 32 శాతం తక్కువని అనరాక్ ప్రాపర్టీ కన్సల్టెన్సీ నివేదిక తెలిపింది. సబ్ వెన్షన్ స్కీమ్ రద్దు, మార్కెట్ సెంటిమెంట్, ఆర్థిక మందగమనం వంటి కారణాల వల్ల విక్రయాలు తగ్గాయని అనరాక్ ప్రాపర్టీ కన్సల్టెన్సీ చైర్మన్ అనూజ్ పూరీ తెలిపారు.

**దేశవ్యాప్తంగా 18 శాతం డౌన్..**

దేశంలోని ఏడు ప్రధాన నగరాలైన ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబై, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, పుణే, హైదరాబాద్‌లల్లో 2018 క్యూ3లో 67,140 గృహాలు అమ్ముడుపోగా.. ఈ ఏడాది క్యూ3 నాటికి 18 శాతం క్షీణించి 55,080 యూనిట్లకు తగ్గాయి. 2019 క్యూ2తో పోలిస్తే ఇది 20 శాతం తక్కువ. నగరాల వారీగా క్షీణత గణాంకాలు చూస్తే.. బెంగళూరులో అత్యధికంగా 35 శాతం విక్రయాలు తగ్గాయి. 2019 క్యూ3లో 10,500 యూనిట్లు అమ్ముడుపోయాయి. కోల్‌కతాలో 27 శాతం క్షీణించి, 3,120 యూనిట్లకు, ఎన్‌సీఆర్‌లో 13 శాతం క్షీణతతో 9,830 యూనిట్లు, చెన్నైలో 11 శాతం క్షీణించి.. 2,620 యూనిట్లు, పుణేలో 8 శాతం 8,550 యూనిట్లు, ముంబైలో 6 శాతం క్షీణించి, 17,180 యూనిట్లు విక్రయమయ్యాయి.



**తగ్గిన ఇన్వెంటరీ..**

2019 జూన్ త్రైమాసికం ముగిసే నాటికి ఏడు ప్రధాన నగరాల్లో అమ్ముడుపోకుండా ఉన్న గృహాలు (ఇన్వెంటరీ) 6.66 లక్షల యూనిట్లుండగా.. జూలై- సెప్టెంబర్ త్రైమాసికం నాటికి 6.56 లక్షల యూనిట్లకు తగ్గాయి.

LOVED IN 70 COUNTRIES

BAJAJ | THE WORLD'S FAVOURITE INDIAN

# ఇంటికి తెచ్చుకోండి THE WORLD'S FAVOURITE INDIAN

## ₹7200/-* వరకు లాభం

| డిస్కౌంట్ ₹6000/-* వరకు | + | 5 ఫ్రీ సర్వీసులు | + | 5 ఏళ్ళపాటు ఫ్రీ వారెంటీ |
|---|---|---|---|---|



| కొత్త CT110 | కొత్త PLATINA H GEAR 110 | 2019 ఎడిషన్ Pulsar 150 | 2019 ఎడిషన్ Pulsar 220F | 2019 ఎడిషన్ DOMINAR 400 |
|---|---|---|---|---|
| లాభం | | | | |
| ₹3200/-* | ₹3700/-* | ₹4200/-* | ₹5000/-* | ₹7200/-* |

ఆకర్షణీయమైన లాభాలు Avenger, V మరియు Discover పైన కూడా లభిస్తుంది

అప్రకటిత ఖర్చులు లేవు! లోడౌన్‌పేమెంట్ ₹3607/-# నుండి ప్రారంభం లేదా ₹0/-* ప్రోసెసింగ్ ఫీ

Call 7219821111 | For Institutional / Bulk orders, please send an e-mail to corporatesales@bajajauto.co.in | OFFER VALID TILL 8TH OCTOBER, 2019

*నియమ నిబంధనలు వర్తిస్తాయి. Dominar 400 కోసం ₹7200/- ఆదా మరియు ₹6000/- డిస్కౌంటు. మరిన్ని వివరాల కోసం సందర్శించండి: www.bajajauto.com/festiveoffer. CT100 KS పైన తప్ప CT, Platina, Pulsar, Discover, V, Avenger మరియు Dominar పైన యొక్క అన్ని మోడల్స్ స్కీము వర్తిస్తుంది. ఈ స్కీము కేరళ, మిజోరం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, నాగాల్యాండ్, సిక్కిం మరియు శ్రీనగర్‌లలో అమలులో లేదు. ఫైనాన్స్ విషయంలో సర్వాధికారాలు ఫైనాన్సరువే. ముందస్తు నోటీసు లేకుండా ఆఫర్లు కొన్నింటిలో లేదా అన్నింటిలో మార్పులు చేర్పులు చేసే హక్కు కానీ లేదా పూర్తిగా ఆఫర్లను రద్దు చేసే హక్కుకానీ బజాజ్ ఆటోవారికి ఉంది. #CT100 ES కోసం డౌన్‌పేమెంట్ మొత్తం. DCC ఛార్జీలు నిబంధనల అనుసారం వర్తిస్తాయి.

BAJAJ FINANCE LTD - AF

**Authorised Dealers For Bajaj Auto Ltd.**: Nalgonda SANSAI BAJAJ 9160789555, 9160888876 • Miryalguda SANSAI BAJAJ 9247020304, 9160059997. **Authorised Service Centre**: CHOUTUPAL9290121333, 9160008499, BHONGIR 9247023637, 9133022441,, MUNUGODE 9912996208, SURYAPET 8886936767, 9160966699 KODAD 9160079855, 9848644441.

epaper.sakshi.com